


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## అనంతపురం
## శ్రీ సత్యసాయి

సోమవారం, 02 ఫిబ్రవరి 2026

పేజీలు 17





### జిల్లా శిశు సంక్షేమ శాఖలో

# అవినీతి 'గ్యాంగ్'

జీఎస్టీ లేకుండానే విచ్చలవిడిగా దోపిడి

దొంగ ఓచర్లు సృష్టించి కోట్లాది రూపాయలు హాంఫట్

శ్రీసత్యసాయి జిల్లాప్రతినిధి మేజర్ న్యూస్

కళ్ళు మూసుకొని పాలు తాగుతున్నా కదా నన్ను ఎవరు చూడలేదనుకుంటుంది ఆ పిల్లి. కంచే చేను మేస్తే ఎవరికి చెప్పుకోవాలనే సామెత అక్షరాల సత్య సాయి జిల్లా కేంద్రమైన స్త్రీ శిశు సంక్షేమ శాఖకు అతికినట్లు సరిపోతుంది. అంగన్వాడి సెంటర్లను బలోపేతం చేయడం ద్వారా చిన్నారులు గర్భవతులు బాలింతలకు సరైన పోషక పదార్థాలు అందించేందుకు అనువైన ఇతర వస్తువులను పంపిణీ చేయడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రత్యేక నిధులను విడుదల చేస్తోంది. అయితే సత్యసాయి జిల్లా ఐసిడిఎస్ కార్యాలయంలో కొందరు ఉద్యోగులు ఓ గ్యాంగుగా ఏకమై ఆ నిధులను పక్కదారి పట్టిస్తూ భారీ ఎత్తున అవినీతి అవకతవకలకు పాల్పడుతూ ఆ పథకాలను నీరుగారిస్తున్నారన్న విమర్శలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వినిపిస్తున్నాయి.

- దొరికిన కొద్దీ దిగమింగేశారు
- జిల్లా ఉన్నతాధికారి నేతృత్వంలోనే సాగుతున్న వైనం
- సత్య సాయి జిల్లా శ్రీ శిశు సంక్షేమ శాఖలో తవ్వేకొద్ది బయటపడుతున్న అవినీతి అనుకొండల బాగోతం

03 పేజీలో

## నేడు కలెక్టర్ కార్యాలయంలో

# రెవెన్యూ క్లినిక్స్

### జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు సోమ వారం "రెవెన్యూ క్లినిక్స్" కార్యక్రమాన్ని నిర్వహించి, భూమి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పుట్టపర్తి, పెనుకొండ, ధర్మవరం, కదిరి మరియు మడకశిర డివిజన్లకు చెందిన అధికారులు కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తారన్నారు.ప్రజల నుంచి వచ్చే రెవెన్యూ సంబంధిత ఫిర్యాదులను స్వీకరించి, అక్కడికక్కడే పరిష్కరించేలా ఈ కార్యక్రమం చేపట్టబడుతుందన్నారు. ఈ రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమంలో అడంగల్‌లో మార్పులు చేర్పులు, మ్యుటేషన్స్, పట్టాదార్ పేరు మార్పులు, అసైన్మెంట్ పట్టా, ఎఫ్లైన్, జాయింట్ ఎల్పీఎం సబ్ డివిజన్, 22 ఏ చుక్కల భూములు, రస్తా, స్మశాన వాటికల సమస్యలు, అలాగే వివిధ భూ వివాదాలు, పట్టాదార్ పాస్ పుస్తకాలు, ఆన్‌లైన్ రికార్డుల సవరణ, వారసత్వ నమోదు, ఆక్రమణలపై ఫిర్యాదులు తదితర అంశాలను పరిష్కరించాలన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కారం చూపాలనే దిశగా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ పేర్కొన్నారు.







# మూన్నాళ్ళ ముచ్చట..

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్

**నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇటీవల ఏర్పాటు చేసిన సి ఓ టి మూడునాళ్ల ముచ్చటకే మూతపడింది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో నూతనంగా 8 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సిఓటిలో భారీ అవినీతికి పాల్పడ్డారని తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి.**



**నూతన సిఓటి ఏర్పాటులో భారీ అవినీతి**

- షార్ట్ సర్క్యూట్ అవుతున్న నేపథ్యంలో భయం గుప్పెట్లో రోగులు
- మూతపడిన సిఓటి
- ఉన్నతాధికారుల ప్రమేయంతో వ్యవహారం
- ఆసుపత్రి వర్గాల అవినీతికి ఇదే నిదర్శనం

వీటిలో కనీస భద్రతా ప్రమాణాలను పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహారంతో కనీసం పర్యవేక్షించకుండా ఏర్పాటు చేశారని విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడంతో మూడు నాలాకే అది పూర్తిగా మూతపడే పరిస్థితి నెలకొంది. వీరికి ఏమాత్రం బాధ్యత లేకపోవడంతోనే ఇలాంటి దుర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గతంలో వ్యవహరించిన ఉన్నతాధికారి ఆసుపత్రిలో కీలకంగా వ్యవహరిస్తున్న ఓ మహిళా ఉన్నతాధికారిని కనుసన్నలలో ఏర్పాటుచేసిన నూతన సిఓటి మూడునాలకే మూతపడింది. కనీసం ఒక్క చినుకు కూడా రాలకుండానే ఏర్పాటుచేసిన సిఓటిలో పైనుంచి

మిగతా 2లో




# కీచక్..?!

**భర్తకు రెడ్ హ్యాండెడ్ గా దొరకడంతో బడిత పూజ...**

**విషయం బయటికి పొక్కడంతో అనంతను వీడేందుకు ముమ్మర ప్రయత్నాలు...**



అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్

అనంతపురం నగరపాలక సంస్థలో పౌర సేవలకు మించి అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటాయన్నది ఓ నానుడి. అందుకు కొనసాగింపుగా అన్నట్టుగా.. ఉన్నతంగా ఓ ఉన్నతాధికారి దిగజారుడు వ్యవహారం ఇప్పుడు నగరపాలక సంస్థ కార్యాలయ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. తన ఇంటిలో పనిచేసే ఓ మహిళను లోబరుచుకొని, గత కొంతకాలంగా అక్రమ సంబంధం కొనసాగిస్తుండడంతో ఆమె వ్యవహారంపై అనుమానం వచ్చిన ఆమె భర్త ఉన్నఫలంగా ప్రత్యక్షం కావడంతో ఆ ఉన్నతాధికారి రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోగా.. చెప్పకూడదు, రాయకూడదు కానీ.. అక్కడికక్కడే బడిత పూజ చేయడంతో విషయం బయటకి పోకుండా డామేజ్ కంట్రోల్‌కు దిగాడు. అయినప్పటికీ.. ఇక్కడే కొనసాగితే.. ఎప్పటికైనా.. తన పరువు మర్యాద పోతుందని పసిగట్టిన ఆ ఉన్నతాధికారి ఉన్నతంగా అనంత నగరపాలక సంస్థ దాటి వెళ్లేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాడు. అయితే.. నగర పాలక సంస్థలో ఎవరు అ కీచక్..? అన్నది కొద్ది మందికే తెలిసినప్పటికీ..

మిగతా 7లో

# ప్రారంభమైన

### బలికొండ అక్కమ్మ పరస మహోత్సవం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : భక్తులు కోరిన కోర్కెలు తీర్చే.. కొంగు బంగారంగా విరజిల్లుతున్న అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి గ్రామంలోని ఏటిగడ్డన వెలిసిన బలికొండ అక్కమ్మ పరుస మహోత్సవం ఆదివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. సోమవారం పరుష సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. చుట్టు పక్కల గ్రామీణ ప్రజలే కాకుండా.. ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు.. ఇతర రాష్ట్రాల నుండి భక్తులు వేలాదిగా అక్కమ్మ అమ్మవారికి దర్శించుకొని.. మొక్కులు తీర్చుకోనున్నారు. పంచాయతీ, పోలీస్ అధికారులు, గుడికట్ల ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు, శాంతిభద్రతలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకున్నారు. పలు రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం భక్తులకు అన్నదానం, ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు.

## శివ స్వాముల ఆధ్వర్యంలో బిక్షాటన ధాన్యంతో మహా అన్నదానం



శెట్టూరు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని లక్ష్మంపల్లి గ్రామంలో శివనామ స్మరణతో మారుమొగుతుంది. మాఘశుద్ధ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ శివాలయంలో ఆరాధన మహోత్సవం గ్రామస్తులు శివ స్వాములు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం వెనక గొప్ప ఆధ్యాత్మికత విశిష్టత ఉంది. 42 రోజులు పాటు కఠిన శివదీక్షలో ఉన్న శివ స్వాములు బాగా పౌర్ణమి సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి భిక్షాటన చేశారు. చాలా బిక్షాటన ద్వారా భక్తులు సమర్పించిన ధనం ధాన్యాన్ని సేకరించి వాటితోనే వంటలు సిద్ధం చేసి భక్తులకు వడ్డించడం ఇక్కడి ఆనవాతి, పౌర్ణమి రోజున ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి అనంతరం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం జరుగుతుంది. కేవలం శివ స్వాములకే కాకుండా గ్రామ ప్రజలందరికీ ఈ ప్రసాదాన్ని వడ్డిస్తారు. మాఘశుద్ధ పౌర్ణమి ఆరాధన మహోత్సవం భిక్షాటన ద్వారా సేకరించిన ధన ధాన్యములతో వంటలు చేయడం ఇక్కడ ప్రత్యేకత, ఈ అన్నదాన మహోత్తర కార్యక్రమానికి లక్ష్మణ్ పల్లి గ్రామస్తులతో పాటు నియోజకవర్గంలోని శివ స్వాములు అధిక సంఖ్యలు పాల్గొంటారు.

## బిజెపి జిల్లా కార్యాలయంలో సంత్ రవిదాస్ జయంతి వేడుకలు



అనంతరం రూరల్ మేజర్ న్యూస్ : సంత్ రవిదాస్ గురూజీ జయంతి వేడుకలను జిల్లా ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవి దస్ చిత్రపటానికి బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ , రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు , రాష్ట్ర సెల్స్ కన్వీనర్ కొనుమపల్లి చిరంజీవి రెడ్డి , జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు జెర్రిపోతుల శివ, నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా రవిదాస్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి మొండిచేయి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ లో దళితులు, గిరిజనులు, పేదలు, వ్యవసాయ కూలీలకు అన్యాయం చేసి మొండి చేయి చూపారని, ఉపాధి హామీ కి మొండి చేయి చూపారని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టీ. రంగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి. బి. కేశవరెడ్డి, జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి డి పెదయ్య ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఏటేటా పేదలను మోడీ ప్రభుత్వం మోసం చేస్తున్నదని అన్నారు. పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్యం, ఆరోగ్యం కనుమరుగుచేయడమే కాకుండా అందని ద్రాక్ష లా చేస్తున్నారన్నారు. ఇంటి స్థలాలు, ప్రభుత్వ గృహాలు, భూపంపిణీ ఇవ్వాలనే ధ్యాస కేంద్రానికి లేదన్నారు. పేదల ఆత్మ గౌరవం, సామజిక న్యాయం దిశగా బడ్జెట్ లో కేటాయింపులు లేవని, పేదలకు సామజిక, సంక్షేమ కార్యక్రమాలకు ఊసే లేదని, ఇది కోతలు బడ్జెట్ అని విమర్శించారు.

## ఘనంగా ఎనిమిదవ ఏడాది అనంత షార్ట్ ఫిలిం ఫెస్టివల్ వేడుకలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : అనంత షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ ఎనిమిదవ ఏడాది ప్రతిష్టాత్మక వేడుకలు కార్యనిర్వాహకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో షార్ట్ ఫిల్మ్‌ల ఎంపిక కార్యక్రమం నిర్వహించగా, వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 250 షార్ట్ ఫిల్మ్‌లు పోటీలో పాల్గొన్నాయి. నిన్న (శనివారం) నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఏఎస్ఆర్ షార్ట్ ఫిల్మ్ సుధాకర్ టీమ్ కు మూడు విభాగాల్లో ఉత్తమ షార్ట్ ఫిల్మ్ అవార్డులు లభించాయి. ఈ అవార్డులను ముఖ్య అతిథులుగా హాజరైన రషీద్, ఏ ఎస్ పి ఆర్ల శ్రీనివాసులు విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా యువ దర్శకులు, సాంకేతిక నిపుణుల్లో సృజనాత్మకతను ప్రోత్సహించడం లక్ష్యంగా ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

### పీసీసీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి

# పర్యటనకు తరలిరండి

### కళ్యాణదుర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంభూపాల్ రెడ్డి పిలుపు

కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : గ్రామీణ ఉపాధి హామీ పథకంపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఈ నెల 2, 3 తేదీల్లో అనంతపుర జిల్లా పర్యటనకు వస్తున్నందున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, రైతు కూలీలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పార్టీ ఇన్‌చార్జి రాంభూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మీడియాతో మాట్లాడారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్, యూపీఏ అధినేత సోనియా గాంధీ ఆధ్వర్యంలో పేదలకు పని హక్కు కల్పించేలా చట్టబద్ధంగా ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చారని ఆయన గుర్తు చేశారు. మహాత్మా గాంధీ పేరుతో ప్రారంభించిన ఈ పథకం కోట్లాది పేదలకు ఆధారంగా మారిందన్నారు. అయితే నేటి కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో పేదల పథకాలను పేరు మార్చి నిర్వీర్యం చేసే కుట్ర చేస్తోందని విమర్శించారు. ఉపాధి హామీ పథకంలో కేంద్రం తన



బాధ్యత తగ్గించుకుని రాష్ట్రాలపై భారం మోపేలా కొత్త విధానం తీసుకువచ్చిందని, రాష్ట్రం 40 శాతం, కేంద్రం 60 శాతం భరించాల్సిన నిబంధన సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. బీజేపీ విధానాలకు నిరసనగా ఈ నెల 3న కళ్యాణదుర్గం నియోజకవర్గంలో షర్మిల రెడ్డి పర్యటించి రచ్చబండ కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపారు. కేంద్ర విధానాలను ప్రశ్నించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు కేంద్రాన్ని నిలదీయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 3న శెట్టూరు మండలం ఐదుకల్లు గ్రామంలో జరిగే రచ్చబండ కార్యక్రమాన్ని రాజకీయ పోరాటానికి వేదికగా మార్చాలని కాంగ్రెస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వివిధ మండలాల కన్వీనర్లు పాల్గొన్నారు.

## స్వామికి ప్రత్యేక పూజలు



నార్పల మేజర్ న్యూస్ : మండలంలోని బండ్లపల్లి గ్రామంలో ఆదివారం మాఘ పౌర్ణమి సందర్భంగా స్థానిక దేవాలయాల్లో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఉన్నా అతి పురాతన శివాలయములో స్వామివారికివిశేషంగా పూజలు నిర్వహించారు. స్వామికి అర్చన, అభిషేకం, మహామంగళ హారతులు ఇచ్చారు. అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయంలో గత ఏడు రోజుల నుండి భాగవత సప్తహ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 200 మంది భాగవతులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో దేవాలయాల్లో గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం సాయంత్రం పౌర్ణమి నీ పురస్కరించుకొని కుర్లపల్లి మల్లేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాన్ని వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గ్రామంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని శివ స్వాములు గ్రామస్తులు గ్రామస్తులు ఐకమత్యంతో నిర్వహించడం విశేషం, సాయంత్రం లక్ష్య దీపోత్సవం వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో భాగవత బృందం తదితరులు పాల్గొన్నారు.

# మూన్నాళ్ళ ముచ్చట..

▸▸ మొదటి పేజీ తరువాయి

నీరు లీకేజీ కావడంతో ఏకంగా ఆర్సిసి బిల్డింగ్ లో నుంచి ఏర్పాటు చేసిన సిఓటిలో నీరు కారుతున్న నేపథ్యంలో ఏకంగా నీరు ఎలక్ట్రిక్ స్విచ్ బోర్డులపై పడడంతో సి ఓ టి గదుల మొత్తం షార్ట్ సర్క్యూట్ అవుతోంది. దీంతో అక్కడ అడుగు పెట్టాలంటేనే భయాందోళనకు గురయ్యే పరిస్థితి నెలకొంది. కనీసం భద్రతా ప్రమాణాలను పాటించకుండా కేవలం తమ జేబులో నింపుకునేందుకు అవినీతిమయంగా ఉన్నతాధికారుల దౌర్భాగ్యమైన వ్యవహారానికి ఇది ప్రధాన నిదర్శనం అని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ఏర్పాటులో తీవ్ర నిర్లక్ష్యం :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అత్యవసర వైద్య విభాగంలో రోగులు తీవ్ర అవస్థలు పడుతున్న నేపథ్యానికి సంబంధించి నేటి దినపత్రిక సూర్య వరుస కథనాలను ప్రచురించి రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని అనేక ప్రశ్నలను ఉత్పన్నం చేసింది. దీంతో తమ మొద్దు నిద్రను వీడి అధికార యంత్రాంగం నూతన సి ఓ టి కి కార్యచరణ రూపొందించారు. గతంలో ఉన్న ఉన్నతాధికారి 40 బెడ్లతో ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. దానికి సంబంధించి ప్రణాళికలను కూడా రూపొందించారు. అయితే కొత్తగా వచ్చిన సూపరింటెండెంట్ ఏకంగా దాని ప్లాన్ మార్చేసి తన సొంత విభాగానికి పీజీలు సేద తీరేందుకు గదులను ఏర్పాటు చేసి కేవలం ఎనిమిది బెడ్లకు పరిమితం చేశారు. అది సక్రమంగా ఏర్పాటు చేశారా అంటే ఇలా దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. ఏర్పాటుచేసి కనీసం 15 రోజులు కూడా గడవకముందే తాళం వేసే దౌర్భాగ్యంగా పరిస్థితి దిగజారింది.

**నిర్వహణలోను తీవ్ర నిర్లక్ష్యం:** ఏర్పాటు చేసిన సిఓటిలో కేవలం వైద్యులను మాత్రమే కేటాయించారు వారికి అదనంగా ఉండాల్సిన నర్సింగ్ సిబ్బందిని సహాయకులైన సిబ్బందిని కూడా ఏ మాత్రం అక్కడ కేటాయించకుండా నిర్వహణ పూర్తిగా గాలికి వదిలేశారు. దీంతో వారి ప్రధాన నిర్లక్ష్యమే కనీస అవగాహన లేకుండా తమ జేబులో నింపుకోవడమే లక్ష్యంగా చేస్తున్న ఇలాంటి దౌర్భాగ్యమైన వ్యవహారానికి రోగులు తమ ప్రాణాలను పణంగా పెట్టే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కనీసం తమ బాధ్యతలను నిర్వహించలేని పరిస్థితి నెలకొంది. తమ నిర్లక్ష్య వైఖరిని వీడి రోగులకు ఉపయోగపడే విధంగా చర్యలు చేపట్టాలని పెద్ద ఎత్తున కోరుతున్నారు.



## ఘనంగా కుందుర్పమ్మ గిరి ప్రదర్శన.

### ముచ్చట్టగా మూడోసారి

కుందుర్పి (మేజర్ న్యూస్) మండల కేంద్రమైన కుందుర్పి లో గిరిప్రదర్శన కార్యక్రమం ఆదివారం కన్నులపండుగ జరిగింది. గతమూడు నెలలు గా పౌర్ణమిరోజున అంగరంగ వైభవంగా జరిగే కుందుర్పమ్మ గిరి ప్రదర్శన కార్యక్రమం ఆదివారం పౌర్ణమిరోజున ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలకు కొంగు బంగారంగా కొలిచే,కోరిన కోరికలు తీర్చే కలపవల్లి గ్రామదేవత కుందుర్పమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ప్రారంభమైన ప్రదక్షణ పాతప్ప దేవాలయం,కోట అంజనేయస్వామి, రామాలయం,శివాలయం,వెంకటేశ్వర స్వామి ఆలయం మీదుగా ప్రదర్శన ప్రారంభమై బొంబలయుడు దేవాలయం మీదుగా గిరి ప్రదర్శన జరిగి నరసింహస్వామి,వీరభద్ర స్వామి ఆలయం మీదుగా తిరిగి కుందుర్పమ్మ దేవాల యం వద్దకు చేరుకున్నారు. జైశ్రీరామ్ అంటూ గ్రామ సర్పంచ్ మారుతీశ్వరి రామమూర్తి తోపాటు అనేకమంది భక్తులు గిరి ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈసందర్భంగా కుందురపమ్మ దేవాలయంలో ప్రత్యేకపూజా కార్యక్రమాలతో పాటు,ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## కన్నుల పండువగా శ్రీ రంగనాథ స్వామి శ్రీదేవి భూదేవి కళ్యాణం

### భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం





బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలో శ్రీరంగాపురం గ్రామంలో వెలిసిన శ్రీ రంగనాథ స్వామి ఉత్సవాలు ఆదివారంతో వైభవంగా ముగిశాయి. ఆదివారం తెల్లవారుజామున శ్రీ రంగనాథ స్వామి శ్రీదేవి భూదేవి కళ్యాణ మహోత్సవం వేద పండితుల చేత కన్నుల పండుగ నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున పాల్గొని కళ్యాణం తిలకించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. శ్రీ రంగనాథ స్వామి శ్రీదేవి భూదేవి ప్రత్యేకంగా అలంకరించిన ఉత్సవ విగ్రహాలను రథంలో ఉంచి పురువీధుల గుండా ఊరేగించారు. రాత్రికి చెక్కభజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు తెలిపారు. పూజా కార్యక్రమాలు కళ్యాణం పురోహితులు శంకరప్ప స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. వచ్చిన భక్తులకు కలేకుర్తి సుదర్శన్ భోజన సదుపాయం కల్పించారు.

## " కేంద్ర బడ్జెట్ లో రైల్వేకు రూ.2.93 లక్షల కోట్ల కేటాయింపులు.."

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: రానున్న 2026--27 ఆర్థిక సంవత్సరానికిగాను కేంద్ర ప్రభుత్వం రూ.2.93 లక్షల కోట్ల రూపాయలను కేటాయించింది. కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం పార్లమెంటులో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కేంద్ర బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. ఈసందర్భంగా రైల్వే మంత్రిత్వ శాఖలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాలకల్పన పనులకు భారీ నిధులు కేటాయించింది. మొత్తం పెట్టుబడులు రూ.2,93,030 కోట్లుగా నిర్ణయించినట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. నూతన రైలుమార్గాల నిర్మాణం,డబ్లింగ్ రైలు మార్గాలపనులు, ట్రాక్ రెన్యూవల్స్,భద్రతా ప్రాజెక్టులు,రోలింగ్ స్టాక్ (రైలింజన్లు, రైలు బోగీలు, వాగన్లు) వంటి కీలక రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చింది. కేటాయింపులకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

నూతన రైలు మార్గాల నిర్మాణాలకు రూ.36,721.55 కోట్లు,
రైల్వే డబ్లింగ్ పనులకై రూ.37,750.00 కోట్లు,
గేజ్ మార్పిడి పనులకై రూ. 4,600.00 కోట్లు
యార్డు రీమోడలింగ్, ట్రాఫిక్ సదుపాయాల కల్పనకై రూ. 7,897.27 కోట్లు,
రోలింగ్ స్టాక్ కు రూ. 65,496.63 కోట్లు,
లీజ్డ్ ఆస్తుల మూలధన చెల్లింపులు రూ. 39,650.00 కోట్లు,
రోడ్డు భద్రత ( ఆర్ ఓ బి/ ఆర్ యు బి ) పనులకై రూ. 8,225.00 కోట్లు,
ట్రాక్ రిన్యూవల్స్ కు రూ. 22,853.00 కోట్లు,
విద్యుదీకరణ ప్రాజెక్టుకు రూ.5,000.00 కోట్లు,
ఇతర విభాగాలు, ప్రయాణికుల సౌకర్యాల కల్పనకై రూ.11,971.82 కోట్లు,
సిబ్బంది సంక్షేమానికి రూ.967.31 కోట్లు,
మెట్రోపాలిటన్ రవాణా ప్రాజెక్టులకు రూ.4,498.10 కోట్లు చొప్పున కేటాయించారు.

ప్రభుత్వ--ప్రైవేట్ భాగస్వామ్యం (ఇబిఆర్) ద్వారా రూ.12,000 కోట్ల రూపాయలను సమీకరించనున్నారు.ప్రస్తుత కేంద్ర బడ్జెట్‌తో రైల్వే భద్రత,వేగవంతమైన రవాణా,ప్రయాణీ కుల సేవలు మరింత మెరుగు పడనున్నాయని అధికారులు వెల్లడించారు..

## కర్ణాటక డీజిల్, పెట్రోల్ ఆంధ్రాకు తరలింపు



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం సరిహద్దు కర్ణాటక ప్రాంతం సమీపంలో ఉండడంతో అక్కడ తక్కువ ధరకే దొరికే పెట్రోల్, డీజిల్ ఆంధ్రకు దాదాపు రోజుకు రూ.30లక్షల వరకు తరలివస్తున్నది. పెట్రోల్, డీజిల్ కర్ణాటకలో ఒక లీటర్ రూ.పది రూపాయలు తక్కువగా ఉండడంతో మండల వ్యాప్తంగా పెట్రోల్ డీజిల్ వినియోగించేవారు కర్ణాటక నుంచి ఆంధ్రకు తరలిస్తున్నారు. కర్ణాటకలో డీజిల్, పెట్రోల్ తక్కువగా ఉండడంతో బొమ్మనహల్లి మండలంలో గోవిందవాడ, బొమ్మనహాల్ మండలంలో ఉన్న మూడు పెట్రోల్ బంకులు మూతపడ్డాయి. ప్రతిరోజు కర్ణాటక ప్రాంతమైన రూపనగుడి, కర్ణాటక సరిహద్దు నేమ కళ్ళు సమీపంలో పెట్రోల్ బంకుల నుంచి ఆంధ్రకు తరలిస్తున్నారు. కర్ణాటకలో 50 లీటర్లు పెట్రోల్ తీసుకుంటే రూ.500లు మిగులుతున్నట్లు వినియోగదారులు తెలిపారు. సరిహద్దు మండలాలైన బొమ్మనహాల్, కనేకల్, విడపనకల్లు మండలాలకు కర్ణాటక పెట్రోల్ డీజిల్ భారీ ఎత్తున తరలిపోతున్నది.

# జిల్లా శిశు సంక్షేమ శాఖలో అవినీతి 'గ్యాంగ్'

▸▸ మొదటి పేజీ తరువాయి

### తమ చేతికి మట్టి అంటకుండా.... కొత్త పద్ధతులను కనిపెడుతూ .....

ఆ కార్యాలయ ఉన్నతాధికారిణి నుంచి ఆమెకు అడుగులకు మడుగులొత్తే ఉద్యోగులు కిందిస్థాయి సిబ్బందిని ఒక గ్యాంగ్ గా ఏకం చేసి తమ చేతికి మట్టి అంటకుండా వచ్చే నిధులను ఎలా వాటాలుగా పంచుకొని దోచుడు పర్వానికి ఎలా వెళ్లాలనే దానిపై ఒక ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు సమాచారం. ఈ తతంగం చూస్తుంటే ఉద్యోగం నిర్వహణ కొనసాగిస్తున్నారా నిధులను ఎలా దారి మళ్లించాలా అన్న కోణంలో తమ ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. తమ అవినీతి అక్రమాలకు అడ్డువచ్చే ఇతర ఉద్యోగులను ఎలా బయటకు పంపాలి? వచ్చే నిధులను ఎలా దారి మళ్లించాలీ అన్న ఆలోచించినతోటే వారి దినచర్యగా మారిందన్న విమర్శలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. నిధులను పక్కదారి పట్టించేందుకు వారికి 'మహా ఆయుధమే' దొరికింది. అవే ఎటువంటి జిఎస్టి లేని బిల్లులు, ప్రైవేట్ ఎంటర్ప్రైజెస్ .ఇది వీరి అవినీతి అక్రమాల బాగోతం. ఈ రెండు పద్ధతుల్లో వారి అవినీతి అక్రమాలు నిరభ్యంతరకరంగా సాగిపోతోందనీ అవర్గాల ద్వారా తెలుస్తోంది. ఐసిడిఎస్ జిల్లా కేంద్రానికి 2025 సంవత్సరానికి గాను రూ. కోట్లలో నిధులు విడుదలయ్యాయి. అందులో పోస్టర్లు స్టేషనరీ ఆర్ ఎస్ ఆర్ ఎంటర్ప్రైజెస్ అద్దె వాహనాలు, గోడౌన్ల కోసం రూ. 1249655 నిధులు విడుదల చేస్తే ఆ నిధులను కుక్కలు చింపిన విస్తరలా కాకి లెక్కలు చూపుతూ అందులో దాదాపు 80% నిధులు కాజేసారన్న విమర్శలు వస్తున్నాయి.

### ఆ నిధులు ఎలా కాజేశారంటే.....

1. 2025 నవంబర్లో ఆర్ఎస్ఆర్ ఎంటర్ప్రైజెస్ కు పోస్టర్లకు గాను రూ.2,25000 చెల్లించారు. ఇది ఐసిడిఎస్ నిబంధనలకు పూర్తిగా విరుద్ధం. ఆర్ ఎస్ ఆర్ ఎంటర్ప్రైజెస్ కు స్టేషనరీ పొందడానికి మాత్రమే వారు టెండర్ పొందారు. మిగిలిన వాటితో వారికి ఎటువంటి సంబంధం లేదు. బిల్లు కూడా ఇన్వాయిస్ బిల్లు పై చెల్లించారు అందులో డి డబ్ల్యు డ సిడబ్ల్యూ ఢ ఈవో అని మాత్రమే ఉంది. ఇందులో ఏ జిల్లా పేరు కూడా లేదు. పోస్టర్ (2శ3) 5000ఇ45 : రూ.2,25,000 అని ఉంది ఎలాంటి జీఎస్టీ చూపలేదు.

(2) 7.10.2025న రూ.1,98,881 ఆర్ ఎస్ ఆర్ ఎంటర్ప్రైజెస్ వారికి నిధులు మళ్లించారు. వీటిపై అనేక అనుమానాలు ఉన్నాయి. ఈ అక్రమ నిధుల మళ్లింపు పై విచారించి నిగ్గు తేల్చాల్సిన అవసరం జిల్లా యంత్రాంగానికి ఉంది.

(3). 4.03.2025న రూ.1,23,000 మరో అదనంగా రూ.14,180, 28.10.2025 న రూ.51,927, 28.10.2025 వ తేదీన రూ.2,16,968, మొత్తంగా రూ.4,06,075 ఏకంగా డ్రా చేసేసారు. ఇందులో మొదటి క్వార్టర్ రూ.1,23,000 మంజూరు కాగా ఆ మొత్తాన్ని ఆర్ఎస్ఆర్ ఎంటర్ప్రైజెస్ కు మళ్ళించారు. అదనంగా సిడిపిఓ రూ.14,180 తన పేరున డ్రా చేశారు. రెండవ క్వార్టర్లో స్టేషనరీ కి రూ. 1,54,000 మంజూరు కాగా డి డి వో గా ఉన్న పీడీ రూ.51,927 మరియు రూ.2,16,968 కలిపి రూ.2,68,895 చెల్లించారు. దీంతో అదనంగా రూ.1,14,895 చెల్లించారు. స్టేషనరీ పంపిణీలో కూడా అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయి. రూ.1,29,975 అదనంగా ఆర్ఎస్ ఆర్ ఎంటర్ప్రైజెస్ మళ్లించడం ద్వారా భారీగా అవినీతి చోటు చేసుకుంటున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది.

(4). ప్రైవేట్ వహికల్ మాటున రూ.1,05,000 అదనంగా అవినీతి పాల్పడినట్లు స్పష్టంగా తెలుస్తోంది. 1,2 క్వార్టర్స్ కు గాను 2025 సెప్టెంబర్ నెలలో ప్రైవేటు వాహనాల అద్దెకు రూ.3,15,000 చెల్లించినట్లు ఉంది. అదనంగా చెల్లించిన రూ.1,05,000 ఎవరి ఖాతాలోకి పడ్డాయో ఆ నిధులు ఏమైనట్లు నిక్కచ్చిగా విచారణ చేస్తే అవినీతిపరులు ఎవరు బయటపడే అవకాశం ఉంది.

(5). పుట్టపర్తి ఐసిడిఎస్ ప్రాజెక్టు నందు పెద్ద కమ్మవారిపల్లి అంగన్వాడీ హెల్పర్ రాజీనామా చేసిన తర్వాత కూడా కాసులకు కక్కుర్తి పడిన ఆ క్లస్టర్ అధికారిని రూ. 19,833 డ్రా చేసేసారు. ఆ అవినీతి మేడం పై పత్రికల్లో రావడంతో ప్రాజెక్టు డైరెక్టర్ మెమో. నెం. 244/ఎ/ తేదీ 24.10.2025 కింద నోటీసు ఇచ్చారే కానీ ఇప్పటికీ చర్యలు తీసుకోకపోవడం పట్ల అమ్మయ్యాలు జరిగినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికీ మెమో చార్జ్ పెండింగ్లో ఉన్నట్టు సమాచారం.

(6). 2025 అక్టోబర్ నుంచి 2026 మార్చి వరకు పుట్టపర్తి ఐసిడిఎస్ ప్రాజెక్టు గోడౌన్ అంటూ ప్రత్యేక భవనాన్ని సృష్టించి నెలకు రూ.14136 చొప్పున ఆరు నెలల అద్దె కింద రూ.84816 ముందస్తుగా చెల్లించడం పలు అనుమానాలతో పాటు ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ముందస్తుగా చెల్లించడానికి ఎలాంటి రూల్స్ లేవనేది ఆ శాఖ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ఇందుకు ప్రాజెక్టు డైరెక్టర్ మెమో నెం. 156/ఎ/2025 తేదీ 30.11.2025న ఇచ్చారు. తదుపరి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరం. దీంతో రాష్ట్ర డైరెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ డబ్ల్యూ డి సి.6.02/2922/19/2025-వి ఐ జి-డబ్ల్యుఓ డి సి డబ్ల్యూ తేదీ 6.11.2025 చర్యలకు ఆదేశించారు. అయితే స్థానిక ప్రాజెక్టు డైరెక్టర్ ఆ సిడిపిఓపై స్వామి భక్తిని ప్రదర్శిస్తూ చర్యలకు నో అంటున్నట్లు విశ్వసినీయ సమాచారం.

అటువంటి వివాదాస్పద అవినీతి తిమింగలాన్ని వెనకేసుకుని రావడం కాకుండా ఏకంగా ఆ మేడం అవినీతికి గిఫ్టుగా జనవరి 24న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ అవార్డును పొందడం చూస్తుంటే అక్రమార్కులకు ఏ స్థాయిలో పెద్దపీట వేస్తున్నారనేది చెప్పకనే తెలుస్తోంది. వీటిని బట్టి సిఫారసులకే ఉత్తమ అవార్డులు అందుతున్నాయనడానికి ఇంతకంటే నిదర్శనం ఇంకేం కావాలి.

# తట్ట మట్టి కూడా బయటికి పోలేదు..!



**అభివృద్ధి పనులకు రహదారి మరమ్మతులకు మట్టిని వాడుకుంటే దాన్ని కూడా రాజకీయం చేయడం సిగ్గుచేటు**

**రాయదుర్గం అభివృద్ధిని ఓర్వలేకనే విమర్శలు**


**గుడ్డ కాల్చి ముఖాన వేస్తే డీఎంసీ కి వచ్చే నష్టం ఏమీ లేదు**

**హులికల్లు మట్టి దందా అనే వార్తపై ఖండించిన తెదేపా నాయకుడు కల్యం తిప్పే స్వామి : డీఎంసీ యాజమాన్యం**

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : రాయదుర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సహాయ శక్తుల మేర, నిరంతరం రాయదుర్గం అభివృద్ధి కోసం తపించే ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు అనీ మండల జాయింట్ సెక్రెటరీ కల్యం తిప్పేస్వామి అన్నారు.. అభివృద్ధి పనులకు రోడ్డు మరమ్మత్తులకు వాడుకుంటే తెదేపా నాయకులు మట్టిని దోచారని కొన్ని పత్రికలలో రాయడం దుర్మార్గమైన చర్యని కల్యం తిప్పే స్వామి ఖండించారు .... అనంతరం డిఎంసి యాజమాన్యం ఒక ప్రకటనలో ఈ విధంగా వివరణ ఇచ్చారు... అభివృద్ధి పనులకు , బళ్ళారి - రాయదుర్గం ప్రధాన రహదారి కి రోడ్డు మరమ్మత్తులకు మట్టిని వినియోగించుకు న్నాం తప్ప, ఓ తట్టెడు మట్టి కూడా బయటకు తరలించలేదని, కావాలని డిఎంసి కంపెనీపై దుష్ప్రచారం చేస్తున్నారని డీఎంసీ యాజమాన్యం ఖండించింది... రెండు మూడు రోజుల క్రితం, డి. హీరేహాళ్ మండలంలోని హులికల్లు చెరువులో మట్టి దోపిడీ అనే వార్తలపై డీఎంసీ కంపెనీ వారు మేజర్ న్యూస్ కు వివరాన్ని ఇచ్చారు... ఈ సందర్భంగా అన్ని అనుమతులతో తమ కంపెనీ అనంతపురం ఎస్సీ, డి ఈ ఇరిగేషన్ వారు అనుమతులు అందించినట్లు డీఎంసీ కంపెనీ వారు తెలిపారు... చెరువు నుండి మట్టిని తీసి రోడ్డుకు వేయడం జరుగుతుందని, వాటిగాను సీన్ రైజ్ చార్జెస్ పట్టుకుని మిగతా పైకం కాంట్రాక్టుకు చెల్లిస్తుందని వారు ఒక ప్రకటనలో తెలిపారు.. రాయదుర్గం నియోజకవర్గం ప్రగతి వైపు నడిపిస్తున్న నాయకుడు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక కావాలనే విమర్శించడం పరిపాటగా మారిందన్నారు... అభివృద్ధి జరగడం తమరుకు ఇష్టం లేదన్నట్టుగా వివరించడం సోషల్ మీడియాలో ఏదో జరిగిపోతుందని పదేపదే కుయుక్తుల పన్నుతున్న అలాంటి నాయకులకు బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందని నాయకులు తెలిపారు.

## ఘనంగా ప్రారంభమైన... అస్మిత సెపక్ తక్రా ఖేలో ఇండియా పోటీలు

ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలోని జిల్లా పరిషత్ ( సెంట్రల్ ) ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆదివారం అస్మిత కేలో ఇండియా సెపక్ తక్రా పోటీలు అట్టహాసంగా ప్రారంభమైనట్లు జిల్లా సెపక్ తక్రా అధ్యక్షులు ఎం. ఎన్ షాహిన్ తెలిపారు. క్రీడలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ పోటీలు క్రీడాకారుల్లో మరింత ఉత్సాహాన్ని నింపాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిలభారత సెపక్ తక్రా ఫెడరేషన్ అధ్యక్షులు జీ. శ్రీనివాసులు హాజరై పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు వెలుగులోకి రావాలంటే ఇలాంటి ఇండియా, అస్మిత పోటీలు ఎంతో



దామోదపడతాయని అన్నారు. సబ్ జూనియర్ బాలికల విభాగంలో మొదటి స్థానాన్ని ఉరవకొండ విద్యార్థులు, జూనియర్ బాలికల విభాగంలో తట్రకల్ కేజీబీవీ విద్యార్థులు మొదటి స్థానంలో గెలుపొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్, మహేశ్వరి, వ్యాయామ ఉపాధ్యాయులు రుద్ర, అనిత, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ ఆలయంలో ఘనంగా అన్నదానం



రాప్తాడు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ప్రసన్నయపల్లి పంచాయతీలోని ఇందిరమ్మ కాలనీ వద్ద వెలసిన ముత్యాలమ్మ దేవాలయంలో ఆలయ కమిటీ సభ్యులు గత రెండు రోజుల నుండి కావల్ల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు పంచగల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆలయం వద్ద ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . గ్రామాల్లోని ప్రజలు భక్తాదులు మహిళలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామివారి విగ్రహాన్ని గ్రామ పురవీధుల గుండా సాయంత్రం ఊరేగించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆతదితరులు పాల్గొన్నారు

## కన్నుల పండువగా కొండమీద రాయుని రథోత్సవం

### - భారీగా తరలివచ్చిన భక్తజనం
### - దేవరకొండ పైన వెలిగిన అఖండ దీపం



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని కొండమీద రాయుని రథోత్సవ వేడుక ఆదివారం కన్నుల పండుగ నిర్వహించారు. ఈ వేడుకకు జిల్లా నలుమూల నుండి భక్తజనం అధిక సంఖ్య లో పాల్గొంన్నారు. రథోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వేకువజామునుండే వేద పండితుల మధ్య పూల అలంకరణతో రథోత్సవాన్ని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు .రథోత్సవ కార్యక్రమం 11 గంటల 30 నిమిషాలకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి దేవరకొండ పైన అఖండ దీపాన్ని వెలిగించారు. దేవరకొండ చుట్టూ గిరి ప్రదర్శనకు ఏర్పాటు చేసిన నూతన దారిని కూడా ప్రారంభించారు. కొండ మీద రాయ స్వామి రథోత్సవ వేడుకల్లో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. కొంతమంది పారిశ్రామికవేత్తలు సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. రథోత్సవ కార్యక్రమానికి సంబంధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బుక్కరాయసముద్రం సర్కిల్ ఇన్స్పెక్టర్ పుల్లయ్య ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.

## బిసివై రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా సురేష్ నియామకం..





అనంతపురం విద్య మేజర్ న్యూస్ : భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా సురేష్‌ను నియమించారు. విద్యార్థి సమస్యలపై ఆయనకున్న అవగాహన, యువతను సమీకరించడంలో ఆయనకున్న నైపుణ్యాన్ని గుర్తించిన బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ ఈ కీలక బాధ్యతను అప్పగించారు. ఈ నియామకం పట్ల సురేష్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా తనకు బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ అధినేత రామచంద్రయాదవ్ కి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అధినేత తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడటానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. విద్యార్థులను చైతన్యవంతులను చేసి, వారి హక్కుల సాధన కోసం పనిచేస్తూ, పార్టీని విద్యార్థులకు మరింత చేరువ చేస్తానని సురేష్ పేర్కొన్నారు.

## అమరాపురంలో ఘనంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవం



అమరాపురం మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాన్ని ఉదయకాలమే వివిధ రకాల పూజలు నిర్వహించి మహా మంగళహారతి, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర రథోత్స వాన్ని అంగరంగ వైభవంగా లతో అలంకరించి , శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కలియుగ, అలంకార ప్రియుడుగా, వివిధ రకాల పేర్లతో పిలుస్తారు. నిత్యాది హోమములు నిర్వహించి భక్తుల నడుమ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాన్ని మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల మధ్యలో బ్రహ్మ ముహూర్తంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవాన్ని దేవాలయం పురవీధుల గుండా లాగి మరల యథాస్థితిగా దేవాలయం వరకు తీసుకువచ్చి భక్తుల మధ్య జన సంద్రోహం భక్తాదుల కోల హలంతో. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తాదులు తమ మొక్కుబడులను అరటి పళ్ళు కొబ్బరికాయలు, పూలు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవానికి సమర్పించి తమ మొక్కుబడులను తీర్చుకొన్నారూ. వచ్చిన భక్తాదులకు మహా మంగళారతి తీర్థ ప్రసాదాన్ని వినియోగించారు. విధంగా వీరశైవ కళ్యాణ మంటపంలో అన్నదానాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యుల సంఘం అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షులు భరత్ రాజ్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ గుప్తా, ట్రెజరర్ ముత్యాల రాఘవేంద్ర, జాయింట్ సెక్రెటరీ బాలాజీ కుమార్, మరియు అమరాపురం పరిసరాల నాలుగు గ్రామంలో భక్తాదులు, ఆర్యవైశ్యుల సంఘ సభ్యులు భక్తాదులు గ్రామస్తులు, గట్టి పోలీస్ బందోబస్తు స్థానిక ఎస్సై ఎస్ కే వలీ భాష, ఎస్సై లావణ్య, ఏఎస్ఐ రమణ, కానిస్టేబుళ్లు గంగాధర్ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు

### జిల్లాలో హెల్మెట్ లేకపోతే ఇంధనం లేదు..

## రోడ్డు భద్రతకు పోలీసుల కఠిన చర్యలు!!



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే లక్ష్యంతో జిల్లా పోలీస్ అధికారి జగదీష్ ఆదేశాల మేరకు హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు ఇంధనం ఇవ్వకుండా నిబంధన అమలు ప్రారంభమైంది. ఈ చర్యతో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచే దిశగా పోలీసులు ముందడుగు వేశారు.

ఈ నిబంధన అమలులో భాగంగా అనంతపురం మూడు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎం.జి. ఇంధన కేంద్రం వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. హెల్మెట్ ధరించి వచ్చిన ద్విచక్ర వాహనదారులను గుర్తించి వారికి వెండి నాణేలు, గులాబీ పూలు అందజేసి శాలువాలతో సత్కరించారు. హెల్మెట్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు పోలీసులు, ఇంధన కేంద్ర యజమాని మరియు సిబ్బంది కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. మూడు పట్టణ మరియు నాలుగు పట్టణ పోలీస్ వృత్తాధికారులు రాజేంద్రనాథ్ యాదవ్, జగదీష్ లు ఈ కార్యక్రమంలో పాల్గొని హెల్మెట్ ధరించిన వాహనదారులను స్వయంగా అభినందించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాల్సిన అవసరం ఉందని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం ద్వారా హెల్మెట్ వాడకం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజల్లో స్పష్టమైన అవగాహన ఏర్పడిందని, ఇలాంటి చర్యలు కొనసాగితే రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని పోలీసులు తెలిపారు. ప్రజల నుంచి కూడా ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభించింది.



## కన్నుల పండువగా రంగనాథుని రథోత్సవం



గుత్తి, మేజర్ న్యూస్ : మండలంలోని తొండపాడు గ్రామంలో ఆదివారం రంగనాథుని రథోత్సవం కన్నులపండుగగా సాగింది. రంగనాథుడి ఉత్సవ మూర్తులను ఆదివారం సాయంత్రం ఊరేగింపుగా తీసుకొచ్చి ప్రత్యేక అలంకరించిన రథం పై ఉంచారు. ఆలయ అర్చకులు రవికుమార్ నిఖిల్ ఉదయ్ కుమార్ వేదమంత్రాలతో ప్రత్యేక పూజలను చేశారు. గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఈఓ శోభ రథం కు టెంకాయలు కొట్టి రథాన్ని లాగి ప్రారంభించారు. వేలాదిమంది భక్తులు రంగనాథ స్వామి నామస్మరణ చేస్తు రథాన్ని ముందుకు లాగారు. గ్రామ శివారులోని జమ్మి చెట్టు వరకు ఊరేగించారు.

వైభవంగా రంగనాథుడి కళ్యాణోత్సవం : రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం వేకువజామున ఆలయంలో స్వామివారికి నిత్య కళ్యాణోత్సవం నిర్వహించారు. కళ్యాణ కట్టపై శ్రీదేవి భూదేవి సమేత రంగనాథుడికి అర్చకులు కళ్యాణం జరిపించగా గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మ నూరు ఈశ్వర్, భక్తులు స్వామికి అక్షింతలు సమర్పించి ఆశీస్సులు పొందారు. గుంతకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు ఆలయ పరిసరాల్లో గాజుల అంగళ్లు అట వస్తువులు తినబండారాలు అంగళ్లు జాయింట్ వీళ్ళు వృద్ధి భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా ఎద్దుల బండ్లు ఆకర్షణగా నిలిచాయి. రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గుంతకల్ డిఎస్పి శ్రీనివాసులు, గుత్తి సీఐ రామారావు, ఎస్ఐ సురేష్, అమీర్ ఖాన్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ వాణి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రంగస్వామి రెడ్డి యాదవ్, చిన్న రెడ్డి యాదవ్, మార్కెట్ యార్డు చైర్మన్ ప్రతాప్, ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యులు చికెన్ శీనా, మాణిక్య రంగనాథ స్వామి, ఆలయ కమిటీ ధర్మకర్త భాగం శ్రీకాంత్, అధ్యక్షులు జివి రామన్, సిబ్బంది రామకృష్ణ, బాలమోహన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రంగరంగ వైభవంగ శ్రీ విప్రమలై లక్ష్మి నరసింహా స్వామి రథోత్సవం





### - కనీవినీ ఎరగని జన సందోహం - భారీ సంఖ్యలో హాజరైన భక్తులు

రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్ : రాయదుర్గం మండలం మల్లాపురం గ్రామంలో వెలిసిన శ్రీ విప్లమలై లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మ రథోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు రామ్మూర్తి స్వామి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యం స్వామి వేద పండితులు హరిప్రసాద్ భరద్వాజ్ పర్యవేక్షణలో శ్రీ స్వామివారికి ఉదయం పంచామృతాభిషేకం పుష్పాలంకరణ నైవేద్య పూజలు నిర్వహించారు అనంతరం 9 గంటలకు హోమం ప్రారంభమై 11:15 నిమిషాలకు పూర్ణాహుతి మహా మంగళహారతి నిర్వహించారు అనంతరం పుర ప్రముఖులు స్వాములు మడుగుతేరును ప్రారంభించారు అనంతరం 12 గంటలకు బ్రహ్మ రథోత్సవాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు దంపతులు పాల్గొని ప్రారంభించారు వేదమంత్రో చరణం మంగళ వాయిద్యాల తో బ్రహ్మ రథాన్ని ఊరేగించారు బ్రహ్మరథం పై భక్తులకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి లక్ష్మీ సమేతంగా భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు భక్తులకు అన్న దాన ప్రసాదలకు గానిగేర గ్రామం నుండి రాజ్ గోపాలరెడ్డి సహోదరులు గ్రామ రైతుల సహకారం తో 164 బస్తాలు బియ్యం అందజేశారు రాయదుర్గం పట్టణం నుండి బస్సుల ద్వారా భక్తులను తరలించారు ఆర్టీసీ తో పాటు మరో రెండు ప్రైవేట్ బస్సులు కూడా ఏర్పాటు చేశారు పోలీస్ ఇన్స్పెక్టర్ సీఐ జయ నాయక ఆధ్వర్యంలో పోలీసులు ఎక్కడ అవాంఛనీయ సంఘటన జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు డీఎస్పీ రవిబాబు పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తో పాటు పాటిల్ సదాశివరెడ్డి ఆనంద్ రెడ్డి హాజరయ్యారు ఈ కార్యక్రమానికి హాజరైన భక్త జనులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ అధ్యక్షుడు బిఎన్ తిప్పేస్వామి ఉపాధ్యక్షులు ధర్మారెడ్డి కోశాధికారి జిఎన్ నరసింహులు ఉప కోశాధికారి ఎస్సారెస్ సత్యనారాయణ అకౌంటెంట్ వెంకటేశులు కార్యదర్శి గురు రాఘవేంద్రప్రసాద్ ప్రచార కార్యదర్శి కమలాక్షుడు కమిటీ సభ్యులు చిన్న తిప్పేస్వామి ఆనంద్ రెడ్డి గురునాథరెడ్డి రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి నరసింహులు బాలయ్య రంగనాథ్ గుమ్మడి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



ఈనెల 4న హిందూపురంలో

# మెగా జాబ్ మేళా

**జాబ్ మేళా పోస్టర్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**

**సుమారు బహుళ జాతీయ 12 కంపెనీలు హాజరు**

**నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలి.. జిల్లా కలెక్టర్**



శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 4న హిందూపూర్ లోని ఎస్ డి జి హెచ్ ఎంబీవి కళాశాల నందు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె శ్యామ్ ప్రసాద్ తెలిపారు. దాదాపు 12 కంపెనీల తో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, నిరుద్యోగ యువతీ , యువకులు సద్వి నియోగంచేసుకోవాలని కలెక్టర్ తెలియజేశారు. జాబ్ మేళాలో బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయని , వాటి ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. మెగా జాబ్ మేళాలో ఫెమవీ గ్రూప్, అనుదీప్ ఫౌండేషన్, పైని టచ్, భారత్ స్వాముకి, అపోలో ఫార్మసీ, క్వాడ్ మ్యాక్స్, బిగ్ బాస్కెట్, డియర్ రెడ్డీస్, టాటా ఎలక్ట్రానిక్స్, ఫక్సన్, ఏసిటి, ఎల్ ఎం ఎస్ లాంటి 12 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ, యువకులు హాజరై ఉపాధి పొందవచ్చు అన్నారు. విద్యార్హత లు పదవ తరగతి,ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా,బి. ఫార్మసీ /ఎం. ఫార్మసీ, నర్సింగ్ / ఎనీ డిగ్రీ , ఎనీ బి.టెక్, పి.జి, చదివిన వారు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని, ఈ మెగా జాబ్ మేళా లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ రూ. 10 వేల నుండి 25 వేల వరకు జీతం ఉంటుందని తెలియ జేశారు. ఈఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితం గా విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్ కార్డ్,రెండు ఫోటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు , 9676706976, 9959416770 ఫోన్ నంబర్స్ కు సంప్రదించాలని తెలియజేశారు.

## అమ్మవారి సన్నిధిలో మంత్రి సవిత

**కొల్లా పురి అమ్మవారికి ప్రత్యేక పూజలు**



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండలం మాగేచెరువులో ఆదివారం కొల్హాపూరి అమ్మవారి జాతర జరిగింది. ఈ జాతరకు ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి సవిత హాజరయ్యారు. సింగిల్ విండో అధ్యక్షుడు వెంకటేష్, తెదేపా నాయకులు రామచంద్ర మంత్రి సవితకు పూలమాల వేసి, శాలువా కప్పి స్వాగతం పలకగా, అమ్మవారి జ్యోతులు మోస్తున్న మహిళలను మంత్రి మాట్లాడివారితో కలిసి జ్యోతిని మోశారు. అనంతరం అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజల్లో మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ వెంకటేష్,రాష్ట్ర ఉప్పర సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, హిందూపురం పార్లమెంట్ కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్, గోరంట్ల మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శైలజ, సంజీవరెడ్డి, మాగే చెరువు సర్పంచ్ నరసింహులు,శరత్ చంద్ర,చాకర్లపల్లి శ్రీరాములు, వద్దే శివప్ప, సోమందేపల్లి పట్టణ అధ్యక్షుడు వద్దే సూరి, శివ శంకర్ యాదవ్, పూజారి శంకర, సుభాన్, అనసూయ, వరలక్ష్మి, రామాంజినేయులు, రంగే పల్లి నాగరాజు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని చంద్రబాబు జంగిల్ రాజ్యాంలా మార్చారు

**అంబటి ఇంటిపై టిడిపి గుండాలు,కార్యకర్తలు దాడి చేయడానికి ఖండించిన మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్**



సోమందేపల్లి, మేజర్ న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని జంగిల్ రాజ్యాంలా చంద్రబాబు మార్చారంటూ వైసీపీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ విమర్శించారు. ఆదివారం పెనుకొండ మండలం కోనాపురం గ్రామంలో మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ మీడియాతో మాట్లాడారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై టిడిపి నాయకులు కార్యకర్తలు గుండాల వ్యవహరిస్తూ ఇల్లు ధ్వంసం చేశారని మండి పడ్డారు. అంతేకాకుండా ఆయన కుటుంబ సభ్యులపై హత్యాయత్నంకు పాల్ప డ్డారంటూ ఆరోపించారు. అరెస్టు చేసిన రాంబాబును వెంటనే విడుదల చేయా లని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపుత పాయని ఇందు కు సాక్ష్యమే శనివారం మీరు జరిగిన సంఘటనకు నిదర్శనమన్నారు. తమ ప్రభుత్వం రాగానే టిడిపి నాయకులకు కర్మ తిరిగి ఎలా ఉంటుందో రుచి చూపిస్తామని ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ పేట వెంకట రమణ స్వామి

# బ్రహ్మ రథోత్సవం



హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలో కొలువతీరిన శ్రీ పేట వెంకటరమణస్వామి( శ్రీవారి) బ్రహ్మ రథోత్సవం ఆదివారం కనుల పండువగా జరిగింది. అర్చకులు ,వేద పండితులు వేదమంత్రాలతో ఉదయం నుండి శ్రీ స్వామి వారికి విశేష పూజలు చేశారు.శ్రీ వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ పేట వెంకటరమణ స్వామి వారు హనుమంత వాహనంపై పుర వీధుల్లో భక్తులను అనుగ్రహిం చారు. శనివారం సాయంత్రం శ్రీవారి కళ్యాణోత్సవం కనువిందు చేసింది. శ్రీవారి బ్రహ్మరథోత్సవం ఆదివారం రెండు గంటలకు అశేష భక్త జనుల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. రథమును దేవస్థానం వద్ద భక్తాదులు తీసుకొని వచ్చారు.ఆ తదుపరి ఐదులాంతర్ల గాంధీ విగ్రహం వరకు అశేష భక్త జన సందోహంతో తరలించారు.పట్టణంలోని ప్రజలతోపాటు కర్ణాటక ప్రాంత భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ 9 చైర్మన్ నవీన్, ఆలయ అభివృద్ధి అధికారి నరసింహామూర్తి, మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, లేపాక్షి ఆలయ చైర్మన్ రమానందన్ ,శ్రీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జేపీకే రాము, టిడిపి నాయకులు నాగరాజు, వద్దే అంజన్నప్ప, రూరల్ మండలం కన్వీనర్ ఎన్బికె రాము, బాచి, దుర్గా నవీన్, కే రామాంజనే యులు, బిజెపి రమేష్ రెడ్డి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ బీకే పార్థసారథి ని సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు



సోమందేపల్లి, మేజర్ న్యూస్: సామాన్యపల్లి మండలం మాగే చెరువు గ్రామంలో శ్రీ మహాలక్ష్మి కొల్హాపూర్ అమ్మ రథోత్సవం ఆదివారం నిర్వహించారు. ఆలయాన్ని హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి, యువ నాయకులు బికే సాయి కళ్యాణ్ లు సందర్శించారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ గ్రామస్తులు ఎంపీని, యువ నాయకులు సాయి కళ్యాణ్ లకు పూలమాలలు వేసి, దృశ్యాలువుల కప్పి ఘనంగా సన్మానించారు.

## మాఘ పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మాఘ పౌర్ణమి సందర్భంగా ఆదివారం స్థానిక గణేశహరిహర దేవాలయంలో త్రిలింగ దివ్యలం కరణలో కొలువైన భవానీశంకర్ స్వామిని పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు రఘునాథ్ శాస్త్రి మాట్లాడుతూ అత్యంత విశిష్టమైన మాఘ మాసంలో సూర్య భగవానునికి సంబం ధించి ఆదివారం విశేషమైన రోజు కాగా పుష్యమి నక్షత్రం తో కలిసి ఆదివారం పౌర్ణమి రావడం మరింత విశేషమైన రోజని తెలిపారు. ఈ ప్రత్యేకమైన రోజున త్రిలింగాకారంలో భవానీశంకర్ స్వామి ని అలంకరించడం జరిగిందని స్వామి వారికి రుద్ర అభిషేకాలు, పూజలు నిర్వహించడం జరిగిందని, సూర్య భగవానునికి సాష్టాంగ నమస్కారాలు నిర్వహించడం జరిగిందన్నారు. తెల్లవారుజాము నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారని, భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ చేసినట్లు ఆయన తెలిపారు.

## దాడితోట సమీపంలోని పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్టును సందర్శించిన గౌతమ్ అదానీ

**408 ఎకరాల్లో 500 మెగావాట్ల సామర్థ్యంతో నిర్మాణం**

**-- పనుల పురోగతిపై సమీక్ష**



తాడిమర్రి, మేజర్ న్యూస్: తాడిమర్రి మండలం దాడితోట సమీపంలో నిర్మాణంలో ఉన్న పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్టును అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ ఆదివారం సందర్శించారు. 408 ఎకరాల విస్తీర్ణంలో 500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో ఈ ప్రాజెక్టును అదానీ కంపెనీ ప్రతిష్టాత్మకంగా చేపడుతోంది. ఈ సందర్భంగా ప్రాజెక్టు నిర్మాణ పనుల పురోగతిని గౌతమ్ అదానీ క్షుణ్ణంగా పరిశీలించారు. డ్యామ్, పవర్ హౌస్, టన్నెల్స్, రిజర్వాయర్ల నిర్మాణ స్థితిగతులపై ఇంజినీర్లు, ప్రాజెక్టు అధికారులతో వివరంగా చర్చించారు. పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, నాణ్యతా ప్రమాణాల్లో ఎలాంటి రాజీ లేకుండా ముందుకు సాగాలని ఆయన అధికారులకు సూచించారు. పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్టులు పునరుత్పాదక ఇంధన రంగంలో కీలక పాత్ర పోషిస్తాయని గౌతమ్ అదానీ పేర్కొన్నారు. సౌర, వాయు విద్యుత్ ఉత్పత్తిలో వచ్చే హెచ్చుతగ్గులను సమతుల్యం చేయడంలో ఈ తరహా ప్రాజెక్టులు ఎంతో ఉపయోగపడతాయన్నారు.

రాష్ట్రానికి విశ్వసనీయమైన విద్యుత్ సరఫరా అందించడంతో పాటు, గ్రిడ్ స్థిరత్వాన్ని పెంచడంలో ఈ ప్రాజెక్టు కీలకంగా నిలుస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు. నిర్మాణ దశలోనే కాకుండా, ప్రాజెక్టు పూర్తయ్యాక కూడా సాంకేతిక, నిర్వహణ రంగాల్లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. అలాగే పరిసర గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. అదానీ గ్రూప్ చేపడుతున్న ఈ హైడ్రో పవర్ ప్రాజెక్టు రాష్ట్ర విద్యుత్ అవసరాలను తీర్చడంలోనే కాకుండా, దేశవ్యాప్తంగా పునరుత్పాదక ఇంధన లక్ష్యాల సాధనకు దోహదపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. నిర్ణీత గడువులో పనులు పూర్తి చేసి ప్రాజెక్టును ప్రారంభించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

## తప్పుల్లేని పాసు పుస్తకాల పంపిణీకి చర్యలు

**తహసిల్దార్ నారాయణస్వామి**



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆదేశాల మేర కూచేపట్టిన భూముల రీసర్వే అనంతరం రైతులకు అందజేసే నూతనపాసు పుస్తకాలలో ఎటువంటి తప్పులు, పొరపాట్లు లేకుండా అందివ్వడానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తాసిల్దార్ నారాయణస్వామి తెలిపారు. మండల పరిధిలోని భూముల రీసర్వే పూర్తి అయిన ఎనుములవారిపల్లి పరిధిలోని రైతులకు అందించనున్ననూతన పాసు పుస్తకాల నమోదులో ఎటువంటి పొరపాట్లు జరగకుండా ముందస్తు తనిఖీలు నిర్వహించడానికి ఆదివారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సభ ద్వారా ఏదేని పొరపాట్లు జరిగిన, అవకతవకలు ఉన్న తమ దృష్టికి తెచ్చిన వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# వీర ఓబులమ్మ అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్యే పరిటాల సునీత

**-యాదవుల ఆహ్వానం మేరకు పౌర్ణమి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే**
**-ఎమ్మెల్యే సునీత సహకారంతో ఆలయ అభివృద్ధి**
**-అమ్మవారి ఆశీస్సులు రాప్తాడు ప్రజలపై ఉండాలని ఆకాంక్ష**



రాప్తాడు మేజర్ న్యూస్ :యాదవుల ఆరాధ్య దైవం శ్రీ వీర ఓబులమ్మ అమ్మవారి ఆశీస్సులతో రాప్తాడు నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని.. ఎమ్మెల్యే పరిటాల సునీత ఆకాంక్షించారు. రాప్తాడు మండలం బుక్కచెర్ల గ్రామ సమీపంలో కొలువైవున్న వీర ఓబులమ్మ అమ్మవారికి ప్రతి ఏటా మాఘ శుద్ధ పౌర్ణమి పూజలు ఘనంగా నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగా ఆదివారం జరిగిన పౌర్ణమి వేడుకలకు ఎమ్మెల్యే పరిటాల సునీతను యాదవులు, గ్రామస్థులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆదివారం సాయంత్రం ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు గ్రామస్థులు, ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ గుడికాపులు ఎమ్మెల్యే సునీతకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఇక్కడ ప్రతివారం పూజలతో పాటు ప్రతి పౌర్ణమి రోజు రాత్రి మొత్తం జాగరణ చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ దేవస్థానం పరిధిలో జిల్లావ్యాప్తంగా 600 కుటుంబాల వారు కాపులుగా ఉండటం విశేషం. గతంలో సౌకర్యాలకు దూరంగా ఉన్న ఆలయాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత సహకారంతో అభివృద్ధి చేస్తున్నట్టు నిర్వాహకులు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఎలాంటి రహదారి సౌకర్యం లేని సమయంలో దేవస్థానానికి 10లక్షల నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు. బుక్కచెర్ల గ్రామం నుంచి సుమారు మూడు కిలోమీటర్ల మట్టి రోడ్డును వేసినట్టు చెప్పారు. ఆలయ అభివృద్ధికి మరింత సహకారం అందిస్తామని తెలిపారు. ఆ అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే సునీత ఆకాంక్షించారు.

# విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన కారు



**రొద్దం, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలలో ఉన్న రహదారులు ఇరుకుగా ఉన్న కారణంగా, మలుపులు ఉన్నచోట సూచికలు స్పీడ్ బ్రేకర్లు లేని కారణంగా అనునిత్యం ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నాయి. పెనుగొండ పావగడ ప్రధాన రహదారి కావడంతో వాహనాలు వేగంగా రావడం ప్రమాదం సంభవించినప్పుడు ఒకరినొకరు తిట్టుకోవడం గొడవలు చేసుకోవడం నిత్యం జరుగుతూనే ఉంది దీనికి ముఖ్య కారణం మలుపులలో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడమే అని ప్రజలు వాదిస్తున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని వైయస్సార్ సర్కిల్ మలుపు వద్ద పెనుగొండ నుండి పావుగడ వైపు వెళ్లే కారు ఆటోను తప్పించిపోయి విద్యుత్ స్తంభానికి ఢీకొట్టింది. విద్యుత్ స్తంభం ఒకవైపుకు వాలిపోయింది. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అక్కడున్న ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఆ ప్రాంతం ఎప్పుడూ రద్దీగ ఉంటుంది. విద్యుత్ తీగలు తెగి మనుషుల మీద పడి ఉంటే పెద్ద ఘోరం జరిగి ఉండేది విద్యుత్ స్తంభం లేకపోయి ఉంటే నివాసమున్న ఇళ్లల్లోకి వెళ్ళేది అని ప్రజలు చెబుతున్నారు. అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్లు వేస్తే చాలావరకు ప్రమాదాలను అరికట్టేందుకు అవకాశం ఉందని వాహనదారులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

## రూ.80లక్షలతో
# ఆవులెన్న రోడ్డుకు మహర్దశ





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఎన్నో ఏళ్లుగా బెలుగుప్ప నుంచి కళ్యాణదుర్గం మెయిన్ రోడ్డు నుండి ఆవులెన్న గ్రామంలోకి మట్టి రోడ్డుతో, గ్రామ ప్రజల గ్రామంలోకి పోవాలంటే చాలా ఇబ్బంది పడేవారు. ఈ సమస్యను గ్రామ సర్పంచ్ రామ్మోహన్ చౌదరి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు రోడ్డు సమస్యను తెలపడంతో, పయ్యావుల సోదరుల చొరవ తీసుకుని గ్రామంలోకి బీటీ రోడ్డుకు నిర్మాణానికి రూ.80లక్షలు మంజూరు చేయడం జరిగింది. ఆదివారం సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, టిడిపి నాయకులు భూమి పూజ కార్యక్రమం నిర్వహించి రోడ్డు పనులు ప్రారంభించారు. తారు రోడ్డు మంజూరు కావడంతో గ్రామ ప్రజలు పయ్యావుల శ్రీనివాసుల, పయ్యావుల కేశవ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, ఎర్రి స్వామి, జి వెంకటస్వామి నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హర హర మహాదేవ.. శంభో శంకర

**-రాప్తాడులో మార్మోగిన శివనామ స్మరణం**
**-ఘనంగా శివ స్వాముల గ్రామోత్సవం**



**రాప్తాడు మేజర్ న్యూస్ :** హర హర మహాదేవ శంభో శంకర అంటూ రాప్తాడులో శివనామ స్మరణం మార్మోగింది. ఆదివారం శివ మాలదారులు ఆధ్వర్యంలో ఘనంగా నీలకంఠేశ్వరుని గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక వాహనంలో శివపార్వతుల చిత్రపటానికి ప్రత్యేకంగా అలంకరణ చేసి డప్పు వాయిద్యాలతో శివ స్వాములు అఘోరాల వేషధారణలో వారి భక్తిని చాటుకుంటూ గ్రామోత్సవం కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని భక్తాలలో ప్రజలు కొబ్బరికాయ కర్పూరంతో మొక్కులు తీర్చుకున్నారు .ఈ కార్యక్రమంలో గురు స్వాములు , శివ స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## శివ దీక్ష మండల పూజకు ఎమ్మెల్యేను
# ఆహ్వానించిన శివస్వాములు

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :**-పట్టణంలోని శ్రీ బావి బసవేశ్వర ఆలయంలో మంగళవారం రోజున మండల పూజ, శివ లింగం ఊరేగింపు కార్యక్రమానికి విచ్చేసి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ని ఆహ్వానించిన శివ స్వాములు, ఖచ్చితంగా పూజా కార్యక్రమానికి హాజరవుతానని శివ స్వాములకు తెలియజేశారు. అందుకు శివ స్వాములు కృతజ్ఞతలు తెలియజేశారు.



# అంబటి రాంబాబు.. అది నోరా డ్రైనేజినా?

**అంబటి రాంబాబు వ్యాఖ్యలను ఖండించిన మాజీ ఎంపీపీ**



గోరంట్ల, మేజర్ న్యూస్ : ఒక మాజీ మంత్రి అయి ఉండినీకు వయసు పెరిగింది కానీ బుద్ధి మాత్రం పెరగలేదు ఇంకా అధికారంలోనే ఉన్నామని భ్రమలో మాట్లాడుతున్నారు. వెంటనే మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బహిరంగ క్షమాపణ చెప్పాలని మాజీ యంపిపి విద్య ధరణి డిమాండ్ చేశారు. సభ్య సమాజం తలదించుకునేలా మీ వ్యాఖ్యలు ఉన్నాయి. మహిళల పట్ల మీకు మీ పార్టీకి ఉన్న గౌరవం ఏ పాటిదో ఈ సంఘటనను బట్టి అర్థం అవుతోంది యావత్ మహిళా సమాజం ఛీ కొడుతోంది రాంబాబు. మా నాయకునికి మహిళా సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని లేకుంటే రానున్న రోజుల్లో యావత్ మహిళా సమాజాన్ని ఏకం చేసి తగిన బుద్ధి చెబుతామని మహిళలందరూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణితో పాటు మాజీ వార్డ్ మెంబెర్ అది లక్ష్మి,నాగమణి, గంగ రత్న బాయ్ తదితర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేత్రదానానికి సహకరించిన
# కుటుంబ సభ్యులకు సత్కారం



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని విశ్వదీప సేవా సంఘం ఆధ్వర్యంలో నేత్రదానం పై అవగాహన నిర్వహించారు. నేత్రదానంలో భాగంగా నేత్రదానం చేయించుటలో సహకరించిన నేత్రదాతల కుటుంబ సభ్యులను వారి ఇంటిదగ్గర శాలువా, జ్ఞాపకతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆప్తలమిక్ అధికారి ఇ .ఉరుకుందప్ప, ఇంజనీర్ కె .శ్రీనివాసరెడ్డి సేవా సంఘం ఫౌండర్ కోళ్ళమొరం చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షులు గాజుల సురేష్ కార్యదర్శి జుజార్ రఘు సభ్యులు ఖమ్మం మాధవ, నారాయణస్వామి, తిప్పయ్య కేశవరెడ్డి,వెంకటరాముడు సుబ్రహ్మణ్యం,వెంకటేష్, వెంకటనారాయణ,నేత్రదాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



రాప్తాడు మేజర్ న్యూస్: మండల కేంద్రంలో వెలసిన నీలకంటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం మాఘ మాస పౌర్ణమి సంద ర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత సోదరుడు ధర్మవరపు మురళి కుటుంబ సభ్యులు భార్య ధనలక్ష్మి , కుమారుడు చేతన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ధ్వజస్తంభం వద్ద దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పండితుడు వాసుదేవ తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## శ్రీ ఆశ్వర్థనారాయణ స్వామిని
# దర్శించుకున్న ఆలూరు దంపతులు





**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్** :పెద్దపప్పూరు మండల కేంద్రంలో కొలువైన శ్రీ ఆశ్వర్థనారాయణ స్వామిని శింగనమల మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఎన్నారై కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి దంపతులు దర్శించు కున్నారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు నిర్వహించి ఆశీర్వాదం పొందారు. ఆలయ ప్రాంగణంలో కొంతసేపు గడిపిన వారు, ప్రజలకు శాంతి, సుఖసంతోషాలు కలగాలని స్వామివారిని ప్రార్థించారు.అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి స్వామివారి ఆశీస్సులు అందించారు.

## అనారోగ్యంతో చేనేత కార్మికుడు మృతి

**కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేసిన సందా రాఘవ**



ధర్మవరంరూరల్ మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణంలోనిరాంనగర్ లో నివాసం ఉంటున్న వెంకటాచారి అనే చేనేత కార్మికుడు అనారోగ్యం కారణంగా ఆదివారం మృతి చెందాడు. మృతుడు వెంకటాచారి ఆర్థిక పరిస్థితిని చేనేత టిడిపి నాయకుడు సందా రాఘవ దృష్టికి తీసుకెళ్లారు. మానవతా దృక్పథంతో తమ వంతు సహాయంగా ఆ కుటుంబానికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించారు. మొత్తాన్ని తన మిత్ర బృందం ద్వారా మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇలాంటి సహాయం అందించినందుకు రాంనగర్ వాసులు సందా రాఘవ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శీలా మూర్తి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం..

### పలువురు వక్తలు అభినందనలు

నల్లమాడ, మేజర్ న్యూస్ : గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా స్థాయిలో విద్యాధికారులకు ప్రతిభ కనబరిచి ఉత్తమ అవార్డులు పొందిన నల్లమాడ మండలానికి చెందిన మండల విద్యాశాఖ అధికారి కే. వేమనారాయణ, మెసెంజర్ నాగరాజులకు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీల ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఆర్టిటి అతిథిగృహములో సమావేశం నిర్వహించి పలువురు వక్తలు అవార్డు పొందిన అధికారుల ఉన్నతిపై కొనియాడారు. మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగుదలకు విశేషంగా కృషి చేసిన మండల విద్యాశాఖ అధికారి జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి అధికారులు గుర్తించి అవార్డుకి ఎంపిక చేసి ప్రధానం చేయడం పట్ల గర్వ కారణంగా ఉందని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగానే ఎంఈఓ దంపతులకు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు పూలమాలలు వేసి, దుశ్శాలువలు కప్పిఘనంగా సత్కరించి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగానే మండల విద్యాశాఖ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మెసెంజర్ నాగరాజును ఉపాధ్యాయులు దుశ్శాలువలు కప్పి, పూలమాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి



పలు మండలాల నుంచి మండల విద్యాశాఖ అధికారులు పలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.రంబలు పులకుంట ఎం ఈ ఓ గోపాల్ నాయక్, కదిరి ఎంఇఓ చెన్న కృష్ణ, నల్లమాడ సురేష్, ముదిగుబ్బ రమణప్ప, మండల ఉపాధ్యాయులు నాగేంద్రనాథ్, చాంప్లా నాయక్ ,భాస్కర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి రామ్మోహన్ రెడ్డి. నరసింహులు. రామాంజనేయులు. జి ఆనంద్. మనోహర్ రెడ్డి. చంద్రశేఖర్ . ప్రకాష్ నాగభూషణం. శశి కుమార్ రెడ్డి. శివకేశవరెడ్డి. మహబూబ్ బాషా, ఓబులపతి, పోలయ్య, ప్రధానోపాధ్యాయులు జంషీద్, గీత, ఎంఆర్ సి సిబ్బంది మహమ్మద్ రఫీ, మహమ్మద్,శంకర్ నాయక్ పలువురు పుర ప్రముఖులు అభిమానులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ ట్రస్టు ద్వారా పేద ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ



తలుపుల, మేజర్ న్యూస్ : మండలంలోని కొవ్వూరి వాండ్లపల్లి, నిగ్గిడి గ్రామాలలో ఒకరు ఆకలి కోసం, ఇంకొకరు వైద్యం కోసం బాధపడుతున్నారని గ్రహించి రూలర్ డెవలప్మెంట్ (ఫ్రెండ్స్) ట్రస్ట్ ద్వారా వారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈదులకుంట్లపల్లి పంచాయితీ కొవ్వూ రి వాండ్లపల్లి గ్రామంలో నందిని 19 సంవత్సరాలు తన చిన్నతనంలోనే తల్లిదండ్రులు మరణించడం జరిగింది. నందినికి కూడా తెలియని వ్యాధితో బాధపడుతూ మంచానికి పరిమితమైంది. ఆహారం, నీళ్లు మంచంలోనే తీసుకో వాలి. ప్రతిరోజు బాధపడుతూ జీవితాన్ని గడుపుతుంది. నందినికి ఫ్రెండ్స్ ట్రస్ట్ చైర్ పర్సన్ మన్సూర్ ఆదివారం ట్రస్టు ద్వారా ధైర్యం చెబుతూ నిత్యావసర సరుకులు కూడా ఇచ్చి భవిష్యత్తులో కూడా తోడుగా ఉంటామని తెలియజే యడం జరిగింది. అలాగే నూతన కాలవ పంచాయితీ నిగ్గిడి గ్రామంలో కాంతమ్మ పేదరికంలో జన్మించి కూలి పని చేసుకుంటూ జీవితం గడుపుతుం డగా వారికి ప్రస్తుతం క్యాన్సర్ వ్యాధి రావడం తో ప్రతి రోజు కూడా మందులు కూడా ఇబ్బంది పడుతున్నారని, గ్రహించిన ఫ్రెండ్స్ ట్రస్ట్ వారి కుటుంబా నికి ధైర్యం చెప్పి నిత్యావసర సరుకులు సహాయం కూడా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్టుసభ్యులు బావాజీ పాల్గొన్నారు.

## వైసీపీ నేత అంబటి రాంబాబు మీద టిడిపి గుండాల దాడి దుర్మార్గం

### - మానేంపల్లి రామాంజనేయులు



హిందూపురం మేజర్ న్యూస్: - వైసీపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు పై టిడిపి గుండాల దాడి చాలా దుర్మార్గమైన చర్య అని వైసీపీ బీసీ నియోజకవర్గ నేత మానేంపల్లి రామాంజనే యులు ఖండించారు. దేవాలయం నుంచి తిరిగి వస్తున్న రాంబాబు వాహనాన్ని టిడిపి కార్యకర్తలు అడ్డుకొని బూతులు పలికి దాడి చేశారని, ఇది చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జరిగినట్టు ఆయన పేర్కొన్నారు.చంద్రబాబు పాలనలో రాష్ట్రం కష్టాల పాలయిందని, పోలీసులు కూటమి ప్రభుత్వ బానిసలుగా మారారని విమర్శించారు. ఇటీవల బీసీ నాయకురాలు నియోజకవర్గ ఇన్చార్జ్ దీపికమ్మ ఇంటికి రాత్రి 1 గంటకు పోలీసులు వెళ్లి నోటీసులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. అంబటి మాటల్లో తప్పు లేదని, జగన్ క్రమశిక్షణ నేర్పించాడని, చంద్రబాబు సంపద సృష్టి అని చెప్పి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్నారని, 2029లో జగన్ మళ్లీ సీఎం అయితే పరిస్థితి మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. బీసీ లంతా ఏకతాటిపై చంద్రబాబు తీరుపై ఆందోళన చెందుతామని తెలిపారు.

## బిసివై సోషల్ మీడియా కో-ఆర్డినేటర్‌గా శివకుమార్ యాదవ్ నియామకం

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : అమరావతి: భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) రాష్ట్ర సోషల్ మీడియా కో–ఆర్డినేటర్‌గా శ్రీ శివకుమార్‌ను నియమించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై ఆయనకున్న పట్టు, పార్టీ సిద్ధాంతాలను డిజిటల్ మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయనకున్న నైపుణ్యాన్ని గుర్తించిన బిసివై పార్టీ అధినేత శ్రీ బోడె రామచంద్రయాదవ్ ఈ కీలక బాధ్యతను అప్పగించారు. ఈ నియామకం పట్ల శివకుమార్ సంతోషం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా కో–ఆర్డినేటర్‌గా తనకు బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ అధినేత శ్రీ రామచంద్రయాదవ్ గారికి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అధినేత తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, పార్టీ గళాన్ని సోషల్ మీడియా ద్వారా బలంగా వినిపించడానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. పార్టీ కార్యక్రమాలను, అధినేత సందేశాలను ప్రజలకు మరింత వేగంగా చేరవేస్తానని ఆయన పేర్కొన్నారు.

## ఉచిత కంటి, గుండె వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని పాండురంగ నగర్ లో గల కనక దాసు కళ్యాణ మండపం లో ఆదివారం మణి శరన్ మెమోరియల్ ట్రస్ట్, కనక దాసు సేవ సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి, గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని హిందూపురం మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, మణి శ రన్ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు, రాష్ట్ర బిజెపి నాయకుడు కె.వి చలపతి లు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ శిబిరం నందు అనంతపురం కిమ్స్ సవేరా హాస్పిటల్ డాక్టర్ ఆదిశేషులు వారి సిబ్బంది 160 మందికి ఉచితంగా జి. ఆర్. బి. యస్, బి. పి, ఇ. సి. జి, 2 డి ఎకో పరీక్షలు నిర్వహించారు.ఉచితంగా మందులు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం అధ్యక్షులు ఆంజనేయులు, కార్యదర్శి గంగాధరప్ప, మానవ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు ప్రసాద్, హిందూపురం డివిజన్ చైర్మన్ నందకుమార్, వర్కింగ్ చైర్మన్ దేవాంగం శంకరప్ప, కార్యదర్శి శివన్న, సభ్యులు రమేష్ బాబు, ముని రంగడు, ఆర్టీసీ జగదీష్, బంగారు చంద్ర, బజరంగదళ్ నవీన్, ప్రానేష్, వానర సేన సైన్యం మొదలగు వారు పాల్గొన్నారు.

## మండలం లో నూతన పార్కును ప్రారంభించిన

### టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



గుడిబండ మేజర్ న్యూస్: గుడిబండ మండలం మోరు బాగల్ గ్రామంలో మోహన్ రాజ్ గారి భార్య వత్సలమ్మ జ్ఞాపకార్థం నూతనంగా పార్కును ఏర్పాటు చేయడం జరిగింది. పార్కు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా గుండుమల తిప్పేస్వామి పాల్గొని రిబ్బన్ కట్ చేసి పార్కును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, క్లస్టర్ ఇంచార్జ్ రవికుమార్, మోరుబాగల్ స్థాని క నాయకులు మహిళలు గుడిబండ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భక్తాదులకు అన్న ప్రసాదాలు - మజ్జిగ, త్రాగునీరు పంపిణీ



హిందూపురం మేజర్ న్యూస్:– హిందూపురం నడిబొడ్డున వెలసిన శ్రీ పేట వెంకటరమణస్వామి బ్రహ్మరథోత్సవం ఆదివారం అత్యంత వైభవముగా జరిగింది. స్వామివారిని దర్శనం చేసుకోవడానికి భక్తులు బారులు తీరారు. వేడుకలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా డి.ఎస్.పి కెవి మహేష్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. దర్శనం చేసుకున్న భక్తాదులకు స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలు, వ్యాపార సంస్థలు,దాతలు అన్నప్రసాదాలు, త్రాగునీరు, స్వీట్లు,మజ్జిగ పంపిణీ చేశారు. బాలాజీ సంఘం సేవాసమితి ఆధ్వర్యంలో భక్తాదులకూ అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. రాధా సిల్క్ ఎంపోరియం అధినేత దాసా బదరినాథ్ కుటుంబ సభ్యులు తమ సిల్క్ హౌస్ ముందర భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. అలాగే హిందూపురం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు రాజేంద్రగుప్త, ప్రధాన కార్యదర్శి కిరణ్ ,ట్రెజరర్ ఆదర్శ్ ,మాజీ అధ్యక్షులు కళాహరి,దాస సందేశ్, మాజీ అధ్యక్షులు బిపిఎల్ దాసా గంగాధర్ ,సుంకు శ్రీనివాసమూర్తి తది తర సభ్యులు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. లక్ష్మి క్రియేషన్స్ అధినేత సుభాష్ ఆధ్వర్యంలో తమ సిల్క్ హౌస్ ముందర భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు.రాజ్ మహల్ జ్యువలరీ షాప్ యాజమాని ప్రమథనాథ్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే శ్రీ గురు రెడీమేడ్ షాప్ ముందర కేవీ శ్రీనివాసమూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కట్ట అమర్నాథ్ , కట్ట జయంతి, కట్ట ప్రసన్న భక్తుతులకు స్వీట్లు పంపిణీ చేశారు. శ్రీ సత్య సాయి బాబా సేవా సమితి ఆధ్వర్యంలో సభ్యులు భక్తాదులకు మజ్జిగ పంపిణీ చేశారు.విరివిగా భక్తులకు సేవా కార్యక్రమాలలో ముందున్న దాతలకు పట్టణ ప్రజలు,ప్రజాప్రతినిధులు, అధికారులు ధన్యవాదాలు తెలిపారు.

## పేట వెంకటేశ్వర స్వామి రథోత్సవంలో పాల్గొన్న లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్



హిందూపురం మేజర్ న్యూస్:– స్థానిక పట్టణంలోని శ్రీ పేట వెంకటేశ్వర స్వామి రథోత్సవం ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజక వర్గ ప్రజలు ఎల్లవేళలా సుఖ సంతోషాలు తో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం రథోత్సవం లో పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై అగ్నిప్రమాదం

### తృటిలో తప్పిన ప్రాణనష్టం

చెన్నేకొత్తపల్లి:( మేజర్ న్యూస్): జాతీయ రహదారిపై ఆదివారం మధ్యాహ్నం



భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. బెంగళూరు నుండి మహారాష్ట్రలోని హోసూర్ వైపు వెళ్తున్న ఒక ఖాళీ ట్రక్కులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. ప్రమాదం జరిగిన తీరు: మధ్యాహ్నం సుమారు 3:45 గంటల ప్రాంతంలో ట్రక్కు సికేపల్లి నేషనల్ హైవే మీదుగా వెళ్తుండగా, ఇంజిన్‌లో ఒక్కసారిగా పొగలు వచ్చాయి. చూస్తుండగానే మంటలు ట్రక్కు మొత్తానికి వ్యాపించాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం, షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం సంభవించినట్లు తెలిపారు. వాహనం పాక్షికంగా దెబ్బతిన్నప్పటికీ, డ్రైవర్ క్షేమంగా బయటపడటంతో ఎలాంటి ప్రాణనష్టం లేదా గాయాలు సంభవించలేదు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఖాళీ ట్రక్కు కావడం వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## నగర పాలక సంస్థలో కీ..చక్...!?

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇప్పుడు అదే ప్రశ్న కార్యాలయ వర్గాల్లో దావానలంలా వ్యాపించింది. ఉన్నతమైన స్థాయిలో ఉన్న ఆ అధికారి ఇలా నీచమైన పనులు చేసి దొరికిపోతాదని ఎవరు ఊహించలేదు. అయితే ఎవరూ.. ఆ కీచక్..? ఈ వ్యవహారం ఆలస్యంగా వెలుగు చూసినప్పటికీ.. వచ్చిన పక్కా సమాచారం ఆధారాలతో మరో కథనంలో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.

# అంగరంగ వైభవంగా పట్టాభిరామ స్వామి రథోత్సవం









**స్వామి నామస్మరణంతో మారుమోగిన కళ్యాణదుర్గం పట్టణం**
**పట్టాభిరామ రథోత్సవానికి భారీగా తరలివచ్చిన ప్రజలు**
**అవాంఛనీయ సంఘటన జరగకుండా డీఎస్పీ రవిబాబు గట్టి బందోబస్తు**
**భక్తిశ్రద్ధలతో మమేకమైన పట్టణ ప్రజలు**

**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** ఎన్నడూ లేని విధంగా శ్రీ పట్టాభిరామ స్వామి ఆలయంలో గత వారం నుండి పార్టీలకు కుల మతాలకు అతీతంగా పట్టణ ప్రజలు స్వామివారి సేవలకు నిమగ్నమై, ఎన్నో భజన సత్సంగ కార్యక్రమంలో ఆలయంలో జరుపుకొని, ప్రతినిత్యం పట్టాభి రామస్వామి పురాతన ఆలయంలో భక్తిశ్రద్ధలతో స్వామివారు కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా వేలాదిమంది ప్రజల సమక్షంలో పట్టాభి రామస్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా ఆదివారం ఆలయ కమిటీ చైర్మన్ అవినాష్ చౌదరి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ట్రస్ట్ మెంబర్లు ప్రజలు నిర్వహించారు. రథోత్సవ కార్యక్రమాన్ని కళ్యాణదుర్గం పట్టణంలో ప్రధాన రహదారులలో భక్తాదుల మధ్య కొనసాగింది. స్వామివారి నామస్మరణంతో కళ్యాణదుర్గం పట్టణం మారుమోగింది. పట్టాభిరామ స్వామి ఆలయంలో ఉదయం నుండి వేలాదిమంది భక్తాదులతో కిటకిటలాడింది. స్వామివారికి ఆలయ కమిటీ ప్రధాన అర్చకులు వివిధ రకాల పుష్పగుచ్ఛాలతో అలం కరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వ హించారు. రథోత్సవ కార్య క్రమంలో జైశ్రీ రామ్ జైశ్రీరామ్ అంటూ నినాదాలతో ప్రజలు స్వామివారి రథో త్సవ కార్యక్రమం ముందుకు కొనసాగించారు. ఉదయం నుండి ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం, స్వామి వారి ప్రసాద తదితర కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలో రథోత్సవం సందర్భంగా ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో సాంస్కృతి, సామూహిక ఐక్యతకు ప్రతికగా పట్టణ ప్రజలు నిలిచి, విభిన్న నృత్యాలతో రథోత్సవం కోలాహాటాలతో, భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ఈ రథోత్సవ కార్యక్రమానికి డీఎస్పీ రవిబాబు ట్రాఫిక్ నియంత్రణ, గట్టి భద్రత ఏర్పాటుచేసి రథోత్సవ కార్యక్రమానికి పోలీస్ వ్యవస్థ, ప్రజలతో మమేకమై ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు.






## జనం కోసమే సూర్య

నేటి దినపత్రిక

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116


## రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోంది

**మాజీ మంత్రులకే రక్షణ లేకుంటే సామాన్యుల పరిస్థితి ఏమిటి.**
**-నగర మేయర్ మహమ్మద్ వసీం**



**అనంతపురం, మేజర్ న్యూస్,** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా పాలన కాకుండా రాక్షశ పాలన కొనసాగుతోందని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు. తన క్యాంప్ కార్యాలయంలో ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మాజీ మంత్రి అంబటి రాంబాబు కూటమి ప్రభుత్వ దుర్మార్గాలు,అక్రమ పాలన ఎత్తి చూపుతుంటే ఓర్వలేక కక్ష సాధింపులో భాగంగానే అతనిపై దాడికి యత్నించదాంతోపాటు నివాసానికి నిప్పు పెట్టదాంతోపాటు పోలీసులను అడ్డుపెట్టుకుని అక్రమ అరెస్ట్ చేశారని విమర్శించారు. సీఎం చంద్రబాబు నాయుడు,నారా లోకేష్ ,పవన్ కళ్యాణ్ లు తిరుపతి లడ్డులో జంతువుల కొవ్వు ఉందని ప్రచారం చేశారని అయితే సిబిఐ విచారణ లో జంతు కొవ్వు లేదని వచ్చిందని దానిని కూడా తప్పుదోవ పట్టించేలా కూటమి నేతలు యత్నిస్తున్నారన్నారు. దీనికి నిరసనగా వైసీపీ ఆధ్వర్యంలో కూటమి నేత లకు మంచి సంస్కరం ప్రసాదించమని గుడిలో పూజలు చేశారని ఆ కార్యక్రమంలో పాల్గొని వస్తున్న అంబటి రాంబాబు ను టీడీపీ నేతలు రెచ్చగొట్టి అసభ్యంగా దూషించారని,వారిని తిరిగి దూసిస్తే చంద్రబాబు నాయుడు ని తిట్టారని ప్రచారం చేశారన్నారు. నేను చంద్రబాబు నాయుడు ని మాట్లాడలేదని అంబటి రాంబాబు అన్నారని అయినా లోకేష్ డైరెక్షన్ లో అంబటి రాంబాబు పై దాడి చేశారని ఆయన విమర్శించారు. కేవలం తిరుమల లడ్డు విషయం డివర్షన్ చేయడానికే దాడులు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కూటమి నేతలు రెడ్ బుక్ రాజ్యాంగం నడుపుతున్నారని అందులో భాగంగానే వైసీపీ నేతలు కేతిరెడ్డి పెద్దారెడ్డి,హిందూపురం వేణురెడ్డి, విడుదల రజనీ,జోగి రమేష్ నివాసాలపై దాడులు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 4.0 పాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు. పోలీసులు అంటే నమ్మకమని అయితే పోలీసులు ప్రజలకు రక్షణ కల్పించడం లేదని కూటమి నేత లకు తొత్తులుగా మారిపోయి వారు చెప్పిందే వేదంగా పనిచేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కూటమి నేతలు రెడ్ బుక్ అమలు చేస్తున్నారో వైసీపీ ఆధ్వర్యంలో డిజిటల్ బుక్ లో వారి పేర్లు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో కూటమి నేతలు అవలంబిస్తున్న రాక్షశ పాలనను ప్రజలు గమనిస్తున్నారని తప్పకుండా ప్రజలే తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన హెచ్చరించారు.

# సత్యసాయి మంచినీటి పథకానికి గ్రహణం






**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** అనంతపురం ఉమ్మడి జిల్లా పరిధిలోని వందలాది గ్రామప్రజల దాహార్తి, నీటి అవసరాలు తీరుస్తున్న సత్యసాయి రక్షిత మంచినీటి పథకం నిర్వహణ ప్రభుత్వ తాజా నిర్ణయాలతో కనుమరుగయ్యే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన వ్యక్తపరిచారు. కరువు సీమలో గుక్కెడు నీరు లభించక ఇబ్బందులు పడుతున్న ఉమ్మడి జిల్లా పరిధిలోని ప్రజల ధైన్యస్థితిని తొలగించడానికి భగవాన్ సత్యసాయి బాబా ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లాలోని సుమారు 750 గ్రామాల ప్రజల దాహార్తి, నీటి అవసరాలు తీర్చడానికి 1994 సంవత్సరం లో సుమారు 5 కోట్ల రూపాయల నిధులతో సత్యసాయి రక్షిత మంచినీటి పథకాన్ని చేపట్టడం జరిగింది. సత్యసాయి రక్షిత మంచినీటి పథకం ద్వారా ఉమ్మడి జిల్లాలోని సుమారు 750 గ్రామాలకు నిరంతరం నీటి సరఫరా జరగడానికి సుమారు 750 కిలోమీటర్ల ప్రధాన పైపులైన్లు, 1550 కిలోమీటర్ల మేర బ్రాంచ్ లైన్లు, 268 ఓవర్ హెడ్ ట్యాంకులు, 128 గ్రౌండ్ లెవెల్ ట్యాంకులు, 21 గ్రౌండ్ లెవెల్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు, 40 బూస్టర్ స్టేషన్లో, ఏడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, 13 ఫిల్టర్ బావులు, 250బోర్లు ఏర్పాటు చేయడం జరిగింది, నిరంతరం ఈ పథకం ద్వారా నీటి సరఫరా నిమిత్తం జిల్లా పరిధిలో పీఏబీఆర్ పప్పూరు, చిన్న కోట్ల నుంచి పుట్టపర్తి, పెద్దకోట్ల నుండి కదిరి వరకు నీటిని సరఫరా చేయడానికి ప్రధాన లైన్లు ఏర్పాటు చేయడం జరిగింది. సత్యసాయి చిరకాల వాంఛ అయిన సత్య సాయి రక్షిత మంచి నీటి పథకం నిర్వహణ కొరకు వేలాది మంది ఉద్యోగులను నియమించడం జరిగింది. ఈ పథకం నిర్వహణ భారం నానాటికి పెరిగిపోవడంతో ప్రభుత్వం దృష్టికి తీసుకొని రాగా ప్రభుత్వం కొన్ని ప్రాంతాల్లో ఆర్డబ్ల్యూఎస్ ద్వారా నిర్వహించడం జరుగుతోంది. పలుచోట్ల సత్యసాయి ట్రస్టు ద్వారా నిర్వహించడం జరుగుతుంది. ఈ పథకాన్ని ప్రస్తుతం ప్రభుత్వం పూర్తిగా ఆధీనంలోకి తీసుకొని దానికి ప్రభుత్వ ఉన్నతాధికారులు ప్రయత్నాలు చేపట్టడం జరిగిందని వారి ఆలోచనలు సూచనలు మేరకు ప్రభుత్వం ఈ పథకాన్ని స్వాధీనం చేసుకొనడానికి జీవోలు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ రక్షిత మంచినీటి పథకం ప్రభుత్వ ఆధీనంలోకి వెళ్లిన ప్రజలకు తీవ్ర ఇబ్బందులు గురవుతాయని, అలాగే సంస్థలో విధులు నిర్వహిస్తున్న వేలాది కార్మికులు భవిత అగమ్యగోచరంగా మారే ప్రమాదం ఉందని పలువురు భయాందోళనలు వ్యక్తం చేశారు. ప్రభుత్వం తాజాగా జారీ చేసిన ఆదేశాలు ఉపసంహరించుకోవాలని, ఈ మేరకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని వారు కోరారు.

## ప్రజా సమస్యలు పట్టించుకోని అధికారులు వేటు వేసిన ఎమ్మెల్యే..

**ప్రజలపై అశ్రద్ధ వహిస్తే ఉపేక్షించేది లేదు...**



**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :-** నియోజకవర్గంలో ప్రజలను ఇబ్బంది పెడితే అధికారినైనా ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రజలకు తెలియజేశారు. విద్యుత్ శాఖలో డి ఈ, ఎ ఈ బదిలీ చేయడం జరిగినది. రైతులు ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు అడిగితే ఆఫీసులో తగిన ట్రాన్స్ఫార్మర్స్ ఉన్నప్పటికీ కూడా అలసత్వం వహించి రైతులను ఆఫీసుల చుట్టూ తిప్పుతూ సరిగ్గాపనిచేయడం లేదని,రైతులందరూ కలిసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కి తెలియజేయడం జరిగింది. సురేంద్ర బాబు వెంటనే చర్యలు చేపట్టి వారిని బదిలీ చేయడం జరిగినది. ప్రజా సమస్యలపై అలసత్వం వహిస్తే ఎవరినైనా సహించేది లేదని ప్రజలకు తెలియజేశారు. రైతులందరూ సురేంద్రబాబు ఇంత త్వరగా స్పందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఉపాధ్యాయులకు ఉచిత సేవలు ప్రారంభం

**-ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బికె ముత్యాలప్ప.**




ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ఉచిత సేవలను ప్రారంభించడం ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బి కె ముత్యాలప్ప తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ధర్మవరం జోన్ ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు 2025 – 2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఇన్కమ్ టాక్స్ రిటర్న్స్ ఉచితంగా చేసి ఇవ్వబడునని ఉపాధ్యాయుల పూర్తిగా ఉచితంగా సంఘాలతో నిమిత్తం లేకుండా అందించబడునని తెలిపారు. ధర్మవరం పట్టణంలో, ఎన్జీవో కార్యాలయంలోని పెన్షనర్స్ భవనం నందు ప్రతిరోజు సాయంత్రం 5 గంటల నుండి 8 గంటల వరకు ఈ సదుపాయం నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు,స్టేట్ కౌన్సిలర్ వాసు కుమార్,జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు సి. శంకర్ నారాయణ, హేమంత్ కుమార్,ధర్మవరం మండల ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య,అధ్యక్షులు శివానంద, గౌరవ అధ్యక్షులు బయన్న,జిల్లా కార్యవర్గ సభ్యులు బాలయ్య, పట్టణ అధ్యక్షులు గోపి, అంజి నాయక్, సి కె పల్లి మండల అధ్యక్షులు రామకృష్ణ, రామగిరి మండలం అధ్యక్షులు కె రామాంజినేయులు జిల్లా టెక్నికల్ కమిటీ సభ్యులు జగదీశ్, అన్నం చంద్ర, పెద్ద ఓబిలేసు, సీనియర్ నాయకులు నాగప్ప, సంజీవప్ప, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీనగర్ చౌడేశ్వరి దేవి పల్లకి సేవ

**- అధ్యక్షులు అన్నశీ మల్లికార్జున నేత**





**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలోని గాంధీ నగర్ గల శ్రీ చౌడేశ్వరి ఆలయంలో శ్రీ చౌడేశ్వరి దేవి పల్లకి సేవ మహోత్సవ వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా అర్చకులు విజయ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని పౌర్ణమి పల్లకి సేవ దాతలు వేల్పుల శ్రీనివాసులు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు అన్నశీ మల్లికార్జున ఉపాధ్యక్షులు కోశాధికారి మాదన లక్ష్మీనారాయణ సహకోశాధికారి పూజారి గజేంద్ర, కృష్ణ, పోలా నారాయణస్వామి, ఈశ్వరయ్య, రంగం ఆది, పబ్బతి సుధాకర్, గోపాల్, రాఘవేంద్ర, బాలరాజు, బాంధవులు పాల్గొన్నారు.

# దళిత నాయకుడిపై దాడిని ఖండిస్తూ నిరసన

**- దళిత ఎమ్మెల్యేలు స్పందించాలి**
**-- బొంది మడుగుల రమేష్ హత్య పై బియస్పీ సాకే వినయ్ కుమార్ డిమాండ్**



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** దళితులపై దాడిని నిరసనస్తూ ఆదివారం భోజన సమాజ్ వాజ్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. కర్నూలు జిల్లా బొంది మడుగుల గ్రామంలో సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకుడిపై జరిగిన అమానుష దాడిని ఖండిస్తూ ప్రజాసంఘ నాయకులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు.ట్రాక్టర్‌తో గుద్ది, రాడ్లతో దాడి చేసిన ఈ ఘటన దళితులపై జరుగుతున్న దాడులకు పరాకాష్టగా మారిందని నిరసనకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడికి పాల్పడిన నిందితులను వెంటనే గుర్తించి, నాన్–బైలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ సాకే వినయ్ మాట్లాడుతూ, సామాజిక న్యాయం కోసం పోరాడే వ్యక్తులపై ఇటువంటి అమానుష దాడులు జరగడం రాష్ట్రంలో నాశనానికి నిదర్శనమని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఎంతో కాలం గడిచినా, దళితులపై ఎన్ని దాడులు జరిగినా హోం మంత్రి దళితుడైనా ఇప్పటివరకు స్పందించకపోవడం బాధాకరమని తీవ్రంగా విమర్శించారు. ఈ ఘటనలో పాల్గొన్న నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కేసులు నమోదు చేసి ఉరిశిక్ష విధించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో ఉన్న దళిత ఎమ్మెల్యేలు ఈ ఘటనపై స్పందించాలని కోరారు. చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేశగల్ల వెంకటేష్ కేశగాల్ల ప్రదీప్ ప్రభాస్ నరసింహ, శేఖర్ కామిరెడ్డిపల్లి ఆనంద్ ధర్మవరం డివిజన్ యసి జన సంఘం ఇన్చార్జ్ సంఘాల శీను, రాజేష్ కిషోర్, రాముడు రామాంజనేయులు పాల్గొన్నారు.

# తాడిమర్రిలో ఘోర రోడ్డు ప్రమాదం

**కారు-బైక్ ఢీకొని 13 ఏళ్ల బాలుడు మృతి**



తాడిమర్రి మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో చోటుచేసుకున్న ఒక విషాదకర రోడ్డు ప్రమాదంలో 13 ఏళ్ల బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. కారు మరియు ద్విచక్ర వాహనం బలంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది పోలీసులు మరియు స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం.. తాడిమర్రి గ్రామానికి చెందిన డ్రైవర్ రామకృష్ణ కుమారుడు ఓం సాయి మహేష్ (13) తన బంధువు (రామకృష్ణ మేనల్లుడు) ఆకాశ్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై బయటకు వెళ్లారు. కాశిరెడ్డి నాయన నిత్య అన్నదాన క్షేత్రం సమీపం నుండి వారు తిరిగి ఇంటికి వస్తుండగా, ఎదురుగా తాడిమర్రి నుండి పెదకోట్ల వైపు వెళ్తున్న కారు వీరి బైక్‌ను బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు వెంటనే వారిని మెరుగైన వైద్యం కోసం ఆర్డీటీ ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఓం సాయి మహేష్ పరిస్థితి విషమించి మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మరో యువకుడు ఆకాశ్ ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు.ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలను విచారణ అనంతరం వెల్లడిస్తామని వారు తెలిపారు.

# ఘనంగా డాక్టర్ మాధవి పదవి విరమణ వేడుక



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ డాక్టర్ మాధవి పదవి విరమణ కార్యక్రమ వేడుకలు ప్రభుత్వ ఆసుపత్రి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ తిపేంద్ర నాయక్ ఆధ్వర్యంలో వారు ఆసుపత్రికి చేసిన సేవలను గుర్తి కొనియాడారు. ముఖ్యఅతిథిగా అనంతపురం డి సి హెచ్ ఎస్ డేవిడ్ రాజు, శ్రీ సత్య సాయి జిల్లా డిసిహెచ్ఎస్ మధుసూదన్ పాల్గొన్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ పట్టణంలోని రోగుల వద్ద మనం చేసే సేవలు దైవ సేవతో సమానమని తెలిపారు. ప్రజలు భగవంతుని తర్వాత వైద్యుని దేవునితో సమానంగా చూస్తారని తెలిపారు. ఇటువంటి వృత్తి మనకు రావడం అదృష్టంగా భావించాలని తెలిపారు. డాక్టర్ మాధవి మాట్లాడుతూ నా సర్వీస్ లో కార్యాలయ ఉద్యోగులకు, సిబ్బందికి నా సహాయ సహకారాలు అందించానని, అందరి సహాయ సహకారంతోనే నా వృత్తికి పూర్తి న్యాయం చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం డాక్టర్ మాధవిని వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డులో కల్తి నెయ్యి వాడలేదని చార్జ్ షీట్‌లో స్పష్టం

**సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప వ్యాఖ్య**



**అమరాపురం మేజర్ న్యూస్ :** తిరుపతి లడ్డు ప్రసాదంలో జంతువులు కొవ్వు కలిసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి నేతలు చేసిన అసత్యమని కోర్టుకు సమర్పించిన చార్జీ షీట్ లో స్పష్టం చేయడం జరిగిందని నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప వ్యాఖ్యానించారు. దీనికి గాను మండల కేంద్రంలోని స్థానిక శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో కలియుగ దైవం శ్రీ వెంటేశ్వర స్వామి వారు – కూటమి నేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ మండల కన్వీనర్ తిలక్నాద్ మరియు సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలకప్ప నేతృత్వంలో స్థానిక వైకాపా నాయకులతో కలిసి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యక పూజలు నిర్వహించారు. వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు టీటీడీ ప్రసాదం లో బాబు చేసింది ఘోరం అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని ఏ ఒక్కటి అమలు చేయలేదని స్పష్టం చేశారు. సిబిఐ పూర్తి వివరణ తీసుకొని సుప్రీంకోర్టు నివేదితను సమర్పిస్తే నివేదిక పూర్తిగా వివరించి ఇది అసత్యమని సుప్రీంకోర్టు చివాట్లు పెట్టిందని ఈరలక్కప్ప తెలియజేశారు. ఇప్పటికైనా కూటమి నేతలు జగన్మోహన్ రెడ్డి ఒకటికి రెండు సార్లు బాగా ఆలోచించి విమర్శించాలని ఆయన పేర్కొన్నారు. వెంకటేశ్వర స్వామికి పూజ చేయించేసి అనంతరం బాబు చేసినటువంటి కుట్ర కుతంత్రాలను కరపత్రాలకు ముద్రించి కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్పీపీ మండల కన్వీనర్ త్రిలోక్నాథ్, ఎంపీపీ ఈరన్న, సర్పంచులు సదానంద గౌడ్, నాగవేణి జితేంద్ర, ఎంపీటీసీ నారాయణ గౌడ్, మాజీ డైరెక్టర్ వీరకేశప్ప, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు శివన్న, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి నారాయణప్ప, జిల్లా ఎస్సీ సెల్ కమిటీ సభ్యులు బీడీ నరసింహ, మాజీ సర్పంచ్ ప్రసాద్, నాయకులు జె కే నర్సింమూర్తి ఆటో తిప్పయ్య, రంజిత్, యోగేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కంటి వెలుగును ప్రసాదించడమే మా ధ్యేయం

**- యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు శీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పేద ప్రజల కంటి వెలుగును ప్రసాదించడమే మా ధ్యేయమని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు శీలా నాగేంద్ర కార్యదర్శి జయరాం, కోశాధికారి వెంకట నాగార్జున తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉచిత ఐఓఎల్ కంటి వైద్య శిబిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరం యువర్స్ ఫౌండేషన్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ శ్రీ సత్యసాయి జిల్లా, నేత్ర జ్యోతి కంటి ఆసుపత్రి బెంగళూరు వారి ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా శీలం సావిత్రమ్మ, శీలం శ్రీరాములు, వీరి కుమారుడు శీలం జయప్రకాష్, కోడలు శీలం రమ్య నాగిని వారి కుటుంబ సభ్యులు వ్యవహరించడం జరిగిందని తెలిపారు. అనంతరం దాతలను ఘనంగా సన్మానించారు. ఈ శిబిరంలో 79మంది కంటి రోగులు రాగా అందులో 41మంది ఆపరేషన్ కు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపు చైర్మన్, సహకార దర్శి రమేష్ బాబు, వై కే శ్రీనివాసులు, చాంద్ బాషా, రామాంజనేయులు, రామచంద్ర గుప్తా, ఓవి ప్రసాద్, కృష్ణమూర్తి, రిటైర్డ్ ఆర్మీ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర బడ్జెట్ పై బీజేవైఎం నాయకులు హర్షం



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ కేవలం ఆదాయ వ్యయాల చిట్టా కాదు అని ఇది 2047 నాటికి భారతదేశాన్ని ప్రపంచ అగ్రరాజ్యంగా నిలబెట్టే 'వికసిత భారత్' మహాద్భుత రాజ్యాంగం అని బీజేవైఎం సోషల్ మీడియా స్టేట్ కు కన్వీనర్ పృధ్వి నాథ్ రెడ్డి అన్నారు. తాడిపత్రి పట్టణంలోని ఆదివారం తన కార్యాలయంలో బడ్జెట్ విశేషాలను వివరిస్తూ కేంద్ర ప్రభుత్వంపై ప్రశంసల వర్షం కురిపించారు. రైతు సంక్షేమం నుంచి మధ్యతరగతికి ఉపశమనం వరకు, మహిళలు, యువతకు సాధికారత కల్పించడం నుంచి స్టార్టప్ లకు ప్రోత్సాహం వరకు, మౌలిక సదుపాయాలు కల్పన నుండి పెట్టుబడులను ప్రోత్సహించడం వరకు, ఈ బడ్జెట్ దేశంలోని ప్రతి ఒక్కరిని, వారి కలను సాకారం చేసే దిశగా సాగింది అన్నారు. అలాగే సబ్బండ వర్గాల ఆశల పల్లకిగా నిలిచిన ఈ బడ్జెట్, విపక్షాల నోళ్లు మూయించి దేశ ప్రజల మనసు గెలిచింది" అని అభివర్ణించారు.

## బీసీవై పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గా డాక రాజు



భారత చైతన్య యువజన పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్చార్జిగా బెడుదూరి డాకరాజు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా బీసీవై పార్టీ ప్రధాన కార్యాలయం నుండి పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ ఇన్చార్జిల జాబితా ను విడుదల చేశారు. ఈ జాబితాలో మరోసారి డాక రాజు కు నియోజకవర్గ ఇన్చార్జిగా అవకాశం కల్పించడంతో బీసీవై పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ కు డాక రాజు కృతజ్ఞతలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీవై పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని ఆయన తెలిపారు. ప్రజలకు ఎప్పటికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

## పోరాటాల ద్వారా గిరిజన హక్కులను కాపాడుకుంటాం

### చర్చా వేదికలో గిరిజన సంఘాల నాయకులు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** పోరాటాల ద్వారా గిరిజనుల హక్కులను కాపాడుకుంటామని గిరిజన సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఆదివారం నగరంలో ఎన్జీవో కార్యాలయంలో గిరిజన ప్రజా సంక్షేమ సంఘం (జిపిఎస్ఎస్)రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు వి.గోవింద నాయక్ అధ్యక్షతన చర్చావేదిక నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిపిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గర్మా మల్లికార్జున నాయక్ హాజరై మాట్లాడుతూ స్వాతంత్ర భారతదేశంలో గిరిజన హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని, రాష్ట్రంలో గిరిజనులకు అండగా ఉండాల్సినటువంటి ప్రభుత్వం గిరిజన వర్గాలకు మైదాన ప్రాంత గిరిజనులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడంలో పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆయన ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. పెరిగిన గిరిజన జనాభాకు అనుగుణంగా గిరిజనులు రిజర్వేషన్ శాతం 6 నుండి 12 శాతాన్ని పెంచాలని, ఆయా ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఎస్సీ ఎస్టీ బ్యాక్ లక్ పోస్టులను భర్తీ చేయాలని, గిరిజన తండాలలో గ్రామాలలో ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ఆయా గ్రామాలకు, తండాలకు, మౌలిక సౌకర్యాలు కల్పించాలని భవిష్యత్తులో గిరిజన వర్గాలు గిరిజనులు సంఘటితమై గిరిజన హక్కుల కోసం ప్రతి గిరిజనుడు ఉద్యమం చేయాలని ఆయన చర్చా వేదికలో చర్చించారు గిరిజనులకు అన్యాయం చేస్తే సహించేది లేదని వారు మాట్లాడారు. ఈ చర్చా వేదిక కార్యక్రమంలో జి పి ఎస్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్ నాయక్, ఆంధ్రప్రదేశ్ ఎరుకుల ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాకే చిరంజీవి, గిరిజన ప్రజా సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డి. నారాయణస్వామి నాయక్, ఎరుకల శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి మంత్రి సుదర్శన్, గిరిజన ప్రజా సంక్షేమ సంఘం లీగల్ అడ్వైజర్ రాష్ట్ర అధ్యక్షుడు లాయర్ సురేష్ నాయక్, ఏకలవ్య ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వై. వెంకటరామయ్య మాజీ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ నేరమెట్ల ఎల్లన్న, రాజు చిల్డ్రన్ పార్క్ వాకర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చీర్ల లింగం నాయుడు, సింగనమల నియోజకవర్గపు అధ్యక్షులు ఎం.భాస్కర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆంజనేయస్వామి రథోత్సవం

### ప్రత్యేక పూజలో ఆంధ్ర, కర్ణాటక ఎమ్మెల్యేలు.

**కుందుర్పి(మేజర్ న్యూస్)** మండల పరిధిలోని అపిలేపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన బొప్పళ్ళకుంట ఆంజనేయస్వామి రథోత్సవ కార్యక్రమంలో ఆంధ్ర,కర్ణాటక ఎమ్మెల్యేలు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా జరిగే రథోత్సవ కార్యక్రమంలో స్థానిక గ్రామసర్పంచ్,గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు కళ్యాణదుర్గం శాసనసభ్యులు సురేందర్ బాబు,కర్ణాటక రాష్ట్రం పవగడ శాసనసభ్యులు వెంకటేశులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం మున్సిపల్ చైర్ పర్సన్ తలారి గౌతమి,స్థానిక గ్రామ సర్పంచ్ హసీనాబీ అతావులతోపాటు గ్రామపెద్దలు కర్తనపర్తి రామాంజనేయులు,చలపతి జయచంద్ర,వీరంజినేయులుమఠం భీమప్ప,డీలర్ ఓబులేసు ,విరుపాక్షి, రామిరెడ్డి,ఈరన్న,మర్రిస్వామి గ్రామ ప్రజలు,వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.







## ఎమ్మార్పీఎస్ఎస్ రమేష్ హత్య నిందితులను శిక్షించాలి

### అనంతలో అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల కొవ్వొత్తులతో నిరసన

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో దళిత సంఘాల నాయకులపై ముఖ్యంగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన నాయకులు పై అగ్రకులాల దాడులను హత్యలను తీవ్రంగా ఖండిస్తూ ఆదివారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నాయకులు కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గం బొందిమడుగుల గ్రామానికి చెందిన టీఎం రమేష్ అనే నాయకున్ని అత్యంత దారుణంగా ట్రాక్టర్ తో గుద్దించి రాడ్లు,రాళ్లతో, తలపై ముఖంపై దాడి చేసి హత్య చేయడం పిరికి పంది చర్య అన్నారు. ఇలాంటి చర్యలను మానవతావాదులు అందరూ ఖండించాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ హత్యను చేసిన నిందితులను వెంటనే ఉరితీయాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు . బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని రూ. 50 లక్షల రూపాయల ప్రభుత్వం ఎక్స్గ్రేషియా చెల్లించాలని కుటుంబంలో ఉద్యోగం ఇవ్వాలని దళిత సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీల ప్రజల కోసం పనిచేసే ఉద్యమ నాయకులకు గన్ లైసెన్స్ ఇవ్వాలని. ప్రభుత్వమే భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, నేరమెట్ల ఎల్లన్న ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, అక్కులప్ప ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు, మందల రమేష్ ఎల్ఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, బాణాసి శీన ఎమ్మార్పీఎస్ యువజన నాయకులు, ఎల్ఐసి రామాంజనేయులు ఎంఎస్పీఎస్ నాయకులు, మీనుగా రామాంజి, సాకే గంగన్న, రామచంద్ర,ఎస్సీ ఎస్టీ ఫోరం నాయకులు రామకృష్ణ, చార్లెస్, రాము,మురళి, తదితరులు పాల్గొన్నారు.



## విధి పట్ల మక్కువ ఉంటే విజయం వరిస్తుందని రాజ్ కుమార్ మరోసారి నిరూపించారు.

**పుట్టపర్తి క్రైమ్ అక్షరమాలిక**




"నిబద్ధతతో కూడిన పనితీరు ఎప్పుడూ గుర్తింపును తెచ్చిపెడుతుంది. దానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలిచారు శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన కానిస్టేబుల్ ఎం రాజ్ కుమార్ ." పుట్టపర్తిలో నవంబర్ నెలలో అత్యంత వైభవంగా జరిగిన బాబా శతాబ్ది ఉత్సవాల వేళ.. లక్షలాది మంది భక్తుల మధ్య శాంతిభద్రతలను పర్యవేక్షించడం ఒక సవాలు. ఈ క్రమంలో కోర్టు మానిటరింగ్ వింగ్లో విధులు నిర్వర్తించిన రాజ్ కుమార్, తన అంకితభావంతో అందరి దృష్టిని ఆకర్షించారు. రాజ్ కుమార్ పనితీరును గుర్తించిన జిల్లా ఎస్పీ సతీశ్ కుమార్, ఆయన్ను ప్రత్యేకంగా అభినందిస్తూ ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఉన్నతాధికారి చేతుల మీదుగా ఈ గౌరవం దక్కడం ఆ విభాగానికే గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా కానిస్టేబుల్ రాజకుమార్ మాట్లాడుతూ.. "ఎస్పీ నుంచి ప్రశంసాపత్రం అందుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఈ గుర్తింపు నాలో బాధ్యతను, రెట్టింపు ఉత్సాహాన్ని నింపింది. భవిష్యత్తులో మరింత నిబద్ధతతో పనిచేస్తాను" అని ఆనందం వ్యక్తం చేశారు.

## మజ్జిగ పంపిణీ కార్యక్రమం

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో పప్పూరు అశ్వత్థంలో తిరునాళ్ల సందర్భంగా భక్తులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కేంద్రాన్ని తాడిపత్రి సీఐ శివ గంగాధర రెడ్డి ఘనంగా ప్రారంభింపజేయడం జరిగినది. ఈ సందర్భంగా సీఐ మన సేవా సంస్థ గతంలో చేపట్టిన మరియు నిరంతరం కొనసాగిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను హృదయపూర్వకంగా అభినందిస్తూ ప్రశంసించడమైనది. ప్రజాసేవే పరమావధిగా, సమాజ హితమే లక్ష్యంగా మన సంస్థ చేస్తున్న ఈ సేవలకు ఇలాంటి ప్రోత్సాహం మనకు మరింత ఉత్తేజాన్ని కలిగిస్తుంది. ఈ శుభసందర్భంలో మన సేవా సంస్థకు విలువైన సమయాన్ని కేటాయించి, ప్రోత్సాహకరమైన మాటలతో మమ్మల్ని ఆదరించిన తాడిపత్రిరూరల్ సీఐ శివ గంగాధర రెడ్డి కి ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ తరఫున హృదయపూర్వక ధన్యవాదములు మరియు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ గౌరవ సలహాదారు శ్రీరంగయ్య, ప్రధాన కార్యదర్శి రామేశ్వర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నార బోయినశంకర్ , ఉపాధ్యక్షుడు కరుణాకర్ పాల్గొన్నారు.



# కేంద్ర ఆర్థిక బడ్జెట్ వికసిత భారత్ బడ్జెట్

**కొనియాడిన బిజెపి నాయకులు ఎ.రమేశ్ రెడ్డి**

**హిందూపురం మేజర్ న్యూస్:** కేంద్ర ఆర్థిక బడ్జెట్ 2026-27ను 'వికసిత భారత్ బడ్జెట్'గా పేర్కొని బిజెపి రాష్ట్ర నాయకుడు ఎ. రమేశ్ రెడ్డి శనివారం కొనియాడారు. ఈ బడ్జెట్ ను ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు దేశ ప్రజల తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎన్‌డీఏ ప్రభుత్వ హయాంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో తొమ్మిదోసారి బడ్జెట్ పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన మంత్రి సీతారామన్ ప్రపంచంలో అరుదైన రికార్డు సాధించారని ఆయన పేర్కొన్నారు. ఈ బడ్జెట్ దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తుందని, ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ అమరావతి అభివృద్ధికి ఏడీబీ నిధుల ద్వారా రూ.1,128.19 కోట్లు, ఐబీఆర్‌డీ నిధుల ద్వారా రూ.432.09 కోట్లు కేటాయించడం జరిగిందని చెప్పారు. ఏపీలో గ్రామీణ రహదారులకు రూ.500.99 కోట్లు, పట్టణ తాగునీరు, మురుగునీటి పారుదల కు రూ.800 కోట్లు, ప్రకృతి వ్యవసాయానికి రూ.150.32 కోట్లు, రహదారులు, వంతెనల పునర్నిర్మాణానికి ?350 కోట్లు కేటాయించారని ఆయన తెలిపారు. అదనంగా, ముంబై-పూణే, పూణే-హైదరాబాద్, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై, చెన్నై-బెంగళూరు, ఢిల్లీ-వారణాసి, వారణాసి-సిలిగురి మధ్య ఏడు హై-స్పీడ్ రైలు కారిడార్లు ఏర్పాటు చేయడం, ఇండస్ట్రియల్ కారిడార్లు, ఎడ్యుకేషనల్ కారిడార్లు పెంచడం ద్వారా క్వాలిటీ ఉద్యోగాలు సృష్టించాలనే లక్ష్యం ఉందని పేర్కొన్నారు. ఐటీ, డేటా రంగాలకు ప్రోత్సాహం, ఎంఎస్ఎంఈ లకు రూ.10,000 కోట్లు కేటాయించడం వంటి అంశాలు ఉన్నాయని, 'సబ్కా సాత్ సబ్కా వికాస్' లక్ష్యంతో ఈ బడ్జెట్ రూపొందించబడిందని ఆయన అన్నారు. దేశ ప్రజలు ఈ బడ్జెట్‌ను ఆహ్వానిస్తూ, ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని అందరూ ఆదరిస్తున్నారని, వికసిత భారత్ బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు.



కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర అన్యాయం

**- ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వి.ఎం రవిశంకర్**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వి ఎం రవిశంకర్ ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో మొత్తం కేంద్ర బడ్జెట్ రూ. 53 లక్షల కోట్ల రూపాయలు కాగా,సాంఘిక సంక్షేమానికి కేవలం రూ. 62 వేల కోట్లు కేటాయింపుల్లో ఎస్సీ ఎస్టీలకు కేటాయింపుల పై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీల సంపూర్ణ అభివృద్ధికి మొత్తం బడ్జెట్లో 22 శాతం మేరకు 11. 6 లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయింపులు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. గత ఆరు సంవత్సరాల నుంచి జనాభా ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీలకు బడ్జెట్ కేటాయింపులు జరపాలని ఢిల్లీలోని కేంద్ర మంత్రులను, పార్లమెంట్ సభ్యులను కలిసి అసోసియేషన్ ఆధ్వర్యంలో విన్నవించామని ఆయన తెలిపారు. ఈ అంశాన్ని పార్లమెంట్లో సభ్యులు లేవనెత్తాలని ఆయన కోరారు.

# చలో సేవా ఘడ్ గోడపత్రిక విడుదల



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** బంజారాల చెంత పవిత్ర స్థలమైన సేవ ఘడ్ లో నిర్వహించే బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి, శ్రీ శ్రీ జగదాంబ మాత పదవ వార్షికోత్సవ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున బంజారాలో తల్లి రావాలని సేవాలాల్ మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కోరారు. ఆదివారం మండల కేంద్రంలో వీటికి సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు,13.14.15. తేదీలలో సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి, శ్రీ శ్రీ జగదాంబ మాత పదవ వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో బంజారాల చేత భగవత్ స్వరూపిడిగా, అవతార పురుషుడిగా, సామాజిక క్రాంతి వీరుడిగా పూజలందు కుంటున్న సంతు సేవాలాల్ మహారాజ్ జన్మదిన వేడుకలను గత 25 సంవత్సరాలుగా సేవా ఘడ్ లో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతోందని, ఈ కార్యక్రమానికి స్థానిక దూరప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున బంజారా లు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జగదాంబ దేవత పదవ వార్షికోత్సవ మహోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంత్ సేవాలాల్ మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ కార్యవర్గ సభ్యులు ఠాగూర్ నాయక్, బాలాజీ నాయక్, పీరు నాయక్, బంజారా సేవా సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తిరుమల సేవే నాయక్, శివమణి భాయ్, పద్మాబాయి, శాంతమ్మ భాయ్, బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**వైద్య ఆరోగ్యశాఖ లో పనిచేస్తున్న క్లాస్ 4 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి**

**రాష్ట్ర అధ్యక్షులు రామాంజనప్ప**

**అనంతపురం, మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న క్లాస్ 4 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ క్లాస్ 4 ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామాంజనప్ప డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా క్లాస్ ఫోర్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని పిలుపునిచ్చారు. వారికి అందించాల్సిన పదోన్నతులను వెంటనే అందించాలని కోరారు. వారి సమస్యలపై ఎనలేని పోరాటం చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దన్న ఉపాధ్యక్షులు సురేష కుళ్లాయప్ప జాయింట్ సెక్రెటరీ మంజులాదేవి ఉమామహేశ్వర ఆర్గనైజింగ్ సెక్రెటరీ శివరాజు అనంతదాస్ కోశాధికారి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారాన్ని ప్రశ్నించిన అంబటిని హత మారుస్తారా ?

**కూటమి ప్రభుత్వంపై వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్ర మండిపాటు**

**అనంతలో వైసిపి యువజన విభాగం ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆందోళన**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** తిరుమల లడ్డు కల్తీ వ్యవహారంలో సిట్ నివేదికను కూటమి నాయకులు వక్రీకరిస్తూ.. ఫ్లెక్సీలు వేయడాన్ని.. ప్రశ్నించిన మాజీ మంత్రి అంబటి రాంబాబు పై కూటమి నాయకులు దాడి చేసి హ తమరుస్తారా ? అని వైఎస్ఆర్‌సీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ మండిపడ్డారు. మాజీ మంత్రి అంబటి రాంబాబుపై టీడీపీ గూండాల హత్యాయత్నాన్ని నిరసిస్తూ ఆదివారం వైఎస్ఆర్‌సీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో నగరంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సాకే చంద్రశేఖర్ మాట్లాడుతూ తిరుమల లడ్డూ విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించేలా కూటమి నాయకులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సీబీఐ సిట్ పేర్కొన్న వాస్తవాలను వక్రీకరిస్తూ ఫ్లెక్సీలు వేశారని, ఇదే విషయాన్ని అంబటి రాంబాబు ప్రశ్నిస్తే ఆయన్ను హతమార్చాలని చూశారన్నారు. ముందుగానే కట్టెలు, రాడ్లను పెట్టుకుని దాడి చేశారని తెలిపారు. ఈ సమయంలో అక్కడ తనను దూషించిన వారిపై అంబటి రాంబాబు ఆగ్రహంతో కొన్ని వ్యాఖ్యలు చేశారని, ఆ తర్వాత క్షమాపణ కూడా చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అంబటిపై దాడి చేస్తుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో అంబటి రాంబాబు బలమైన కాపు నేత అని, ప్రజల పక్షాన నిలుస్తూ నిత్యం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటారన్నారు. అలాంటి నాయకుడిని అంతం చేయడానికి అంతా ప్లాన్ ప్రకారమే దాడి జరిగిందని చెప్పారు. దాడులను అడ్డుకోవాల్సిన పోలీసులే టీడీపీ నాయకులకు రక్షణగా నిలిచారని తెలిపారు. వైఎస్ జగన్‌ను, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ప్రజల నుంచి దూరం చేయాలన్న ఆలోచనతోనే ఇదంతా జరుగుతోందన్నారు. ఇలాంటి ఘటనలు ఎన్ని జరిగినా వెనకడుగు వేసేది లేదని, ప్రజలకు వాస్తవాలు ఏమిటో తెలియజేస్తామన్నారు. అంబటి రాంబాబుపై హత్యాయత్నం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి రాజేష్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, నగర అధ్యక్షుడు సతీష్, ముస్లిం మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాదర్, యువజన విభాగం నగర ఉపాధ్యక్షులు వినీత్, ఉదయ్, నగర ప్రధాన కార్యదర్శులు మైను, బ్రహ్మానందరెడ్డి, నగర కార్యదర్శులు హర్ష, నాగార్జున, మసూద్, వేణుగోపాల్, ప్రసన్న, నగేష్, యువజన విభాగం కమిటీ సభ్యులు రాంభూపాల్‌రెడ్డి, రెడ్డి షాహిద్, మణికంఠ, రోహిత్, నాయకులు హరి, కోడూరు రాము, ఆర్యవర్ధన్, జిల్లా కమిటీ సభ్యుడు సోహెల్, సాయి తదితరులు పాల్గొన్నారు.



# రూ. 10వేలు ఆర్థిక సాయం



**ముదిగుబ్బ,మేజర్ న్యూస్ :** ముదిగుబ్బ పాతూరు కు చెందిన అన్నమనేని సత్యనారాయణ గత ఆరు సంవత్సరాల నుండి కిడ్నీల వ్యాధితో బాధపడుతూ దయా లసిస్ చేసుకుంటున్నారు. తరుణంలో ముదిగుబ్బ గ్రామానికి చెందిన వైసీపీ మండల ఉపాధ్యక్షులు, మీ సేవా చంద్ర రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## అంబటి రాంబాబు వ్యాఖ్యలను ఖండించిన చైర్మన్ లక్ష్మీనారాయణ.

**మడకశిర, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వైఎస్ఆర్పిపి మాజీమంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచమే రాష్ట్రం వైపు చూసేలా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు. ప్రధాని మోదీ సహా ప్రపంచ స్థాయి నేతలకు చంద్రబాబు ఒక ఆదర్శం అని రాష్ట్రంలో మళ్ళీ బూతుల సంస్కృతిని తెరపైకి తెస్తున్న వైసీపీ నేత అబంటి రాంబాబు రాజకీయాన్ని కలుషితం చేస్తూ మాట్లాడుతున్నారన్నారన్నారు. గతంలో అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు కుటుంబాన్ని అంబటి రాంబాబు అవమానించారన్నారు. నేడు అంబటి ఒక ఆంబోతులా ప్రవర్తిస్తూ చంద్రబాబుపై దుర్భాషలాడుతున్నారని, అంబటి రాంబాబు ను వైయస్సార్సీపి పార్టీ నుండి వెంటనే బహిష్కరించాలన్నారు. రాజకీయాలు వదిలి ఇంట్లో మసాజ్‌లు చేయించుకోవడం అంబటికి ఉత్తమం అని ఆయన తెలియజేశారు. వైసీపీ నాయకుల ఇలాంటి ప్రవర్తన చూసి రాష్ట్ర ప్రజలు గత ఎన్నికల్లో 11 సీట్ల కు పరిమితం చేసిన ఇంకా వైసీపీ నాయకులకు బుద్ధి, ప్రవర్తన మార్చుకోలేదని,. ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తు లో వైయస్సార్సీపి పార్టీ నామ రూపాలు లేకుండా పోతుందని ఆయన తెలిపారు.

# ఘనంగా శివపార్వతుల కళ్యాణం



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ముదిగుబ్బ మండలకేంద్రంలో ఉన్న శ్రీ పార్వస్వతిక లింగేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం భక్తుల నడుమ ఘనంగా నిర్వహించబడింది. వేద మంత్రోచ్ఛారణల మధ్య, ఆచార సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించిన ఈ కళ్యాణ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ పుణ్య కార్యక్రమంలో గురు స్వాములు కృష్ణా నాయక్, బొగ్గు రాజశేఖర్, నారాయణ స్వామి, సుదర్శన్ పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉత్సవ విగ్రహాల దాత లక్ష్మణదాసు కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక సేవలు అందించారు. అలాగే శివమాల ధారులు, బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు సోమల ప్రకాష్ నాయుడు, పసుపులేటి వెంకటేష్‌తో పాటు ముదిగుబ్బ మండలానికి చెందిన గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, శివపార్వతుల కళ్యాణ దర్శనం శుభ ఫలితాలు కలుగజేస్తుందని పండితులు తెలిపారు.

## ముస్లిం మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేస్తాం.. జనసేన ఇంచార్జ్ భైరవ ప్రసాద్



**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం కదిరి నియోజకవర్గ ఇన్చార్జి భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పలువురు పింఛన్లు, ఇళ్ల పట్టాలు, రేషన్ కార్డులు, స్థానికంగా నీటి సమస్యల గురించి తెలియజేశారు. భైరవ ప్రసాద్ మాట్లాడుతూ మీకు పార్టీ అండగా ఉంటుంది అని, మీ సమస్యలను నేను, మా పార్టీ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని, అలాగే కూటమి ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముస్లిం మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేస్తారని, అలాగే గతంలో 2019 లో జరిగిన సాధారణ ఎన్నికల్లో 3 ఎంపీ సీట్లు ఇచ్చిన ఘనత ఒక్క జనసేనపార్టీ కే చెందుతుందని, మా పార్టీ మూల సిద్ధాంతాల్లోనే మతాలను గౌరవించే విధానం ఉందని కాబట్టి ఈ మంచి ప్రభుత్వానికి మీ అండదండలు అందించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పిస్తామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చలపతి, నల్లచెరువు మండల కన్వీనర్ సాకే రవికు మార్ ,చిన్నపరెడ్డి ,ఇర్ఫాన్ ,ఫయాజ్ ,రాజేంద్రప్రసాద్ ,గంగరాజు, గులాం అహమ్మద్, షకీన, షబానా, దిల్షాద్, మున్ని, షాహిన, షమీం, రెహనా, బేగంబి , మెహతా, ఫర్హాన, ఆయేషా, సాహిక్ , నజీమా ,నసీమా, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి అంబటి రాంబాబు పై కేసు నమోదు

**కొత్తచెరువు మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండలం పరిధిలోని పోలీస్ స్టేషన్ లో మాజీ మంత్రి అంబటి రాంబాబు పై తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మంత్రి వైసిపి నాయకుడు అంబటి రాంబాబు నిన్నటి దినం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్ర బాబు నాయుడు గారి పైన చేసిన అనుచిత వ్యాఖ్యలు బూతులు మరియు రాష్ట్ర ప్రజలను భయభ్రాంతులను గురి చేసే విధంగా బెదిరించడం మరియు కార్యకర్తల మనోభావాలు దెబ్బతింటున్నాయి అనే విషయంలో మండల టీడీపీ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు, వలిపి శ్రీనివాసులు,అడపాల రామకృష్ణ లు ఈరోజు స్టేషన్ కి రాబడి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అంబటి రాంబాబు పైన కేసు నమోదు చేయడం జరిగిందని కొత్తచెరువు సిఐ మారుతి శంకర్ తెలిపారు



## అంబటి రాంబాబు అనుచిత వ్యాఖ్యలు మానుకో

**బిజెపి నాయకుడు, సింగల్ విండో డైరెక్టర్ చంద్రశేఖర్.**

**మడకశిర, మేజర్ న్యూస్ :** రాజకీయాల్లో విమర్శలు ప్రతివిమర్శలు సహజం, కానీ మాజీ మంత్రి అంబటి రాంబాబు 4సార్లు ముఖ్యమంత్రి గా 4సార్లు బాధ్యత యుతమైన ప్రతిపక్ష నాయకుడిగా తెలుగు రాష్ట్రాల్లో బాధ్యత పదవులు నిర్వహించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఉద్దేశించి అంబటి రాంబాబు ఉపయోగించిన భాష అత్యంత హేయమైనదిగా ఆయన పేర్కొన్నారు. ఒక బాధ్యతాయుతమైన పదవిలో పనిచేసిన వ్యక్తి ఇలాంటి "బూతు పురాణం" అందుకోవడం దారుణమన్నారు.అంబటి రాంబాబు వాడిన పదజాలం కేవలం రాజకీయ విమర్శ మాత్రమే కాదు, అది వ్యక్తిగత దూషణ మరియు అసభ్యతతో, సంస్కారహీనమైన భాషతో కూడుకున్నదన్నారు. ప్రజల మధ్య విద్వేషాలను ప్రేరేపించేలా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా అసభ్య పదజాలంతో మాట్లాడటం చట్టరీత్యా నేరమన్నారు. సమాజంలో ఇలాంటి ధోరణిని అరికట్టాలంటే, ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు..రాజకీయ నాయకులు మాట్లాడే ప్రతి మాట సమాజంపై ప్రభావం చూపుతుంది. అని అధికారంలో ఉన్నా లేకపోయినా, భాషలో హుందాతనం పాటించడం కనీస ధర్మమన్నారు. అంబటి రాంబాబు మాట్లాడిన మాటల వలన ఈరోజు గుంటూరులో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయని,.కావున ఇలాంటి హేయమైన పదజాలాన్ని ఏ పార్టీ నాయకుడైనా కానీ ఉపయోగించకూడదన్నారు. ప్రజలు రాజకీయ పార్టీల భవిష్యత్తుని నిర్ణయిస్తారని అలాకానిపక్షంలో ప్రస్తుతం మీ రాజకీయ పార్టీకి ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పినా కూడా నీకు బుద్ధి రాలేదని ఇకనైనా ఉదాత్తంగా వ్యవహరించాలని రాంబాబు లాంటి నాయకులందరికీ ఈ సందర్భంగా ఆయన హితోపు పలికారు.



## ధర్మవరం రాష్ట్ర అండర్ 14 క్రికెట్‌కి ఎంపికైన పురం విద్యార్థి...

**హిందూపురం మేజర్ న్యూస్:-** పట్టణం లోని శ్రీ చైతన్య పాఠశాల లో 8 వ తరగతి చదువుచున్న కే. రోహిత్ ఆంధ్రప్రదేశ్ కి సంబంధించి అండర్ 14 బి టీమ్ కు ఎంపిక అయినాడు.రోహిత్ చిన్నప్పటి క్రికెట్ లో మక్కువ చూపడం తో వారి తండ్రి బాలాజీ రెడ్డి అతనికి ప్రత్యేక శిక్షణ ఇప్పించడం జరిగింది.వీరి కుటుంబం కే బసవనపల్లి లో వ్యవసాయం కుటుంబం ఇతని తల్లి దీప గృహిణి. త్వరలో తమిళనాడు లో జరుగు సౌత్ జోన్ టోర్నమెంట్ లో ఆడుతాడు ఇతను మంచి స్పిన్ బౌలర్ ,ఈ సందర్భంగా ఏజీఎం సుబ్బారెడ్డి అభినందనలు తెలుపుతూ భవిష్యత్ లో రాష్ట్రము, దేశం గర్వించదగ్గ స్థాయి కి ఎదుగాలని తెలిపారు., ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఏవో ప్రభాకర్ రెడ్డి, డీన్ నాగరాజు అభినందనలు తెలిపినవారిలో ఉన్నారు.



## పేట వెంకట రమణ స్వామి రథోత్సవంలో పాల్గొన్న పరిగి వేణుగోపాలరావు



**హిందూపురం మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని శ్రీ పేట వెంకట రమణ స్వామి రథోత్సవం లో ఆదివారం హైకోర్టు అడ్వకేట్, బిజెపి నాయకులు, దివ్య ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్టు అధినేత పరిగి వేణుగోపాల్ రావు పాల్గొనడం జరిగింది. సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని ప్రజలు ఎల్లవేళలా సుఖ సంతోషాలు గా ఉండాలని దేవుణ్ణి ప్రార్థించారు. అనంతరం ఆ దేవ దేవుని రథోత్సవం లో పాల్గొన్నారు.

## రైతులకు ఉపయోగపడని కేంద్ర బడ్జెట్

**రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సి.మల్లికార్జున**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతుల ఆదాయం పెంపుకు గాని వ్యవసాయ అభివృద్ధికి రైతుల అప్పుల రద్దు గాని రైతులు పండించిన పంటలకు మద్దతు ధరగాని ఏమాత్రం దోహదపడలేదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సి. మల్లికార్జున ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. రూ.5347 లక్షల కోట్లు అంచనా వ్యాయంతో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో దేశానికి ఆహారాన్ని అందిస్తున్న వ్యవసాయ రంగాలకు నామమాత్రం నిధులు కేటాయించడం జరిగిందని.. 60 శాతం నిరసిస్తున్న గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూడా తక్కువ నిధులు కేటాయించడం జరిగిందని గ్రామీణ సీమలు వ్యవసాయ అభివృద్ధి చెందకుండా దేశ ఆర్థిక అభివృద్ధి ఎలా ముందుకు పోతుందన్నారు. ఈ రెండింటికీ నిధులు పెంచడానికి పునరాలోచించాలని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడానికి ధరలో స్థిరీకరణ నిధులకు ఏమాత్రం ఉపయోగపడని విధంగా బడ్జెట్లో నిధులు పెంచలేదని కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు అప్పులను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం ఆత్మహత్యలు చేసుకుంటున్నా వ్యవసాయ భారమై నష్టపోతున్న రైతాంగ లబ్ధి చేకూర్చే నిర్ణయాలు తీసుకోలేదని విమర్శించారు.



## టీటీడీలో కల్తీ నెయ్యి పాపం వైసిపిదే

**ప్రకాష్ రెడ్డి అబద్దాలు చెబుతూ ప్రజలను మభ్యపెడుతున్నారు**

**టిడిపి మండల కన్వీనర్ పంపుకొండప్ప, మండల ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు**

**రాప్తాడు మేజర్ న్యూస్:** తిరుపతి లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి పాపం వైఎస్ఆర్సిపి నాయకులదేనని టిడిపి మండల కన్వీనర్ పంపుకొండప్ప, మండల ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు, మరూరు సహకార సొసైటీ అధ్యక్షులు గోనుగుంట్ల గోపాల్ ఆరోపించారు. ఆదివారం టిడిపి నాయకులు రాప్తాడు లోని స్థానిక లక్ష్మీ వెంకటేశ్వర స్వామి (పండమేటి రాయుడు) ఆలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి లడ్డు ప్రసాదంలో నెయ్యి లో కల్తీ జరగలేదని రాప్తాడు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి, వైయస్సార్సీపి నాయకులతో కలిసి శనివారం స్థానిక లక్ష్మీ వెంకటేశ్వర స్వామి (పండమేటి రాయుడు) ఆలయంలో కొబ్బరికాయలు కొట్టడం, నిరసన తెలపడం సిగ్గుచేటన్నారు. సిట్ విచారణలో నెయ్యి కల్తీ జరిగిందని 60 లక్షల లీటర్లలో రూ. 250 కోట్ల వరకు స్వామివారి సొమ్మును వైసిపి నాయకులు దోసేసారని తేలిందన్నారు. తిరుపతి లడ్డులో కల్తీ నెయ్యి కలిపిన వైఎస్ఆర్సిపి నాయకులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని కోరారు. టీటీడీలో కల్తీ నెయ్యి జరగలేదని వైకాపా నాయకులు సిబిఐ కోర్టు తేల్చిందని అబద్దాలు చెబుతూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. తిరుపతి లడ్డులో కల్తీ నెయ్యి కలిసిందనేది రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వైపే ఆ దేవదేవుడు వెంకటేశ్వరస్వామి ఉన్నాడని అలిపిరిలో బాంబు దాడిలో బయటపడడం అది వెంకటేశ్వర స్వామి కటాక్షమే అన్నారు రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు అవసరం ఉందనే అలిపిరి ఘటనలో స్వామి ఆయనను రక్షించారన్నారు . ఆ స్వామి విషయంలో జోక్యం చేసుకున్న వారు కొంతమంది గాలిలో కలిసిపోయారని వైకాపా నాయకులకు ఆ దేవుడు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు కార్యక్రమంలో సర్పంచ్ సాకే తిరుపాలు, మాజీ మండల కన్వీనర్ సాకే నారాయణస్వామి, టిడిపి నాయకులు బీరప్ప, లక్ష్మీనారాయణ, డిష్ వెంకటరాముడు, శ్రీనివాసరెడ్డి,ఎస్సీ సెల్ ముత్యాలు గంగాధర తదితరులు పాల్గొన్నారు.



## బడ్జెట్ 2026--27 సాధారణ బడ్జెట్ కాదు.. 'వికసిత భారత్' బడ్జెట్

**మండల అధ్యక్షులు దేవర రామమోహన్**

**తాడిమర్రి మేజర్ న్యూస్ ;-** బడ్జెట్ 2026--27 దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రూపొందించిన వికసిత భారత్ బడ్జెట్ అని మండల అధ్యక్షులు దేవర రామమోహన్ కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ గసమర్థ నాయకత్వంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదవసారి దేశ బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ప్రపంచంలోనే అరుదైన రికార్డులు సృష్టించారని తెలిపారు. ఈ ఘనత సాధించిన నిర్మలా సీతారామన్ కి భారతదేశ ప్రజల తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ బడ్జెట్ దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా రూపుదిద్దుకుందని, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఆయన పేర్కొన్నారు. అమరావతి రాజధాని అభివృద్ధి కోసం ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఐఏడీబీ) నిధుల ద్వారా రూ.1,128.19 వేల కోట్లను కేటాయించటం చారిత్రక నిర్ణయమని అన్నారు. అలాగే అమరావతి పట్టణ అభివృద్ధి కోసం ఐబీఆర్డీ (ఐడీ=ఆ) నిధుల కింద రూ.432.09 కోట్లను కేటాయించడం రాష్ట్రానికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు. గ్రామీణ మౌలిక వసతుల బలోపేతంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రహదారుల అభివృద్ధికి రూ.500.99 కోట్లు కేటాయించడం జరిగిందని, పట్టణ ప్రాంతాల్లో తాగునీరు, మురుగునీటి పారుదల నిర్వహణకు రూ.800 కోట్లు మంజూరు చేయడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన అన్నారు. అలాగే ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రూ.150.32 కోట్లు కేటాయించడం రైతులకు వరంగా మారుతుందని చెప్పారు. రాష్ట్రంలో రహదారులు, వంతెనల పునర్నిర్మాణానికి రూ.350 కోట్లు కేటాయించడం ద్వారా రవాణా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, అభివృద్ధికి వేగం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు.. ఐటీ, డేటా రంగాలను వికసిత భారత్ దిశగా ముందుకు తీసుకెళ్లేలా బడ్జెట్ కేటాయింపులు చేయడం అభినందనీయమని అన్నారు.ముఖ్యంగా ఎంఎస్ఎంఈ రంగాన్ని బలోపేతం చేసి 'ఎంఎస్ఎంఈ ఛాంపియన్ల'ను సృష్టించేందుకు ప్రత్యేకంగా రూ.10,000 కోట్ల బడ్జెట్ కేటాయించడం ద్వారా చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతం లభిస్తుందని తెలిపారు.ఇలా చెప్పుకుంటూ పోతే అనేక గొప్ప, ప్రజాహిత అంశాలు ఈ బడ్జెట్‌లో ఉన్నాయని, దేశ ప్రజలంతా ఈ బడ్జెట్‌ను హర్షాతిరేకాలతో స్వాగతిస్తున్నారని అన్నారు. ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు అన్ని రాష్ట్రాల్లో ప్రజలు విశేషంగా మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా దేశ ప్రజల తరపున వికసిత భారత్ బడ్జెట్ను ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారికి, కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ గారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా కోడి రంగనాథ స్వామి రథోత్సవం......

**అన్నదాన కార్యక్రమాలు చేపట్టిన టిడిపి నాయకులు...**

**లేపాక్షి మేజర్ న్యూస్ :-** మండల పరిధిలోగల శనివారం గ్రామంలో వెలిసిన కోడి రంగనాథ స్వామి రథోత్సవం వైభవంగా నిర్వహించారు , ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు ఉదయం నుంచి ఉపవాస దీక్షలతో మొక్కుబడులను చెల్లించుకున్నారు , ఆ తర్వాత ఆలయంలోని ఉత్సవ విగ్రహాలను రథోత్సవం పై అధిరోహించి సిరివరం పురవీధుల గుండా రథోత్సవం కొనసాగింది.ఈ కార్యక్రమానికి హిందూపురం టిడిపి సీనియర్ నాయకులు నాగరాజు, రాష్ట్ర టూరిజం డైరెక్టర్ జయప్ప, జిల్లా అధికార ప్రతినిధి ఆనంద్ కుమార్ , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కిష్టప్ప , మారుతి ప్రసాద్, అనిల్ కుమార్, బాబావాలి తదితర నాయకులు పాల్గొన్నారు.



## పిఆర్సి కమిషన్ ను నియమించడంలో ప్రభుత్వం అలసత్వం వీడాలి






### తక్షణమే ఐఆర్ ప్రకటించాలి

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రభుత్వం ఇప్పటివరకు పిఆర్సి కమీషన్ను నియమించకపోవడం దారుణమని ఏపీటీఎఫ్ ( 257 ) రాష్ట్ర కార్యదర్శి గౌని పాతిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని పెన్నోహోబిలంలో ఏపీటీఎఫ్ (257) ఉరవకొండ జోన్ సమావేశం నిర్వహించగా వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమాఖ్య జిల్లా అధ్యక్షులు కె నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని మోహన్ రెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 2023 డీఎస్సీ వారికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. పెండింగ్లో ఉన్న నాలుగు డిఏలు, 2022 నుంచి పెండింగ్ లో ఉన్న సరెండర్ లీవ్ బిల్లులు తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ ఉద్యోగులకు డిఏ అరియర్స్ చెల్లింపుల్లో ఉన్న అసమానతలను తొలగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ 1938లో జిల్లా గౌరవ అధ్యక్షులుగా పనిచేసిన కె.టి రంగ ప్రసాద్ ఈ సంఘం (ఏపీటీఎఫ్ 257) యొక్క ఆశయాలు, విధి విధానాలు, సేవా కార్యక్రమాలు, ప్రజాస్వామ్య విధానాలు నచ్చి సంఘంలో చేరి, సభ్యత్వం స్వీకరించడానికి ఉపాధ్యాయ ప్రతినిధులు స్వాగతించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి బిసి ఓబన్న, రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాసులు, ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్, బొమ్మనహాల్, బెలుగుప్ప, గుంతకల్లు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ లోకేష్, వై భువనేశ్వర్ చౌదరి, వై విజయ్ కుమార్ యాదవ్, ఎస్ ధనుంజయ, సాకే మునిస్వామి, నజీర్ అహ్మద్, వన్నూరు స్వామి, దేవ శికామణి, రాము, చంద్రశేఖర్, జిల్లా ఆడిట్ కన్వీనర్ వి ఈశ్వరయ్య, జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు బందారు నారాయణస్వామి, ఆర్ శ్రీనివాసులు, విశ్రాంత ఉపాధ్యాయులు తమన్న, వివిధ మండలాల ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

### ఏపీటీఎఫ్ (257) జిల్లా కార్యదర్శి బిసి ఓబన్న, రాష్ట్ర కౌన్సిలర్ ఎం శ్రీనివాసులు




ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో రాజీలేని పోరాటం చేస్తామని కొత్తగా ఎంపికైన ఏపీటీఎఫ్(257) జిల్లా కార్యదర్శి బి.సి ఓబన్న, రాష్ట్ర కౌన్సిలర్ ఎం శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని పెన్నహోబిలంలో జరిగిన జోన్ సమావేశంలో ఏపీటీఎఫ్ (257) జిల్లా కార్యదర్శి బిసి ఓబన్న, ఎం చంద్రశేఖర్ ను ఉపాధ్యాయులతో కలిసి సంఘం రాష్ట్ర ప్రతినిధులు ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బిసి ఓబన్న, రాష్ట్ర కౌన్సిలర్ ఎం. శ్రీనివాసులు మాట్లాడుతూ ఉరవకొండ ప్రాంతంలోని ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శిస్తోందని వాపోయారు. ప్రభుత్వం ఇప్పటికైనా పెండింగ్ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జి పాతిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్, జిల్లా అధ్యక్షుడు కె నరేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి మోహన్ రెడ్డి, ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్లు, గుంతకల్లు, బొమ్మన హాల్, బెలుగుప్ప మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## ప్రతి నెల టీబీ వ్యాధి బాధితులకు పౌష్టికాహారం

**90మంది బాధితులకు పౌష్టికాహార కిట్లు అందజేసిన ఇన్ఫినిటీ ట్రస్ట్**

**ట్రస్ట్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపిన టీబీ వ్యాధి బాధితులు**

**రోగిని ఆదుకోవడం ఇన్ఫినిటీ ట్రస్ట్ బాధ్యత - బద్దే నాయక్**

కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : మానవసేవే మాధవసేవ అనే పదానికి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సేవలే నిదర్శనమని చెప్పుకోవచ్చు, ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడంతో ప్రజల మన్ననలను పొందిన ఇన్ఫినిటీ చారిటబుల్ చైర్మన్ బద్దె నాయక్ రోగులకు సామాజిక సేవలు అందించడమే పరమావధిగా పనిచేస్తున్న ట్రస్ట్ గత నెల నుండి దాదాపుగా 97మందిని టీబీ బాధితులకు ప్రతి నెల పౌష్టిక ఆహారం కిట్లు అందించి, సేవకు ట్రస్ట్ మరో అడుగు ముందుకు వేసిందని పట్టణ ప్రజలు కొనియాడుతున్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో 70మందికి ఇన్ఫినిటీ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ఆధ్వర్యంలో పౌష్టిక ఆహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ మాట్లాడుతూ ప్రతి నెల టీబీ బాధితులకు పౌష్టిక ఆహార కిట్లు పంపిణీ చేయడం, రోగులకు అండగా నిలబడమే ట్రస్ట్ యొక్క ముఖ్య ఉద్దేశమని చైర్మన్ పేర్కొన్నారు. గత నెలలో 97 మందికి పౌష్టిక ఆహార కిట్లను పంపిణీ చేయగా, అందులో ఏడు మందికి టీబీ బాధితులు రోగానికి దూరం కావడం ట్రస్ట్ సేవలకు సంతృప్తి కలిగిందని చైర్మన్ పేర్కొన్నారు. ఇలా రాబోయే నాలుగు నెలలు ప్రతి నెల ఒకటవ తేదీ పౌష్టిక ఆహార కిట్లను పంపిణీ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పట్టణంలో క్షయ వ్యాధి ని నిర్మూలించేందుకు కేవలం మందులు మాత్రమే కాకుండా బలమైన ఆహారం ఇవ్వడమే కీలకమని గుర్తించి 97 మంది బాధితులకు అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వీరితో పాటు 12మంది హెచ్ఐవి వ్యాధిగ్రస్తులను కూడా పౌష్టికాహారం అందిస్తున్నట్లు చైర్మన్ తెలియపరిచారు. అనంతరం ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ అందించిన సేవలకు ఏడు మంది టీబీ బాధితులు వ్యాధి నుండి నయం కావడంతో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు హర్ష, సత్యనారాయణ, శివకుమార్, ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, తదితరులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.










## నిర్మాణంలో నాణ్యత శూన్యం

**హాస్టల్ నిర్మాణంలో ఘోర నిర్లక్ష్యం -- పట్టించుకోని అధికారులు -- ఆందోళన చెందుతున్న ప్రజలు -- పునాదుల నుంచి నాసిరకము పనులు**

కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లో మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఎస్సీ హాస్టల్ భవనం నిర్మాణం పునాదుల నుంచే నాసిరకం పనులు ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కనేకల్ లో గతంలో ఉన్న ఎస్సీ హాస్టల్ను పూర్తిగా కూల్చి వేసి, అదే స్థలంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నూతన ఎస్సీ హాస్టల్ నిర్మాణ పనులను చేపట్టింది. అయితే హాస్టల్ నిర్మాణ ప్రారంభ దశ నుంచే నాణ్యత ప్రమాణాలను పూర్తిగా విస్మరిస్తూ నాసిరకం పనులు జరుగుతున్నాయని స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ పనుల్లో ముఖ్యంగా పునాదుల నుంచే నాణ్యత లేని సామగ్రిని ఉపయోగిస్తూ నాణ్యత లేని సిమెంట్ ఇటుకలతో నిర్మిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాంక్రీట్ మిశ్రమంలో సరైన నిష్పత్తులు పాటించకపోవడం, తక్కువ నాణ్యత గల సిమెంట్ వినియోగించడం వల్ల భవిష్యత్తులో ఈ హాస్టల్ భద్రతపై తీవ్ర సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కాంట్రాక్టర్లు తమ లాభాపేక్ష హాస్టల్ నిర్మాణాన్ని తప్పుదోవ పట్టిస్తూ, ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కనేకల్ పట్టణానికి ప్రధాన రహదారిపై, అందరికీ కనబడే ప్రాంతంలోనే ఈ స్థాయిలో నాసిరకం నిర్మాణం జరుగుతుంటే, పల్లెటూర్లలో నిర్మిస్తున్న ప్రభుత్వ భవనాల పరిస్థితి ఏ విధంగా ఉంటుందోనని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా, విద్యార్థుల సంక్షేమం కోసం కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ఈ హాస్టల్పై అధికారుల పర్యవేక్షణ పూర్తిగా లోపించిందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, ఉన్నతాధికారులు నిర్మాణ స్థలాన్ని పరిశీలించకపోవడం వల్లే కాంట్రాక్టర్ల చేతివాటం ప్రదర్శనకు అవకాశం కలిగిందని స్థానికులు అంటున్నారు. ఇలాంటి నిర్లక్ష్యం కొనసాగితే, భవిష్యత్తులో విద్యార్థుల ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ఎస్సీ హాస్టల్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పూర్తిగా పరిశీలించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నాణ్యత లేని నిర్మాణ పనులు చేపడుతున్న పనులను తక్షణమే నిలిపివేసి నాణ్యత ప్రమాణాల ప్రకారం భవన నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ ప్రతిష్ఠను కాపాడేందుకు, ఎస్సీ విద్యార్థులకు భద్రమైన వసతి కల్పించేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న టీడీపీ



**వైసీపీ నేతలకు వర్తించే చట్టాలు.. టీడీపీ నాయకులకు వర్తించవా.?**

**ప్రజలకు సమాధానం చెప్పలేక అల్లర్లు సృష్టిస్తున్న టీడీపీ**

**శ్రీవారి లడ్డూలో కల్తీ లేదని తేలితే.. సంతోషించకుండా నిందలు వేస్తారా.?**

**రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి రాష్ట్రపతి పాలన విధించాలి.**

**అంబటి రాంబాబుపై దాడిని ఖండిస్తున్నాం..**

**సనాతన ధర్మాన్ని హిందూ సంప్రదాయాలను మంటగలుపుతున్న చంద్రబాబు, పవన్**

**వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్**

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు, టీడీపీ నాయకులు విడతల వారీగా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, ప్రజలకు సమాధానం చెప్పలేక రాష్ట్రంలో అల్లర్లు సృష్టించి ప్రజలను మభ్యపెడుతున్నారని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టేందుకు అనేక హామీలు ఇచ్చి అధికారం వచ్చాక ఇచ్చిన హామీలు మరిచి ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ పై తప్పుడు ప్రచారం చేయడమే కాకుండా.. వైసీపీ నేతలపై అక్రమ కేసులు బనాయిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి లడ్డులో కల్తీ జరిగింది అంటూ స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ప్రెస్ మీట్ లు పెట్టి మరి లడ్డులో కల్తీ జరిగిందంటూ రాష్ట్ర ప్రజలను కాకుండా కోట్లాదిమంది వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడడం జరిగిందన్నారు. ఒకరేమో పంది కొవ్వు కలిసిందంటూ.. మరొకరేమో జంతువుల కొవ్వు వాడారంటూ ఇష్టం వచ్చినట్లు ఒక్కోరు ఒక్కో విధంగా హిందూ భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడడం జరిగిందన్నారు. ఇప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూలు కల్తీ లేదు అని సీబీఐ బృందం నివేదికలో తేలితే.. దాన్ని సంతోషించకుండా మళ్లీ నిందలు వేస్తారా అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నాయకులను రెచ్చగొట్టే విధంగా ఫ్లెక్సీలు వేసి ఇబ్బందులు కలిగిస్తే.. వాటిని మీరే స్వయంగా తీసివేయాలని తెలిపితే మళ్ళీ మా నాయకులపై దాడులు చేశారా అంటూ విరుచుకుపడ్డారు. వైసిపి మాజీమంత్రి అంబటి రాంబాబు తన నియోజవర్గంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని మీరే 24 గంటలలో తొలగించండి అంటూ బహిరంగంగా చెప్పి వెళ్ళారు.. అంబటి రాంబాబు ఎలాగైనా ఇదే రూట్లో వస్తాడు అతనిపై దాడి చేద్దాం అనే ధోరణి లోనే టిడిపి నాయకులు కార్యకర్తలు రోడ్లపైకి చేరి అంబటి రాంబాబుపై దాడి చేసి, దుసురు ప్రవర్తన చేయడం జరిగిందన్నారు. మాజీ మంత్రి తనపై దాడి జరుగుతుంది అన్న సందర్భంలోనే చంద్రబాబు నాయుడుని బూతులు తిట్టడం జరిగిందని, అయినా మళ్లీ కొద్దిసేపటికి స్వయంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి అలా మాట్లాడి వుండాల్సి కాదని క్షమాపణలు చెప్పడం జరిగిందన్నారు. నేను చంద్రబాబును కావాలని తిట్టడం జరగలేదని.. టిడిపి నాయకులు నాపై దసురు ప్రవర్తన చేయడం వల్లనే చంద్రబాబు నాయుడుని తిట్టడం జరిగిందని విలేకరుల సమావేశంగా తెలియజేశారని తెలిపారు. గతంలో టీడీపీ నాయకులు దురుసు ప్రవర్తన చేస్తే అప్పుడు ఏమయ్యారు.. జగన్మోహన్ రెడ్డిని ఆయన కుటుంబాన్ని తిట్టిన ఏ ఒక్కరైనా క్షమాపణలు చెప్పారా అని బీసీ రమేష్ గౌడ్ తెలిపారు. రాష్ట్రంలో వైసీపీ నాయకులకు మాత్రమే చట్టాలు వర్తిస్తాయా.. టీడీపీ నాయకులకు వర్తించవని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ లపై అనేక దాడులు జరిగితే ఏ ఒక్కరు స్పందించకుండా.. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది అంటూ లోకేష్ అనడం ఏంటని ప్రశ్నించారు. కాపు సామాజిక వర్గానికి చెందిన నాయకులను టిడిపి నేతలు టార్గెట్ చేశారని, గతంలో వంగవీటి రంగా ను చంపడం జరిగిందని, మొన్న ముద్రగడ పద్మనాభం పై.. ఈరోజు మాజీ మంత్రి అంబటి రాంబాబును ఇలా చేయడం తగదన్నారు. రాష్ట్రంలో కాపు నేతగా ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కాపు నేతలపై దాడులు జరుగుతున్న మౌనం ఎందుకు పాటిస్తున్నారో అర్థంకాని విషయం అన్నారు. చంద్రబాబు పాలనలో పోలీసు వ్యవస్థకు మాయని మచ్చగా ఏర్పడుతుందని.. అది గమనించి పోలీసు వ్యవస్థ రాష్ట్రంలో మంచిగా నడుచుకోవాలని తెలియజేశారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతిలు గమనించి తగిన చర్యలు తీసుకోవాలని వైసీపీ తరఫున కోరుతున్నామన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా రాష్ట్రంలోని ప్రజలను మోసం చేస్తుందని, ప్రజలకు ఉపయోగపడే విధంగా పాలన కొనసాగించాలని తెలియజేశారు. కులాల మతాల పేరుతో రాజకీయాలు చేయడం ఇప్పటికైనా మానుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, టిడిపి నేతలకు ఆ వెంకటేశ్వర స్వామి మంచి బుద్ధి ప్రసాదించాలని దేవున్ని ప్రార్థిస్తున్నానని వైసిపి రాష్ట్ర కార్యదర్శి, బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్ వేడుకున్నారు.

## సినీహాస్యనటులు బ్రహ్మానందం కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన జనసేన మండల అధ్యక్షులు చక్రవర్తి ( చక్రి)...



హిందూపురం రూరల్ మేజర్ న్యూస్: హాస్యనటులు బ్రహ్మానందం పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన హిందూపురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు చక్రవర్తి ( చక్రి) ఈ సందర్భంగా బ్రహ్మానందం చక్రవర్తి నీ అభినందించారు. ఈ సందర్భంగా చక్రవర్తి మాట్లాడుతూ బ్రహ్మానందం భారత చిత్ర పరిశ్రమలోనే గొప్ప హాస్య నటుల్లో ఒకరనీ ఇండియాలో రిచెస్ట్ కమెడియన్ ఆయనకు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని వివిధ భాషలలో 1250కి పైగా సినిమాలలో నటించి 2010 లో గిన్నిస్ రికార్డుల్లో నిలిచారన్నారు. ఉత్తమ హాస్య నటుడిగా ఐదు నంది పురస్కారాలు, ఒక ఫిల్మ్ ఫేర్ పురస్కారం, ఆరు సినీ మా అవార్డులు, మూడు సైమా పురస్కారాలు అందుకున్నారనీ ఆయన పేర్కొన్నారు.

## చిగతూర్పి గ్రామం మల్లేష్ గౌడ్ సింగేపల్లి పాత లింగేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజా



గుడిబండ మేజర్ న్యూస్: గుడిబండ మండలం సింగేపల్లి గ్రామంలో వెలసిన పాత లింగేశ్వర స్వామి కి చిగతూర్పి గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మల్లేష్ కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు పాత లింగేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజ ,ఆకు పూజ ,పూలమాల అలంకరణ, పండ్లు ,తీర్థ ప్రసాదం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజ నిర్వహించారు మహా మంగళహారతి తీస్తా ప్రసాదం ఈ కార్యక్రమంలో పూజారులు గ్రామ పెద్దలు ,మల్లేష్ గౌడ్ కుటుంబ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి నిధులు రాబట్టడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వైఫల్యం

**- కేంద్ర బడ్జెట్ లో వెనుకబడిన ప్రాంతాలకు**

**వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత మండిపాటు**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : మాది డబల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకునే ముఖ్యమంత్రి చంద్రబాబు.. కేంద్రం బడ్జెట్లో రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టుకోవడంలో వైఫల్యం చెందారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వెనుకబడిన ప్రాంతాలకు అన్యాయం జరిగిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. పేరు గొప్ప--ఊరు దిబ్బ అన్నట్లు బడ్జెట్ ఉందన్నారు. ఇప్పటికే రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారని, ఆ అప్పులే చాలన్నట్లు చంద్రబాబు వ్యవహారశైలి ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టుకు గతంకన్నా నిధులు తగ్గించి రూ.3 వేల కోట్లుకు కుదించారని, ఇలా అయితే ప్రాజెక్ట్ ఎప్పుడు పూర్తవుతుందన్నారు. ఇప్పటికే ప్రాజెక్ట్ ఎత్తును 41.15 మీటర్లకు కుదించారని గుర్తు చేశారు. ఇక ఉపాధి హామీ పథకం నిధుల్లోనూ కోత పెట్టారని పేర్కొన్నారు. కొత్తగా తెచ్చిన జీరాంజీ చట్టం వల్ల రాష్ట్రంపై పెద్ద ఎత్తున భారం పడుతుందని, కనీసం ఈశాన్య రాష్ట్రాలకు ఇస్తున్న వెసులుబాటును కూడా ఏపీకి తెచ్చుకోలేకపోతున్నారని మండిపడ్డారు. రాష్ట్రానికి నిధులు రాబట్టుకోవడంతో టీడీపీ, బీజేపీ, జనసేన విఫలం అయ్యాయని పేర్కొన్నారు. ఢిల్లీకి వెళ్లి కేసులు మాఫీ చేయించుకోవడం, అప్పులు తెచ్చుకోవడంలో పెట్టిన శ్రద్ధ రాష్ట్ర ప్రయోజనాల కోసం చంద్రబాబు పెట్టి ఉంటే బాగుండేదని తెలిపారు.

# కన్నుల పండువగా బొబ్బిళ్ళ కుంట రథోత్సవం

**మారుమోగిన ఆంజనేయ నామం.**

**మొక్కుబడులు తీర్చుకున్న వేలాది మంది భక్తులు.**





కుందుర్పి(మేజర్ న్యూస్) మండల పరిధిలోని ఆపిలే పల్లి పల్లిలో బొబ్బిళ్ళకుంట ఆంజనేయస్వామి రథోత్సవం ఆదివారం రాత్రి కన్నుల పండుగ జరిగింది.ప్రతి సంవత్సరం ఆనవాయితీగా మాఘ శుద్ధ పౌర్ణమి రోజున జరిగే బొబ్బులకుంట ఆంజనేయస్వామి రథోత్సవం ఆదివారంరాత్రి ఘనంగా నిర్వహించారు. ఆంజనేయ స్వామి వ్రతం ముందు రకంగా హోమం గణపతి పూజ కార్యక్రమాలు నిర్వహించి గోవిందా గోవిందా అంటూ ఆంజనేయ నామంతో రథాన్ని లాగారు. స్థానిక బస్టాండ్ నుండి రామాలయం మీదుగా ఆంజనేయస్వామి దేవాలయం వరకు రదాన్ని లాగినా భక్తులు పండ్లు, ఫలహారాలు,మిరియాలు రథోత్సవం పై విసిరి వారి మొక్కుబదులు తీర్చికొన్నారు. కోరిన కోరికలు తీర్చే అంజన్న రథోత్సవం సందర్భంగా ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా గ్రామ ప్రధాన వీధులతోపాటు రామాలయం ఆంజనేయ స్వామి దేవాలయాలకు మిరమిడ్లు గొలిపే విద్యుత్ కాంతులతో ఏర్పాటు చేయక రంగురంగుల పూలతో స్వామివారిని అందంగా అలంకరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం సీఐ నీలకంటేశ్వర కుందుర్పిఎస్ఐ మహేష్ తో పాటు సెట్టూరు బ్రహ్మసముద్రం కంబదూరు ఎస్సైలు లోకేష్ సుమంత్,లోకేష్, 50 మంది అదనపు పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



## ఆటలతో పాటు ఆరోగ్యము కూడా ముఖ్యమే

### క్రీడలను ప్రారంభించిన ఎస్సై నాగ మధు




కనేకల్, మేజర్ న్యూస్ : యువకులు ఆటలు ఆరోగ్యం సమానంగా చూసుకున్నప్పుడే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగగలరని కనేకల్ ఎస్సై నాగమధు యువకులకు సూచించారు. కనేకల్ మండల కేంద్రం లోని ప్రభుత్వ బాలుర క్రీడా మైదానంలో కేపీఎల్ 2 క్రికెట్ మ్యాచ్‌లు ఆదివారం ప్రారంభించారు. టోర్నలో కనేకల్ మండల స్థాయిలో ఉత్సాహవంతులైన యువకులు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకుని 6టీంలుగా ఏర్పడి లీగ్ పద్దతిలో మ్యాచ్ లు ప్రారంభం అయ్యి ప్రతి ఆదివారం మాత్రమే జరుపుతూ మార్చి 8 ఫైనల్ మ్యాచ్ జరుగుతుందన్నారు. ఎస్సై నాగ మధు చేతుల మీదుగా టోర్నీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగమధు మాట్లాడుతూ యువకులు ఆటలతో పాటు ఆరోగ్యం ముఖ్యమని సలహా, సూచనలు ఇచ్చారు. ఈ ప్రారంభోత్సవానికి సీనియర్ క్రీడాకారులు, కనేకల్ చెరువు సంఘం అధ్యక్షులు రమేష్, ప్రభుత్వ వైద్యశాల అధ్యక్షులు నాగరాజు, టౌన్ కన్వీనర్ అనీల్ చౌదరి, గోవర్ధన్ రాజేష్, పురుషోత్తం, అహమ్మద్, ముజ్జు సద్దల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రైలు కిందపడి గుర్తుతెలియని వృద్ధురాలు మృతి



అనంతపురం, మేజర్ న్యూస్ : నగర శివారులోని తాటిచెర్ల గార్లదిన్నె రైల్వే స్టేషన్లో మధ్యలో గుర్తు తెలయని వృద్ధురాలు రైలు కిందపడి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది అని రైల్వే ఎస్సై వెంకటేష్ తెలిపారు. గుర్తుతెలియని 60 నుంచి 65 సంవత్సరాల లోపు ఉన్న వృద్ధురాలు గూడ్స్ రైలు కింద పడి మృతి చెందినట్లుగా గుర్తించామని తెలిపారు. ఆమె బ్లూ రంగు సారి ధరించి ఉందని తెలిపారు. ఆమెకు సంబంధించి ఎలాంటి ఆనవాళ్లు లభించకపోవడంతో గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెందినట్లుగా గుర్తించామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించడం జరిగిందన్నారు. ఆమె ను గుర్తించిన వారు 9247575613 నంబరుకు సంప్రదించాలని తెలిపారు.

## కుమార్ రెడ్డికి నివాళులర్పించిన రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు

### కుమార్ రెడ్డి మరణం బాధాకరం... కాపు



కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్: రాయదుర్గం నియోజకవర్గం, గుమ్మగట్ట మండలశీ, బేలోడు గ్రామానికి చెందిన కుమార్ రెడ్డి రాయదుర్గం నుండి అనంతపురానికి ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తుండగా నిన్న రాత్రి ద్విచక్ర వాహనం లో కిందపడి, కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి కుమార్ రెడ్డి ని చికిత్స కోసం తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కుమార్ రెడ్డి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని కాపు రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కాపు మాట్లాడుతూ... కుమార్ రెడ్డి మరణం చాలా బాధాకరమని, ఆవేదన వ్యక్తపరిచారు. కుమార్ రెడ్డి కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కాపు రామచంద్రారెడ్డి కోరుకున్నారు.

## ఉపాధి హామీ పథకం రద్దు చేసి పేదల కడుపులు కొట్టవద్దు!

### జి రామ్ జి చట్టం వల్ల మోడీ, చంద్రబాబు కి నష్టమే!

### సిపిఐ. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీశ్, ఆవుల శేఖర్



కూడేరు. మేజర్ న్యూస్: ఉపాధి హామీ పథకం రద్దు చేసి పేదల కడుపులు కొట్టవద్దు! జి రామ్ జి చట్టం వల్ల మోడీ, చంద్రబాబు కి నష్టమే!అని సిపిఐ. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీశ్, ఆవుల శేఖర్. లు అన్నారు ఆదివారం సిపిఐ, ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, (బికేయంయు )ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా కమ్మూరు నుంచి అరవకూరు మీదుగా కూడేరు కు పాదయాత్రసేపట్టారు. ఈసందర్భంగా కమ్మూరు లో నిర్వహించిన పాదయాత్ర కార్యక్రమం లో ముఖ్యఅతిధులుగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్య దర్శివర్గ సభ్యులు డి. జగదీశ్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ లు మాట్లాడుతూ.. దేశంలోని నిరుపేదలకు వలసలు నివారణ, గ్రామీణ పేదల ఆర్థిక భరోసా కల్పించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మోడీ ప్రభుత్వం తూట్లు పొడుస్తున్నదని అన్నారు. ఈ పథకం వల్ల పేద ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడి బ్యాంకు మెట్లు ఎక్కగలుగుతున్నారని స్వయానా రిజర్వ్ బ్యాంకు మాజీ గవర్నర్ రఘురామ్రాజన్, ఆర్థిక నిపుణులు కితాబు ఇచ్చారన్నారు . ఈ పథకానికి వి బి జీ రాంజీ' అనే పేరు మార్చి గ్రామీణ పేదల ఆర్థిక పరిస్థితి పై దెబ్బ కొట్టే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తున్నదని,ఈ పనిని తక్షణం మానుకొని పాత చట్టం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతథంగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. పాత పథకంలో రాష్ట్ర ప్రభుత్వం 10% కేంద్ర ప్రభుత్వం 90% నిధులు కేటాయింపు జరిగేదని,దానిని మార్చి ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం 40% కేంద్ర ప్రభుత్వం 60 శాతం గ్రాంట్లు ఇవ్వడం అసాధ్యం అని అన్నారు.

ఉపాధి హామీ పనుల కేటాయింపు నిర్వహణ పూర్తిగా కేంద్ర ప్రభుత్వం అధీనంలోకి వెళ్లడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటుందని అప్పుడు రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా కుంటు పడుతుందనన్నారు. రాను, రాను ఉపాధి హామీ కి రాష్ట్ర ప్రభుత్వాలు డబ్బులు ఇవ్వలేదనే సాకుతో తీసివేయాలనే కుట్రలకు మోడీ పాల్పడుతున్నారని అన్నారు.రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం తో పాటు ప్రతిపక్షం ఈ పథకం మార్పు చేయడం విషయంలో మౌనం వహించడం అత్యంత దుర్మార్గం అన్నారు. గ్రామాల్లో ప్రచారం సందర్భంగా పేదలు, రైతులు చట్టం రద్దు ను వ్యతిరేకిస్తున్నారని, దీనివల్ల మోడీ, చంద్రబాబు కి నష్టమే అన్నారు.కావున తక్షణం కేంద్ర ప్రభుత్వం వి బి జి రామ్ జి పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అమలు చేసేంతవరకు రాష్ట్రవ్యాప్తంగా పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి కేశవరెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి కే పద్మావతి లు మాట్లాడుతూ అనంతపురం జిల్లా లో ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో వలసలు వెళ్లారని, ఉపాధి పనులు పెట్టి వలసలు ఆపాలని డిమాండ్ చేశారు. ఉపాధి లో వున్న పెండింగ్ బకాయిలు చెల్లించాలని, 200 రోజులు పని దినాలు కల్పించి, రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని, కేంద్ర బడ్జెట్ లో 4 లక్షల 60 వేల కోట్లు ఉపాధి కి ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో మండల కార్యదర్శి నాగేంద్ర, పెరుగు సంగప్ప, నారాయణమ్మ, రమణ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమములో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ సూర్యనారాయణ,డి హెచ్ పి యస్ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, సిపిఐ. మండల సహాయ కార్యదర్శి మలరాయుడు.వెంకటేష్. రైతు సంఘము మండలకార్య దర్శి రమణ. వ్యవసాయకార్మిక సంఘము నాయకురాలు నారాయణమ్మ. నాయకులు ధనరాజ్. రామ భీమప్ప. ఈశ్వరమ్మ. పీరా. సంజీవ పురం వెంకటేష్. పూజారి సుబ్బారాయుడు. మైలారం పల్లి సంగప్ప కమ్మూరు శివయ్య. బట్టి సంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్లకు అనుకూలం.. సామాన్య ప్రజలకు నిరాశ

### - కేంద్ర బడ్జెట్ పై సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి ధ్వజం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఆదివారం పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో.. కార్పొరేట్లకు అనుకూలంగా... సామాన్య ప్రజలకు నిరాశ మిగిల్చిందని సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు.విద్య, వైద్యం ,ఉపాధి రైతాంగం వ్యవసాయ మహిళలకు ఉపయోగపడే విధంగా బడ్జెట్ లేదన్నారు.. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలపై పెరుగుదలపై స్పష్టమైన లక్ష్యాలు లేవని తెలిపారు. అధికారంలో కి వస్తేనే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు పైన గడుస్తున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ప్రకటించలేదన్నారు ఈ బడ్జెట్లో నిరుద్యోగుల ఊసే లేదన్నారు.బడ్జెట్ దృష్టి మొత్తం కేంద్ర ప్రభుత్వానికి కార్పొరేట్ ప్రయోజనాలపై ఎక్కువ దృష్టి ఉందని పేర్కొన్నారు.ఈ బడ్జెట్లో పేదలకు కార్మికులకు చిన్న వ్యాపారులకు పనిచేయలేదని విమర్శించారు. రైతులకు వ్యవసాయానికి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో గాని దేశానికి అన్నం పెట్టే రైతులకు గిట్టుబాటు ధరలు లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నప్పటికీ వాటిని పరిష్కరించడంలో రైతాంగానికి వ్యవసాయ రంగానికి కేంద్ర బడ్జెట్లో 10% నిధులు కేటాయించాలని అనేక దఫాలుగా ఆందోళన చేస్తున్న వాటిని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. బడ్జెట్లో విద్యకు వైద్యానికి సరిపోయే విధంగా కేటాయింపులు లేవని పేర్కొన్నారు. నిరుద్యోగుల కోసం ప్రత్యేక ఉద్యోగ హామీ ఫండ్ లేదా కొత్తగా ఉపాధి పథకం గురించి స్పష్టమైన ప్రకటన ఉండకపోవడం దారుణం అన్నారు.ఇది పేద ప్రజలకు సామాన్యులకు ఉపయోగపడే విధంగా కాకుండా కార్పొరేట్లకు అనుకూలంగా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి విమర్శించారు.





## పిల్లలపై పశువులు, కుక్కలు దాడులు

### పట్టించుకోని పంచాయతీ అధికారులు

### రోడ్డుకు అడ్డంగా పశువులు, కుక్కలు

### దారిలో వెళ్లాలంటే భయం భయం

కనేకల్, మేజర్ న్యూస్ : కనేకల్లు మండల కేంద్రంలో ఏ దారిలో చూసినా పశువులు కుక్కలు ప్రతిరోజూ కొట్లాడుకుంటూ ప్రజలను భయభ్రాంతులను చేస్తున్నాయి. పశువులను గోశాలకు తరలించాలని పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఆదివారం రామనగర్ కి చెందిన ఒక బాలునికి కుక్క కరిసి గాయాల పాలు చేసింది. ప్రభుత్వ ఆసుపత్రి పక్కన గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర మెయిన్ రోడ్డులో మరియు దిగువగేరి పాత పోలీస్ స్టేషన్ వద్ద వైయస్సార్ విగ్రహం వద్ద ప్రతిరోజు 20, 30 పశువులు రోడ్డు అడ్డంగా పడుకొని కొట్లాడుకుంటూ ప్రజలను భయభ్రాంతులను చేస్తున్నాయి. వారం రోజులకు క్రితమే విద్యార్థులను పశువులు తరిమాయి ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే తప్ప అధికారులు మేలుకొనరా ప్రమాదము జరగకముందే అధికారులు పట్టించుకోని ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# దేశాభివృద్ధి ధ్యేయంగా బడ్జెట్ ప్రవేశ పెట్టారు..

### బిజెపి జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్...



పుట్టపర్తి, మేజర్ న్యూస్: పేద మధ్యతరగతి ప్రజల సంక్షేమం, దేశ అభివృద్ధి ధ్యేయంగా ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టారని శ్రీ సత్య సాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన పుట్టపర్తిలో మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో వరుసగా తొమ్మిదవ సారి ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్ లో బడ్జెట్ ప్రవేశపెట్టడం అమోఘం అన్నారు. ఈ బడ్జెట్ దేశంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే బడ్జెట్ అని, అమరావతి అభివృద్ధి కొరకు(ఏ డి బి నిధులు) 1128.19 వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఏపీ లో గ్రామీణ రహదారుల కొరకు 500.99 కోట్లు, పట్టణ తాగు,మురుగునీటి పారుదల నిర్వాహణకు 800 కోట్లు, ప్రకృతి వ్యవసాయానికి 150.32 కోట్లు, రహదారులు, వంతెనలు పునర్నిర్మాణం కొరకు 350 కోట్లు, ప్రత్యేకంగా ఏడు హై స్పీడ్ రైలు కారిడార్లను ఏర్పాటు చేయడం,ముంబై-పూణే, పూణే-హైదరాబాద్, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై, చెన్నై-బెంగళూరు, ఢిల్లీ-వారణాసి, వారణాసి-సిలిగురి. సబ్కా సాత్ సబ్కా వికాస్ లక్ష్యసాధన కోసం ఇండస్ట్రియల్ కారిడార్లను పెంచడం, ప్రత్యేకంగా ఎడ్యుకేషనల్ కారిడార్లను ఏర్పాటు చేయడం తద్వారా క్వాలిటీ ఎంప్లాయిస్ ని దేశానికి ఇవ్వాలన్న లక్ష్యం అన్నారు.ఐటీ మరియు డేటా రంగానికి వికసిద్భారత్ దిశగా బడ్జెట్లో కేటాయింపులు జరిగాయన్నారు. ఏప్రిల్ 1 నుంచి కొత్త ఆదాయపు పన్ను చట్టం2025 అమల్లోకి వస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఈ చట్టంతో పన్ను చెల్లింపుదారులకు అనేక సడలింపులు కల్పించనున్నట్లు పేర్కొనడం సంతోష దాయకం అన్నారు. (ట్యాక్స్ కలెక్టెడ్ ఎట్ సోర్స్) ను ప్రస్తుతం ఉన్న 5 శాతం నుంచి 2 శాతానికి తగ్గించారు. అలాగే మోటార్ యాక్సిడెంట్ పరిహార చెల్లింపులపై పన్ను మినహాయింపు కూడా లభిస్తుందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆదాయపన్ను చెల్లింపుల గడువును మార్చి 31 వరకూగా నిర్ణయించారని, ITR1 మరియు ITR 2 దాఖలు చేసే వారికి జులై 31 వరకు గడువు ఉంటుందన్నారు.

# వి.బి. జీ రామ్ జీ పేరును రద్దు చేయాలి

### గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చిన సీపీఐ నాయకులు



రాయదుర్గం, మేజర్ న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లో కష్టజీవుల బతుకులకు భరోసా ఇచ్చిన మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పి, (వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) వీబీ జీ రామ్ జీ గా మారుస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకుని పాత పేరునే కొనసాగించాలని సీపీఐ తాలూకా కార్యదర్శి నాగార్జున డిమాండ్ చేశారు. పేరు మార్పును ఉపసంహరించుకోవాలని సీపీఐ నాయకులతో కలిసి స్థానిక టవర్ క్లాక్ వద్ద నున్న మహాత్మా గాంధీ విగ్రహానికి ఆదివారం ఆయన వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు నష్టం కలిగించే వీబీ జీ రామ్ జీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే ఈనెల 9వ తేదీన ఏపీఓ కార్యాలయాల ముందు ధర్నా చేపడతామని ఆయన హెచ్చరించారు. ఉపాధి కూలీలందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తాలూకా కార్యదర్శి తిప్పేస్వామి, నాయకులు కృష్ణ సంజప్ప, బాబు, దుర్గన్న తదితరులు పాల్గొన్నారు.

# వికసిత భారత్ లక్ష్యంగా బడ్జెట్ ప్రజలందరికీ అభివృద్ధి ఫలాలు

### బీజేపీ నాయకులు బంగారు మల్లారెడ్డి



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్2026 అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేదిగా ఉందని బీజేపీ నాయకులు బంగారు మల్లారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బడ్జెట్పై స్పందించిన ఆయన ఈ బడ్జెట్ వికసిత భారత్ నిర్మాణానికి మార్గనిర్దేశం చేస్తుందని అభిప్రాయపడ్డారు.. విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళల అభివృద్ధి, పారిశ్రామిక రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. ఈ ఏడాది బడ్జెట్లో మొత్తం ఖర్చు సుమారు 53.47 లక్షల కోట్లుగా నిర్ణయించడం చారిత్రాత్మకం అన్నారు.. ఈ బడ్జెట్ దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజల అవసరాలు, రాష్ట్రాల అభివృద్ధి లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించబడిందని అభిప్రాయపడ్డారు. వేతన జీవులకు కొత్త పన్ను విధానంలో పన్ను రహిత పరిమితిని రూ. 12 లక్షల నుంచి రూ. 12.75 లక్షలకు పెంచడానికి మధ్యతరగతికి గొప్ప వరంగా ఏలూరి పేర్కొన్నారు.. అలాగే మౌలిక సదుపాయాలకు రూ.12.2 లక్షల కోట్లు కేటాయించడాన్ని ఆయన ప్రశంసించారు. విద్యారంగంలో మౌలిక సదుపాయాల విస్తరణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా యువతకు భవిష్యత్ అవకాశాలు పెరుగుతాయని అన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి రైతుల ఆదాయం పెంచేలా, సాగునీటి వసతులు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు. మహిళల సాధికారత కోసం స్వయం ఉపాధి, స్టార్టప్లు, ఆర్థిక భద్రతకు తోడ్పడే పథకాలకు బడ్జెట్లో ప్రత్యేక స్థానం కల్పించడాన్ని ఆయన స్వాగతించారు. పారిశ్రామిక రంగంలో పెట్టుబడులు ఆకర్షించేందుకు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి భారీ కేటాయింపులు చేయడం వల్ల దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఏలూరి తెలిపారు. ఐటీ రంగం, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, డేటా సెంటర్లు, సెమీకండక్టర్ తయారీ వంటి రంగాలకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా భారత్ను టెక్నాలజీ హబ్గా తీర్చిదిద్దే దిశగా బడ్జెట్ ముందుకెళ్లిందన్నారు. అలాగే ఔషధ, ఫార్మా రంగంలో పరిశోధన, తయారీ, ఎగుమతులకు మద్దతు ఇవ్వడం వల్ల ఈ రంగం మరింత వేగంగా ఎదుగుతుందని అన్నారు.. ఔషధ రంగానికి ఈ బడ్జెట్లో ప్రత్యేక ప్రాధాన్యాన్ని కల్పిస్తూ "బయోఫార్మా శక్తి" పేరిట 10,000 వేల కోట్ల ప్రాజెక్టును 5 సంవత్సరాల పాటు అమల్లో పెట్టి భారత్ను జీవ-ఔషధ పరిశ్రమలో గ్లోబల్ హబ్గా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకోవడం చాలా మంచి విషయం అన్నారు ఏలూరి.. అలాగే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి విషయానికొస్తే, రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, పోర్టులు, రహదారులు, రైల్వే ప్రాజెక్టులకు బడ్జెట్ ద్వారా మరింత ఊతం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఫార్మా హబ్లు, ఐటి పార్కులు, పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధి ద్వారా రాష్ట్రంలో పెట్టుబడులు పెరిగి యువతకు ఉద్యోగ అవకాశాలు విస్తృతంగా అందుతాయని తెలిపారు. మొత్తంగా యూనియన్ బడ్జెట్2026 దేశ ఆర్థిక వృద్ధిని వేగవంతం చేసేలా, అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రూపొందించబడిందని, ఇది అభివృద్ధి దిశగా మరో బలమైన అడుగుగా నిలుస్తుందని బంగారు మల్లారెడ్డి అభివర్ణించారు.

# సీనియర్ పాత్రికేయుడు మర్రి స్వామి జన్మదిన వేడుకలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: మండలానికి చెందిన ప్రముఖ సీనియర్ పాత్రికేయులు మర్రి స్వామి జన్మదిన వేడుకలు అత్యంత ఉత్సాహంగా, ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన అభిమానులు, మిత్రులు మరియు స్థానిక నేతలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలో పాల్గొన్న ప్రముఖులు ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, రాళ్ళ తిమ్మారెడ్డి, వెంకటేష్ రెడ్డి తదితరులు పాల్గొని మర్రి స్వామికి పూలమాలలు వేసి శుభాకాంక్షలు అందజేశారు. పాత్రికేయ రంగంలో విశేష సేవలు మర్రి స్వామి పాత్రికేయ రంగంలో అందించిన సేవలు వెలకట్టలేనివని ఈ సందర్భంగా నేతలు కొనియాడారు.

# మడకశిర అభివృద్ధి అంటేనే త్రిమూర్తులు ఉన్నారు

### కరికెర పంచాయతీ టీడీపీ నాయకులు వైసిపి నాయకులపై ఫైర్



గుడిబండ మేజర్ న్యూస్: గుడిబండ మండలం కరికెర పంచాయతీ దాసరపల్లిలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ కరికెర రవిశంకర్ దాసరపల్లి వి చంద్రశేఖర్ నాగరాజు మాజీ సర్పంచ్ తిప్పేస్వామి చిత్తన్న నాగన్న వార్డ్ మెంబర్ గుజ్జప్ప కరియన్న సత్యనారాయణ మంజునాథ్ యూనిట్ ఇంచార్జ్ ,మూర్ కన్నప్ప ,రమేష్ అనిల్ వైసిపి నాయకులు పై ఫైర్ తెలుగుదేశం పార్టీ అంటేనే అభివృద్ధి మడకశిర నియోజకవర్గం ప్రాంతానికి కృష్ణాజలాలు తేవడం. త్రాగునీరు కోసం ఎమ్మెల్యే సొంత నిధులతో బోర్లు వేయడం , సీఎం రిలీఫ్ ఫండ్, ఎన్టీఆర్ భరోసా పెన్షన్, సిమెంటు రోడ్లు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో అభివృద్ధి చేసింది తెలుగుదేశం అటువంటి పార్టీ పైన నిందలు వేయడం సరికాదు, కొంతమంది వైసీపీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు మన మడకశిర ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షుడు టీడీపీ మెంబర్ ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండు మల తిప్పేస్వామి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి మడకశిర అభివృద్ధి అంటే నిదర్శనం త్రిమూర్తులు ఉన్నారు గుర్తుపెట్టుకో అని సవాల్ విసిరారు ,వైసీపీ నాయకులు చాలా విడ్డూరంగా మాట్లాడుతున్నారు గత వైసీపీ ప్రభుత్వం లో మడకశిరలో గతంలో అంగడవాడి హెల్పర్ పోస్ట్ మరియు ఇతర పోస్టులు అన్ని అక్రమాలు జరిగింది వైసీపీ ప్రభుత్వంలోనే అలాంటిది తెలుగుదేశం పార్టీ పైన మన మడకశిర నాయకులు పైన బురద చల్లడం సరికాదు అని హెచ్చరించారు.

# 12న అఖిల భారత సార్వత్రిక సమ్మెకు స్వచ్ఛందంగా సహకరించండి

### - వివిధ అసోసియేషన్ల కు సమ్మె నోటీసు అందజేసిన జిల్లా కార్మిక సంఘాలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా కార్మిక సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన ఈనెల 12న చేపట్టనున్న అఖిలభారత సార్వత్రిక సమ్మెను అనంతపురం నగరంలోని మండి మర్చంట్, గోల్డ్ మర్చంట్, వాణిజ్య, వర్తక సమ్మెకు కు సహకరించి... సమ్మెలో భాగస్వామ్యం కావాలని జిల్లా కార్మిక సంఘాల ఐక్యవేదిక ఏఐటీయుసి,సిఐటియుసి,ఐఎఫ్టియు నాయకులు ఆదివారం నగరంలో సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి, సిఐటియుసి జిల్లా కార్యదర్శి నాగేంద్ర,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం మాట్లాడుతూ ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, హైర్ అండ్ ఫైర్ విధానం రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, 8 గంటల పని విధానం అమలు చేయాలని, కనీస వేతనాల పెంపు, ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణ, విద్యుత్ సవరణ బిల్లు- 2025 రద్దు, మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సమ్మెకు ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్టీయూ సహ 10 కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయన్నారు.ఈ సమ్మెకు మద్దతు ఇచ్చి వ్యాపార లావాదేవీలు జరపకుండా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి, సిఐటియు జిల్లా నాయకులు ఎస్ రాజేష్ గౌడ్, గోపాల్, వి కృష్ణుడు, ముర్తాజ, జి చిరంజీవి, సి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల అభివృద్ధి, పరిశ్రమల స్థాపన, ఉపాధి అవకాశాలకు పెద్దపీట

– కేంద్ర బడ్జెట్ పై బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ప్రశంస



– అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ ఆదివారం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో మౌలిక సదుపాయాలు అభివృద్ధి, పరిశ్రమల స్థాపనకు సులభతర మార్గాలు, ఉద్యోగ అవకాశాలకు అనుకూలంగా నిర్ణయాలు ఉండడం పై బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకండ్ల రాజేష్ సోమవారం ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. రోడ్లు, ప్లాస్టిక్స్, ట్రాన్స్పోర్ట్ కనెక్టరి వల్ల ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయని, మెట్రో, వేగవంతమైన ప్రయాణ కేంద్రంగా ఇండస్ట్రీలు, ఎం ఎస్ ఎంఈతో ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

# టీడీపీతోనే కురుబలకు గుర్తింపు





**కురుబలు అన్ని రంగాల్లో రాణించాలి**

**త్వరలోనే గుడి కట్ల పూజారులకు గౌరవ వేతనం**

**విద్యతోనే కురు బల ఉన్నతి సాధ్యం : మంత్రి సవితమ్మ**

సోమందేపల్లి, మేజర్ న్యూస్ : కురుబలను గుర్తించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, కురుబలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యతోనే అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ స్పష్టం చేశారు. సోమందేపల్లి మండల కేంద్రంలో కురుబల ఆరాధ్య దైవం శ్రీభక్తకనకదాసు విగ్రహాన్నిఎంపీ బీకే పార్థసారథి, సీపీఐ జిల్లా అధ్యక్షుడు జగదీశ్, కేటి. శ్రీధర్ తో కలసి విగ్రహాన్నిఆవిష్కరించారు. అంతకముందు పట్టణంలోని కొత్తపల్లి క్రాస్ నుండి కనకదాసు విగ్రహం వరకు పెద్దఎత్తున జ్యోతుల మోస్తూ ర్యాలీగా వచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి సవితమ్మ మాట్లాడుతూ కురుబ కులస్తులు విద్య, ఉద్యోగం, వ్యాపారం,రాజకీయం అన్నిరంగాల్లోనూ ముందంజలో ఉండాలన్నారు. కురుబ కులస్తుల చిరకాలంగా ఎదురుచూస్తున్న శ్రీ భక్త కనకదాసు జయంతిని అధికా రకంగా రాష్ట్ర ప్రభు త్వమే నిర్వహించ డానికి శాశ్వత జీవో కూడావిడుదల చేశామన్నారు.అదేవిధంగా గుడికట్ల పూజారుల గౌరవేతనం ధూప దీప నైవేద్యాలకు ,అందచేయబోతున్నామన్నారు. ఎండోమెంట్ డిపా ర్ట్మెంట్ ద్వారా వివరాలు సేకరిస్తున్నామన్నారు. విద్యతోనే కురుబల అభివృద్ధి సాధ్యమని ఐక్యమత్యంతో కురుబలు మెలగాల్సిన అవసరముందన్నారు. కురుబ, సామాజిక వర్గీయుంతా ఒక్కటేనని, వారంతా ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. విద్యతోనే పేదరికందూరమవుతుందని, అన్ని రంగాల్లోనూ ఉన్నతి సాధ్యమవుతుందని తెలిపారు. అదేవిధంగా సోమందేపల్లి మండల కేంద్రంలో నిర్మించబోయే కనకదాసు కళ్యాణ మండపం కోసం నా సొంత నిధులతో 10 లక్షల రూపాయలు అందచేస్తానని మంత్రి సవితమ్మ తెలిపారు. సోమందేపల్లి కురుబ సంఘం తీసుకున్న నిర్ణయం అభినందనీయమని 10వ తరగతిలో ఉత్తీర్ణులైన నిరుపేద కురుబ విద్యార్థులకు కురుబసంగం అండగా ఉండటం ఎంతోఅభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కురబసంఘం నాయకులు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున కురుబ కులస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు

# ఈ హాస్టల్ కు వర్తించవా?





**ఎమ్మెల్యే సారు జరా పట్టించుకోరు ప్లీజ్..**

**పర్యవేక్షించాల్సిన అధికారులు నిర్లక్ష్యానికి కారణమేంటి?**

బ్రహ్మసముద్రం (మేజర్ న్యూస్) : పేదవిద్యార్థులకు సైతం ఉన్నత చదువులు అందిం చాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనలకు,ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాలతో కొందరిఅధికారులు నిర్లక్ష్యంతో ఉన్నతచదువులు అందని ద్రాక్షగా మారుతుంది.మండలపరిధిలో ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్ ఏర్పాటు చేశారు.అందులో చదువుకునే విద్యార్థులకు సౌకర్యాలు లేక చాలాఇబ్బందులు పడుతున్నారు.బయటచూడడానికి అందంగా కనిపించే హాస్టల్లో కనీసం మరుగుదొడ్లు సౌకర్యాలు లేక పోవటంతో ఈహాస్టల్ పరిస్థితి లోనలోటారం బయట పటారంగా అన్నట్లుగా తయారైంది. తమపిల్లలు బాగా చదువుకోవా లని గంపెడు ఆశలతో హాస్టల్లో చేర్పించిన విద్యార్థుల తల్లిదండ్రులకు అడిఅసెలే మిగులుతున్నాయి. హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు మంచిభోజనంతోపాటు,మౌలిక వసతులు కూడా బాగుంటాయని అనుకుంటే పొరపాటే. ఎలాంటి సౌకర్యాలు ఈహాస్టల్లో విధులు నిర్వర్తిస్తున్న వార్డెన్ ఏమాత్రం పట్టించుకోవడం లేదు.ఇక్కడ చదువుకునే విద్యార్థులను తమ పిల్లలగాభావించి వారికి ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాల్సిన వార్డెన్ విధులకు సరిగ్గారావడం లేదనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.ఈహాస్టలో విద్యార్థులు స్నానాలు ఆరుబయటే చేయాల్సిందే.కంప్యూటర్ కాలంలో అందరికీ మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నప్పటికీ ఇక్కడి విద్యార్థులు మాత్రం చెంబుతో బయటికి వెళ్లాల్సిందే! వీటన్నింటిని బాధ్యతగా చూసుకోవాల్సిన హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యంతో ఇక్కడ సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడేఅన్న చందంగా తయారయింది.వీటిని పర్యవేక్షించాల్సిన ఎస్సీ అసిస్టెంట్ వెల్ఫేయిర్ అధికారిగాని,జిల్లాస్థాయి ఎస్సీ వెల్ఫేర్ అధికారులు కానీ ఏమాత్రం పట్టించుకోవడంతో వారికి వార్డెన్ నుండి వాటాలు అందుతున్నాయా అంటూ మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రజాసమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ అవసరమైతే తనసొంత నిధులతో తక్షణమే సమస్యలు పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు సార్ ఒకసారి హాస్టల్ లపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు. ఏదిఏమైనా సంబంధిత అధికారులు,పాలకులు నిర్లక్ష్యపు అధికారులపై చర్యలు తీసుకుని పేదవిద్యార్థులకు న్యాయంగా అందించాల్సిన సౌకర్యాలతో పాటు ఉన్నత చదువులు అందించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

